
68
40 పైసలు



తప్పక చూడండి
జయంతి పిక్చర్స్
భాగ్యచక్రము
దర్శకత్వం.. కె.వి.రెడ్డి. (B.Sc.HONS)
నిర్మాత.. పి.యస్.రెడ్డి. BAR-AT-LAW

కథలు

నేను చదివిన కథానిక "రచయిత", నిజంగా శ్రీ శర్మగారు అనుభవించిన పూర్వానుభవం అనుకుంటాను. అది చదివిన తరువాత నాలో ని కొద్దిగా నున్న పోర్న్ని నశించి పోయింది. ఉత్తము రచయితల పొట్లు బుగ్గిలో నేనా ..... అనిపించింది. కళలకూ, సాహిత్యానికీ ఇక భూమిస్పై చోటులేదా? అనుకున్నాను. నిజ జీవితంలో కూడా యిదే సంభవిస్తే, నేటి జీవిత కధనానికి అర్థం పూజ్యం.

ఎస్. రామలింగస్వామి, (రాయపూర్)

* * *

ఉత్తరాలు

5—6—68 తేది సంచికలో మీరు ప్రచురించిన "మరపురాని కథ" చాలా బాగున్నది. అందులో "వాసు తన స్నేహితులతో ఉత్తరముల గూర్చి చెపుతుండగా, ఒకఆమె రావడమున్నూ, వాసుని "ఇంతసేపు కథ చెప్పారుగా? నన్ను గుర్తించ లేదా? మీరు? నేనే ఆ స్వప్నని" అనడం.... ఆమె వెళ్ళి పోవడం, 'ఏమ్మటు ఆమె కనబడినదా?' అని కృష్ణ అడగడం, 'లేదు ఎలా వచ్చినదో అలా వెళ్ళినది,' అని... అసలు సునీల్ బాబు అనేవాడు వుంటేగా అని వాసు అనడం..." వుంది.

అయితే రచయిత్రి రచించిన కథలో వాసు, అతని స్నేహితుల బృందం మధ్యన వచ్చి వెళ్ళిన ఆమె ఎవరు? ఈ నా సందేహమును తీర్చవలెను.

ఈలాంటి కథను రచించిన రచయిత్రిగారికిని, ప్రచురించిన మీకును నా హృదయపూర్వక అభివందనములు.

మంథ సూర్య ప్రభ (విశాఖపట్నం)

* * *

19—7—68 సంచిక ముఖచిత్రం ఎంతో ఆకర్షణీయంగా ఉంది.

"రాగమయి", సీరియల్ గడచిన వారాలకంటే ఈవారం ఇంకా బాగుంది. భానుమతి "ఎలిజబెత్"కు ఇచ్చిన సమాధానము ఈనాటి ఆడపిల్లలకు షాకు తగిలేలా ఉంది. 'రచయిత', కథ చాలా బావుంది. కార్టూన్లుకూడా చాల బావున్నాయి.

ప్రభాకరరావు (హైదరాబాద్).

* *

19—7—68 ముఖచిత్రం (జయంతి) చూడడానికి చాలా బాగుంది. "రచయిత" అను చిన్నకథా చాలాబాగున్నాది. "రాగమయి" సీరియల్ ఇప్పుడు కాస్త దారిలో పడుతున్నది. "మొగలిపొదలు" సీరియల్ మొదటినుంచీ బాగానేవుంది. ఈవారము పత్రికలో కె. రామలక్ష్మిగారు వ్రాసిన "లేచిపోవడం కాదు" అన్న వ్యాసము నాకు చాలా.... చాలా నచ్చింది. ఈ ఇరవై శతాబ్దమునకు సరిపోయే విధముగా రామలక్ష్మిగారు ఎంతో చక్కగా వ్రాసారు.

ఎస్. ఎస్. వి. భాస్కరరెడ్డి (ఇచ్ఛాపురం)

* * *

ఈ వారం (12-7-68) ముఖచిత్ర ప్రచురణలో నూతనత్వం ఉంది. ఎప్పుడు సినిమాతారల ఫోటోలే చూసి

ఉత్తరాలు

వినుకొత్తన మాకు మిస్. ఇండియా ఫోటో ఒక ఆకర్షణ. అప్పుడప్పుడు ఈ లాంటి ఫోటోలు ప్రచురిస్తే పత్రిక ఇంకా బాగుంటుంది.

పోతే రెండు సీరియల్స్‌తో సహా, మిగిలిన కథలన్నికూడా బాగుంటున్నాయి.

ఈ మధ్య కార్టూన్స్ ఏమంతబాగుండడము లేదు. కార్టూన్స్ నవ్వుతెప్పించే బదులు, ఏడుపు తెప్పిస్తున్నాయి.

జమ్మికోనేటి రావుగారి 'రంగుల రాట్నం' శీర్షిక బాగుంటుంది.

శ్రీమతి పి. కుముద్ శ్రీనాథ్, (ఝాన్సి)

ఫిలిం బాలెట్

ఎక్కువమంది నిర్ణయానికి విలువ ఉంటుందనే కాబోలు హైదరాబాదు వారు కొందరు ఒక వ్యంగ్యంగా నా లేఖపై చేసిన విమర్శను, ఆలస్యంగా చూడడం జరిగింది. రాజకీయాలకు, సినిమాలకు ముడి వేయరాదు అంటూనే వారు ఇంకొక ముడివేసారు! అధిక సంఖ్యాకుల నిర్ణయాన్ని అమలు జరపడం రాజకీయనీతి. ఈనీతికళలవట్ల (అందువల్ల సినిమావట్ల) పనికిరాదనే నేను అనేది. అదే పనికివస్తే శాస్త్రీయ కర్ణాటక సంగీతంకన్నా సినిమా సంగీతమే ఉత్తమోత్తముగా, మాడర్న్ ఆర్ట్‌కన్నా క్లాసులలో మన డ్రాయింగు మాష్టర్లు గీసేబొమ్మలే ఉత్తమ కళాఖండాలుగ "ఎన్నిక"అవుతాయి! అలాంటప్పుడు బాలట్‌ని నిర్వహించడంకన్నా, ఆ సం.లో ఏ సినిమాకి ఎక్కువ టిక్కట్లు అమ్ముడు పోయాయో తెలుసుకొని దానేన్న ఉత్తమ చిత్రంగాను, దానికి పనిచేసిన అందర్నీ ఆయా శాఖల్లో ఉత్తములుగాను ఎన్నుకొంటే అధికసంఖ్యాకుల నిర్ణయాన్ని అవుదల దాల్చినట్టేకదా! కాని ఒక నగ్నసత్యం ఉంది. ఒక రంగంలోని బాగోగులను ఆ రంగంలో నిష్ణాతులైన వారే నిర్ణయించగలుగుతారు. అదీకాక, సం: మొదట్లో విడుదల అయిన చిత్రాలకన్నా చివరలో విడుదల అయిన చిత్రాలే బాలట్ నింపేటప్పుడు మనస్సులో మెదలడం సహజం. (సినిమాల లిస్టు యిచ్చినా) ఇక మనవారిలో హీరో ఆరాధన ఎక్కువ. తన హీరోని తప్పించి ఇంకొకర్ని చూడలేరు. పైగా బాలట్‌లో పాల్గొన్న అందరూ అన్ని సినిమాలు చూచారని చెప్పలేం. అందుకే ఆయారంగాలలో నిష్ణాతులైన వారితో ఏర్పడిన ఒక సంఘం (వీరు బాలట్‌లో పాల్గొన్నవారికంటే నిశ్చయంగా తక్కువమంది ఉంటారు!) ఆయా శాఖలలో ఉత్తముల్ని ఎన్నుకోవాలనే ఏకైకలక్ష్యంతో అన్ని సినిమాలను కొద్దిరోజుల తేడాలో చూచి నిర్ణయించిన నిర్ణయాలు, ఏదో కాలక్షేపం కోసం సినిమాలు చూచి సరదాగా బాలట్‌లో పాల్గొనేవారి నిర్ణయాలకన్నా వాస్తవానికి దగ్గరగా ఉంటాయనే నా భావన. ఐతే అలాంటి సంఘం నిష్పక్షపాతంగా ఉండాలి మరి! —దేవిచంద్, (కాకినాడ)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 2—8—'68
కీలకనామ సం॥ శ్రావణ మాసం శు॥ అష్టమి

సంపుటము : 60 సంచిక : 48

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్


సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక



1954
అమెరికా ఆయుధాలు భారత దేశంమీద ఉపయోగించ కూడదని పాకిస్తాన్ ఒప్పందం


భారత్-పాక్ యుద్ధ సమయంలో


నేడు
రష్యా ఆయుధాల్ని భారత దేశం మీద ఉపయోగించ కూడదు


రేపు


తమరు రాజుల జేబులు కొట్టకూడదు, దొంగిలించ కూడదు.
రాజులు


బలాత్కారం
అనుకూలత
ఆశయం
ఆంధ్రప్రదేశ్‌లో మద్యపాన నిషేధం రద్దు— వార్త

శ్రీకృష్ణ

భూసంస్కరణలు - లోపాలు

ఈసారి వర్షాలు మేలవిపించాయి గనక పంటలు బాగా పండటానికి అవకాశమేర్పడింది. రాజస్థాన్‌వంటి ఎడారి ప్రదేశాలు కూడా వరదల్లో మునిగాయి. ఇలాంటి వర్షాలు మళ్లీ కురిస్తే పంటలు పుష్కలంగా పండుతాయని ప్రతివారూ అభిప్రాయపడుతున్నారు.

రైతులను అర్థంచేసుకోవడానికి తగినంతసమయం మన ప్రణాళికాదార్లకు దొరకడంలేదు. వారు ఇలాంటి ముఖ్య విషయాల్లో తప్ప తక్కిన అన్నింటిలోనూ జోక్యం కల్పించుకుని కాలాన్ని వెళ్లబుచ్చుతూవుంటారు. ఒక వ్యవసాయదారుడు తను అధికంగా పంటను ఎందుకు పండించాలి? అనే ప్రశ్నవుంది! ధాన్యాల ధరలు, ఎరువులు, విత్తనాలు, అప్పు, మిగతా వ్యావసాయిక పనులకు ప్రభుత్వం సహాయంచేస్తున్నది గనుక వ్యవసాయదారుడు పంటను పండించాలిట! సరే, పంటను బాగా పండించాడు. తగినంత డబ్బు ప్రభుత్వానికి ముట్టజెప్పాడు అనుకుందాం. అతనికి ప్రభుత్వం ఎలాంటి సహాయంచేస్తున్నది ? అతని జీవనవ్యయం తగ్గడానికి ఏమయినా కృషి చేస్తున్నదా? లేదు. ఒక మనిషిజీవితం నిత్యావసరవస్తువుల ధరలమీద ఆధారపడివుంటుంది. అతని అపవరపెట్టుబడికి కొన్ని అవకాశాలను సృష్టించి అతనికి చేయూతనివ్వాలి అతను మొరార్జీదేశాయ్‌గారి పుణ్యమా అంటూ బంగారం కొనుక్కోలేకపోతున్నాడు. కనీసం అతని భార్యకు ఆభరణాలుచేయించుకువేందుకు వెండికూడా కరువైపోయింది. ఉత్తరప్రదేశ్‌లోని వ్యవసాయదారులవల్ల ఐ. సి. ఐ 'షేర్‌కేపిటల్' ఒక కోటికి పెరిగింది. ఇది కాన్పూరు ఎరువుల కర్మాగారానికి వినియోగింపచేయవచ్చు. మహారాష్ట్రంలోని 'కిర్లోస్కర్' కూడా వ్యవసాయదారులద్వారా అభివృద్ధిని సాధిస్తున్నది. తమతమ పెట్టుబడులను గ్రామాలమీద వినియోగించడానికి ప్రస్తుతం మన పారిశ్రామికవేత్తలు వెనకబడుతున్నారు.

గ్రామాల అభివృద్ధిని సాధించాలనుకునే 'స్టేట్‌బ్యాంకు', 'భారత తపాలాశాఖ' అవి కార్యరూపాన పెట్టలేకపోతున్నాయి. పరిశ్రమలు గ్రామాలకి ప్రాకి ముందంజవేయలేకపోతున్నవి. మిల్లుల్లో బట్టబేళ్లు కొద్దీ లాట్లుపడివుంది. వాటిని 'మొబైల్ వేన్' లలో గ్రామాలలో అమ్మించే పథకాలులేవు ఒక గ్రామస్థుడు సాధారణంగా బస్సుమీద వెళ్తాడు. అంతగా కాకపోతే స్కూటరు కొనుక్కోవాలనుకుంటాడు. ఇది అతనికి అందుబాటులోలేదు! ట్రాన్సిస్టరు మాత్రం ప్రతివారికి చిన్నవిషయంగా కనిపిస్తున్నది గాని దాని ధరని అందుకోలేకపోతున్నారు ప్రజలు. ఒకవిధంగా చూస్తే ఒక్క విదేశీ పారిశ్రామిక సంస్థలుమాత్రమే గ్రామాల్లో విరివిగా స్థానం సంపాదించుకున్నవి. 'లివర్' కంపెనీ వుంది. అది సబ్బులద్వారా దేశమంతటా వ్యాప్తిలోవున్నది. అలానే 'బ్రూక్ బాండ్' కంపెనీ. ఒక వ్యవసాయదారుడున్నాడనుకో అంటే అతను బ్రతకడానికి కొన్ని నిత్యావసరవస్తువులుకావాలి. అన్నిటికి ఎవరు వరుగెడతారు? అతని జీవనప్రమాణాన్ని పెంచేందుకు తగిన విద్య వేర్పుకువేందుకు గ్రామాల్లో కృషి జరగాలి.

ఇప్పుడిప్పుడు వ్యతిరేకపద్ధతిలో ఒక ఉద్యమం బయలుదేరుతున్నది. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లోని వ్యవసాయదారులు కనీసం భూమిమీదనన్నా తమ డబ్బును వ్యయం చేస్తున్నారు. అతను కూడబెట్టుకున్న దానికి అలా ఫలితం పొందుతున్నాడు. ఈ పద్ధతి ఒక విధంగా చూస్తే భూమి ధరను అంతకంతకు పెంచివేసేదిలా కనిపిస్తున్నది. ఆ భూమి కూడా కొడుకులు, భార్య, కుమార్తెలు వీరిపేర్ల ఏవేవో అవుతున్నాయి. దీనివల్ల భూమిలేనివారు చాలమంది మిగిలిపోతున్నారు.

గున్నర్ మిర్‌దాల్ అనే స్వీడిష్ రచయిత 'ఆసియన్ డ్రామా' అనే పుస్తకంలో మన వ్యవసాయాన్ని ఆక్షేపించారు. దున్నేవాడికి భూమి వుందని, దానిని అనుభవించేవాళ్లు మరొకరని ఆయన అన్నారు, సాకిస్తాన్‌లోకూడా ఇదేపద్ధతి అమలులోవుందట. బ్రిటిషువారి కాలంలో వ్యవసాయదారులు వారి భూమికలో ఆ హక్కుల్ని పోగొట్టుకున్నారు. మూరేళ్ల తర్వాతయినా వాటిని మెరుగుపరచిన జాడలేదు. భారతదేశంలోని కులతత్వం వ్యవసాయదారుల్ని వేరు చేస్తున్నది, పంధొమ్మిదో శతాబ్దంలో భూమి హక్కులనిగురించి ఒక నిర్ణయం జరిగినా ఇది ఇలా కొనసాగుతూనే వున్నది.

జమీందారీ పద్ధతిని రద్దుచేసినప్పుడు కొందరు వ్యవసాయదారులు బ్రతికిపోతారమకున్నారు. ఇటువంటి సంస్కరణవల్ల భూమిని దున్నేవాడికి ఎప్పుడూ మేలు జరగలేదు. భూకామందులే లాభం పొందుతూ వస్తున్నారు. జమిందారు స్వయంగా వ్యవసాయానికి పూనుకున్నప్పుడు అంతవరకు వ్యవసాయం చేస్తున్నవారికి ఆదాయం తగ్గిపోయి ఆర్థిక ఇబ్బందులకు గురిచేసింది. వారు కూలీలుగా మిగిలిపోయారు.

భూసంస్కరణవల్ల అసలైన కృషీవలులకి సరయిన న్యాయం జరగలేదని మిర్‌దాల్ అన్నారు. 1959లో నాగపూర్ కాంగ్రెసు సమావేశంలో అప్పటి ప్రధానమంత్రి నెహ్రూ సహకారపద్ధతిలో జాయింటు వ్యవసాయం గురించిన చట్టాన్ని సిఫారసు చేశారు. సహకార వ్యవసాయానికి—భూగరిష్ట పరిమితి పద్ధతికి దగ్గరగా ముడివేయడం జరిగింది. దానివల్ల కొందరు వ్యవసాయదారులకి మార్గమేర్పడింది. 1960 నుంచి కొన్ని పెద్ద రాష్ట్రాల్లో ఈ మార్గాన్ని అవలంబిస్తున్నారు.

ఈ పద్ధతిలోకూడా కొన్ని అవకతవక

ఏర్పడ్డాయి. కుటుంబంలోని సభ్యులకు భూమి పంపకాలు జరిగాయి. చక్కని ఆహారధాన్యాలు పండే భూమిని చెరకు పంటకు వినియోగించడం మొదలు పెట్టారు. 25–30 ఎకరాలకు భూస్వామ్యం పనికిరాదనే బిల్లుకు తొక్కరాని అడ్డదార్లన్నీ తొక్కడం మొదలు పెట్టారు.

దీనికి ప్లానింగ్ కమిషన్ ఒక సూచన ఇచ్చింది. ఇలాంటి సూచనలు నిజమైన సమస్యని పరిష్కరించటానికి పనికిరావు. భూగరిష్ట పరిమితి బిల్లు పాసయినా భూమి పంపకం విషయంలోగాని, సహకార పద్ధతిలోగాని సరయిన పద్ధతి అనుసరించ లేదు,

భూ గరిష్ట పరిమితి బిల్లువల్ల ఇరవై లక్షల ఎకరాలు మిగిలిపోతాయని అందువల్ల ఎక్కువ ఎకరాల భూస్వామ్యానికి బిల్లును సవరించడం గాని, లేదా ఆ భూమిని ప్రభుత్వం తీసుకోవడంగాని జరుగుతుందని నాల్గవ ప్రణాళికా కాలంలో చర్చించారు. ఈ భూమి విషయంలో వివరాలు ఇప్పటికీ తెలియవు.

1965 భూగరిష్ట పరిమితి చట్టాన్ని గురించి ప్లానింగు కమిషన్ కొన్ని అభిప్రాయాలని వ్యక్తపరచింది. భారీ ఎత్తున పంపకాలు జరగడంవలన వివరాలు తొందరగా ఆశించడం మంచిది కాదన్నారు. ఈచట్టంలో కూడా లోపాలున్నందువల్ల సవరించవలసిన విషయంకూడా ఒకటుందన్నారు. కొన్ని రాష్ట్రాలలో కుటుంబాలకు మినహాయించి పంచడానికి భూమే మిగలలేదు! భూమి లేనివాడికి భూమి దొరుకుతుందన్న ఆశ సన్నగిల్లి పోయింది. అసలు ప్రణాళికే దెబ్బ తిన్నట్లయింది.

దీనికి కొన్ని సవరణలు కావాలనుకుని వాటిని ప్రతిపాదించారు. భూస్వామి అంటే ఎవరు? అతని భూమి ఎవరెవరికి వర్తిస్తుంది అనే విషయాన్ని చెప్పారు, ఒక కుటుంబమంటే—భర్త, భార్య, వారి మీద ఆధారపడిఉన్న సంతానం, మనము అన్నారు. భూసంస్కరణ నెమ్మది నెమ్మదిగా అమలు జరుగుతున్నందువల్ల వెంటవెంటనే అందరికీ పంపకాలు జరగడానికి అవకాశం కలగలేదని, ఇంకా ఎదురు చూడవచ్చునని వారన్నారు.

ఏ దేశంలోను ఒక భూస్వామి భూమిని పంచడమన్నది జరగలేదు. ఈ రకం భూసంస్కరణ మనదేశంలో ప్రవేశ పెట్టిన కారణాలు ఇతర దేశాల్లోనూ లేవు. ఏ దేశంలో నైనా భూసంస్కరణలు జరిగినా అవి లేనివాళ్లకు భూమి ఎప్పుడూ లభించలేదు. లేనివాళ్లమీద రాజకీయాల ప్రభావం, పక్షపాతం లాంటివి పేదవాళ్లకు న్యాయం కూర్చలేక పోతున్నాయి.



క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

అనువాదం: తిరుమల రామచంద్ర

జీమూతవాహనుని కథ

వసుంధర

హిమవత్పార్వతానికి కైలాసమనే స్ఫటికమయ శిఖరం వుంది. అది ఉత్తముల మనస్సులాగ స్వచ్ఛమయింది. అది విద్యాధరులకు నివాసభూమి. అక్కడ జీమూత కేతువు అనే విద్యాధరేశ్వరుడు ఉండేవాడు. అతనికి వంశక్రమంగా వచ్చిన ఆస్తి కల్పవృక్షం. అది అందరి కోరికలూ తీర్చేది.

అతనికి జీమూతవాహనుడనే కుమారుడు కలిగాడు. అతడు సత్త్వసాగరుడు. అతని కీర్తి చంద్రికలతో మూడు భువనాలు తెల్లనై కనిపిస్తున్నాయి ఇప్పటికీ.

తండ్రి జీమూతవాహనునికి పట్టాభిషేకం చేసి రాజ్యభారం అప్పగించాడు. అతడు చాల కరుణాపూర్ణ హృదయుడు. అందువల్ల ఒకనాడు తన వంశపు కల్పవృక్షాన్ని యాచకులకు దానం చేశాడు. అది వారికి అపారంగా బంగారు కురిపించింది.

అతడు కల్పవృక్షం ఇచ్చి వేయడం తక్కిన విద్యాధరాధిపతులకు తెలిసింది. అతని రాజ్యాన్ని సులభంగా హరించగలమని వారికి పాపచింత కలిగింది. వారందరూ ఒక్కటై అతనిని మోసంతో జయిద్దామని కాచుకొని వున్నారు.

జీమూతవాహనుడు వారి కుటిలాలోచనను గ్రహించాడు. వారందరినీ జయించే శక్తి అతనికి వున్నప్పటికీ, వైరం ఇష్టంలేదు. కనుక, రాజ్యం వదలిపెట్టి విరక్తితో తండ్రితో పాటు మలయ పర్వతానికి వెళ్ళిపోయాడు. మలయాచలంలో ఆకాశం వరకు పెరిగిన శ్రీఖండ వృక్షాలు గాలికి ఊగుతూ ఎంతో ఆనందం కలిగించాయి.

జీమూతవాహనుడు ఒకనాడు ఒక సెలయేటి పక్కన ఒక రాతిబండపై కూర్చుని వున్నాడు. సెలయేరు హుంకరిస్తూ ఎంతో అందంగా వుంది. జీమూతవాహనుడు తలయెత్తి అటు చూచాడు. అక్కడ కాంతితో వెలిగిపోయే ఒక దివ్యవ్యక్తి నిలబడి వున్నాడు. అతడొక సిద్ధకుమారుడు జీమూతవాహనునికి చాల కుతూహలం కలిగింది.

"నీవు ఎవరు? ఎవరి కుమారుడివి?" అని ఆ సిద్ధ కుమారుణ్ణి ప్రశ్నించాడు.

"నేను విశ్వావసు అనే సిద్ధరాజు కుమారుణ్ణి. నాకొక చెల్లెలుంది. ఆమె పేరు మలయావతి. ఆమె సౌందర్యం వెన్నెలలు విరిసినట్లు వుంటుంది. అయ్యా, నీవు విద్యాధరేశ్వరుడయిన జీమూతవాహనుడివని నాకు తెలుసు. నా చెల్లెలికి తగిన భర్తవని అనుకుంటాను. రతిపతికి రతీదేవిలాగ" అని ఆ సిద్ధ యువకుడు సమాధానం చెప్పాడు.

అతని తియ్యనిమాటలు జీమూతవాహనుడికి చాల సంతోషం కలిగించాయి. ఆ మాటలతో పూర్వ స్మృతి కలిగింది. "మిత్రుడా, నీవు నా పూర్వజన్మ సుఖుడివి. నీ చెల్లెలయిన ఈ మలయవతి నా పూర్వ జన్మ భార్య. ఇదంతా నాకిప్పుడు జ్ఞాపకంవస్తూంది. నీవు నన్ను కలుసుకోవడం వల్ల ఆ నా జన్మాంతర గాథ జ్ఞాపకం వస్తూంది. విను:—

"నేను పూర్వం విద్యాధరుణ్ని. ఒకమారు

తీరపాటున శివుని నిర్మాల్యం దాటాను. ఆ పాపానికి నాకు మనుష్య జన్మ కలిగింది. ఒక మహా ధనవంతుడైన వర్తకునికి కుమారుడుగా పుట్టాను. నాకు వసుదత్తుడని పేరు పెట్టారు. నేను పెద్దవాడినయిన తర్వాత, నన్ను నా తండ్రి ధనార్జన కోసం పరదేశానికి వెళ్ళమన్నాడు. నేను బయలుదేరి వెళ్ళుతూ దారిలో వింధ్యారణ్యం దాటవలసి వచ్చింది. ఘోరమైన అరణ్యం. భయంకరులయిన శబరులకు నివాసమది.

"ఆ అడవిలో నన్ను దొంగలు కొట్టి అంతా దోచుకొని, చండికాదేవి ఆలయానికి బలి యివ్వడానికి తీసుకొని వెళ్ళారు. శబరరాజు నన్ను చూచాడు. ఎందుకో అతనికి నాపైన దయ కలిగింది. నన్ను కట్లు విడిపించి భద్రంగా నా నగరానికి పంపాడు. నేను తిరిగివచ్చిన తర్వాత తండ్రికి జరిగినదంతా తెలియజేశాను. నా ప్రాణాలు కాపాడిన ఆ శబర రాజుకు ప్రత్యుపకారం ఎలా చేయాలనే ధ్యానంతో వున్నాను.

"ఒకసారి ఆ శబరరాజు బలవంతుడైన మా దేశం రాజుకు చిక్కాడు. రాజు అతనికి మరణ శిక్ష విధించాడు. నేను ఎంతో ప్రయత్నించి రాజుకు అపార ధనం చెల్లించి ఆ శబర రాజును విడిపించాను. శబరరాజు కృతజ్ఞుడై నాతో ఇలా అన్నాడు, నాకు మరొక ప్రత్యుపకారం చేయ దలచి. "వణిక్కుమారా, నీవు నాకు మహోపకారం చేశావు. నీకు నేనొక మేలు చేయదలచినాను. నేను హిమాలయాలలో ఒక కన్యను చూచాను. ఆమెతో నీకు వివాహం చేయించదలచాను."

"అతడు నాతో ఇలా అని, నన్ను ఆకాశం అంటే తాలతమాల సరళ వృక్షాలతో పట్ట పగలే ఆకాశాన్ని చీకట్లు కమ్మించే హిమాలయ పర్వతానికి పిలుచుకొని వెళ్ళాడు. అక్కడికి చేరిన తర్వాత అతడు నాతో ఇలా అన్నాడు: 'మిత్రుడా, ఇక్కడనే, ఆ కన్యను చూచాను. ఆమె మదన మాంగల్య మాలిక వలె నేత్రానందంగా వుంటుంది. ఆమె హరుణ్ణి పూజించడానికి సింహవాహన అయిన గౌరీదేవిలాగ సింహం ఎక్కి వస్తుంది. ఆమె సౌందర్యం చూచి నేను ఆశ్చర్యపడి, ఆమె వద్దకు వెళ్ళి నీ సౌందర్య సౌశీల్యాది గుణాలు తెలియజేసి, ఆమెకు నీ ఎడల చాల ఆసక్తి కలిగేటు చేశాను. ఆమె ఇప్పుడే వస్తుంది.'

ఇలా అంటూ ఆయన దగ్గరిలోని ఒక శివాలయం చూపించాడు. అది, కమల వనశోభితమైన పుష్కరిణితో ఎంతో అందంగా వుంది. శివార్చన కోసం ఆమె త్వరలోనే అక్కడికి వస్తుందనుకొని నేను నా మిత్రునితో పాటు స్నానంచేసి, హరార్చన చేసి కాచుకొని వున్నాను.

"ఇంతలో పంచాననారూఢ అయిన ఆ కన్యక అక్కడికి వచ్చింది. శబరనాయకుడు 'అదుగదుగో' అని ఆమెను నాకు దూరంలో వుండగానే చూపాడు. ఆ కన్యక చంద్రుని వంటి తెల్లని వస్త్రాలు ధరించింది. మెడలో మెరిసిపోయే ముత్యాల దండలు వేసుకుంది. మన్మథోత్సవం లాగ, హిమనగ్ర వనదేవత లాగ ఆమె నాకు కనిపించింది.

"ఆ కురంగలోచన పేరు మహాశ్వేత. ఇదివరకే శబరరాజు నా సంగతి ఆమెకు తెలియజేసి వున్నాడు. అందువల్ల నేను ఆమె వద్దకు వెళ్ళి నా సహధర్మచారిణి కావలసిందని కోరాను. ఆమె అంగీకరించింది. ఆమెతోపాటు, నా మిత్రుడు శబర నాయకునితో పాటు సింహం ఎక్కి మానగరం చేరాము. సింహారూఢులమయిన మమ్ముల్ని చూచి అందరూ ఆశ్చర్యపడ్డారు.

"మా నగరం చేరిన తర్వాత ఆ సింహం అ

...బృహత్కథామంజరి

రూపం వదలి విద్యాధరుని ఆకారం పొందింది. మాకందరికీ మరింత ఆశ్చర్యం కలిగింది. అప్పుడు ఆ సింహం, 'నాయనా, నీ సమాగమం నా అదృష్టం. దీనివల్ల నా శాపం పోయింది. నేను చిత్రాంగదుడనే విద్యాధరుణ్ని. ఒకనాడు నేను ఎక్కడికో వెళ్ళుతున్నాను. నారద మహర్షి వెళ్ళుతున్నారు. పెద్దలు పోతూంటే వారిని దాటిపోరాదు. నేను ఆయనను దాటి ముందుకు వెళ్ళాను. ఆయన నన్ను చూచి "ఏమోయ్, సింహంలాగు దూకుతూ దాటిపోతున్నావు. సింహంగా మారిపో.' అని శాపమిచ్చాడు. అందువల సింహమయ్యాను. ఈ సుందరి మనోవతి నా కుమార్తె. నేను ఈమెను ప్రేమ కొద్దీ వీపు మీద మోసుకొని తిరిగాను. నారదమహర్షి శాప విముక్తి కూడా చెప్పారు, 'నీ కుమార్తెను మానవుడు పెండ్లాడినప్పుడు నీ సింహరూపం తొలగిపోతుంది.' అని. ఇప్పుడు నాకు శాపం పోయింది. నేను వెళ్ళిపోతాను. నా కుమార్తె అనురూపుడైన వరుణ్ని సంపాదించింది. ఇక వెళ్ళుతాను' అని అంటూ మా వద్ద సెలవు తీసుకొని వెళ్ళిపోయాడు. ఆయన వెళ్ళుతుండగా, అతడు ధరించిన భూషణామణుల కాంతులు ఆకాశానికి వ్యాపించి, ఆకాశాన్ని చిత్ర విచిత్ర వర్ణంగా చేసింది.

"నేను మర్త్యులు అనుభవించదగిన సుఖాలన్నీ మనోవతితో పాటు అనుభవించాను. వంశ వివర్ధనుడయిన కుమారుడు కలిగాడు. వాడికి హిరణ్యదత్తుడు అని పేరు పెట్టాను. అతనికి నా సంపదను అప్పగించి, మనోవతితోపాటు పుణ్యాలకు భూమి అయిన కాలంజర పర్వతం చేరాను. అక్కడ నా మిత్రుడు శబరరాజు నన్ను కలుసుకొన్నాడు. మేము శంకరుణ్ని పూజిస్తూ, కొంతకాలానికి దేహాలు త్యజించాము. ఆ వసుదత్తుణ్ణి నేనే. ఆ మనోవతే ఈ మలయవతి. నా మిత్రుడైన శబరపతివే నీవు. ఈ జన్మలో ఇలా పుట్టాము."

మిత్రావసువు విద్యాధరపతి చెప్పిన పూర్వజన్మ వృత్తాంతం విన్నాడు. ఈ సంగతిని తన తండ్రికి తెలియజేశాడు. తన చెల్లెలిని జీమూతవాహనునికి ఇచ్చి వివాహం చేశాడు. ఆ సిద్ధతనయ మనస్సును ఉల్లసింపజేసే చంద్రిక వంటిది. లావణ్య విలాసానికి ఆటపట్టు. కోరికలు ఊరిక లెత్తించేటటువంటిది. అలాంటి మలయవతిని స్మరసుందరుడు, స్మరవిలాస రసాకులుడు అయిన జీమూతవాహనుడు సహధర్మచారిణిగా పొంది ఆనందానంద సందోహం పొందాడు.

ఒకనాడు జీమూతవాహనుడు మిత్రావసువుతో పాటు ఆ మలయపర్వతంలో ఒకచోట విహరిస్తున్నాడు. అతనికి ఒక నాగకుమారుడు కనిపించాడు. అతడు దుఃఖంతో తదేకచిత్తంతో ఏదో ధ్యానిస్తున్నాడు. జీమూతవాహనుడు అతనిని సమీపించాడు. "మిత్రుడా, ఎందుకు ఇక్కడ ఏకాంత వాసరంలో దుఃఖపడుతున్నావు?" అని ప్రశ్నించాడు.

ఆ నాగకుమారుడు భయంతో వణికిపోతూ ఇలా అన్నాడు: "మిత్రుడా, నేను నాగకుమారుణ్ని. నా పేరు శంఖచూడుడు. కశ్యపునికి కద్రు వినతలనే ఇద్దరు భార్యలు ఉన్నారు. సూర్యాశ్వాల తోకలు తెల్లనా, నల్లనా అని వారిద్దరికీ ఒకప్పుడు వాద వివాదాలు కలిగాయి. ఎవరు ఓడిపోతే వారు, రెండవ వారికి ఊడిగం చేయాలనే పణంతో పందెం కట్టారు. కద్రు తన కుమారులను పంపి, సూర్యుని గుర్రాల తోకలను పట్టుకొని వ్రేలాడమని చెప్పింది. అందువల్ల తెల్లని తోకలన్నీ నల్లగా కనిపించాయి. దానితో, గరుడుని తల్లి అయిన వినత కద్రువుకు ఊడిగం చేయవలసి వచ్చింది. కాని, గరుడుడు అమృతము తెచ్చి యిస్తే తల్లి దాస్యం నుంచి విడివడుతుందని కద్రువు గడువు పెట్టింది. వైనతేయుడు దాసీపుత్రుడు కావడం వల్ల కద్రూ కుమారులయిన నాగులను భుజం మీద మోస్తూ తల్లి దాస్యాన్ని తగ్గించేవాడు.

"గరుడుడు పెద్దవాడయిన తర్వాత ఇంద్రుడిని జయించి, అమృత కలశం తెచ్చి, కద్రువుకు ఇచ్చి, తన తల్లి దాస్యాన్ని, తన బానిసతనాన్ని తొలగించుకున్నాడు.

"కద్రుపుత్రులు ఆ అమృతకలశాన్ని దర్భ మీద పెట్టారు. దానిని ఇంద్రుడు దొంగచాటుగా అపహరించుకొనిపోయాడు. అప్పుడు అమృతం కొద్దిగా ఆ దర్భలపై తొణికింది. నాగులు ఆ దర్భలను నాకాయి. ఆ గరుకు గరుకు దర్భలను నాకడం వల్ల నాగులకు నాలుకలు చీలిపోయాయి. ఆ నాగులు విష్ణువు వరంతో వైనతేయునికి ఆహారం అయ్యాయి.

"వైనతేయుడు విచ్చలవిడిగా నాగులను చంపి తినడం ప్రారంభించాడు. అప్పుడు నాగులందరూ కలిసి, ఈ విధంగా అయితే కులమంతా నశించిపోతుందని భయపడ్డారు. వాసుకి దినానికొకడుగా వంతులవారీగా వైనతేయునికి ఆహారం కావడానికి ఏర్పాటు చేశాడు. నేడు నా వంతు. అందువల్ల విచారంగా వున్నాను."

జీమూతవాహనునికి నాగకుమారుని మాట విని మనసు నీరైపోయింది. "చెలికాడా; నీవు భయపడవద్దు. నేను నీ వేషంతో గరుడిని వద్దకు వెళ్ళుతాను. ఈ ఘోరమైన సంసార సముద్రం మోహం, మదం దురభిమానం అనే ఉగ్రమైన విషంతో పొంగి పొర్లుతూ వుంటుంది. అలాంటి సముద్రంలో వైరం లేకపోవడం, వినయం, ప్రియమైన మాటలు పలుకడం, ప్రాణాలు ఒడ్డి అయినాసరే ఇష్టుల కోరికలు తీర్చడం అనేవి అమృతతరంగాలు" అని జీమూతవాహనుడు నాగకుమారుణ్ని ఊరడించాడు. ఏదో సాకుతో మిత్రావసువును పంపివేశాడు. తొందరగా ఆ నాగకుమారుడు శంఖచూడుణ్ని కూడ పంపివేసి, అతనికి మారుగా వైనతేయుడు నాగకుమారులను వధించి తినే బండ మీదికి ఎక్కాడు. అక్కడ నాగుల ఎముకలు నిండి ఉన్నాయి. ఆ ఎముకల నుంచి మూలుగులు స్రవిస్తున్నాయి. మహాభీభత్సంగా ఉంది. అయినా, అతడు ఎంతమాత్రమూ జంకక, గరుడుని కోసం నిరీక్షిస్తూ ఆ బండ మీదే నిలబడి వున్నాడు.

అప్పుడు అకస్మాత్తుగా కల్పాంతంలో వీచే భయంకరమైన వాయువు వీచింది. ఆ వాయువు దెబ్బకు జగత్తు కంపించింది. సముద్రాలు ఆకాశాన్ని అంటే తరంగాలతో పొంగాయి. అది ప్రళయ మారుతం కాదు. గరుత్మంతుని రెక్కల గాలి. అంతలోనే సూర్యమండలం వలె ప్రచండతేజస్సుతో గరుత్మంతుడు కనిపించాడు. అతని తేజస్సుతో పది దిక్కులు బంగారు రంగుతో మెరిసిపోయాయి.

గరుత్మంతుడు వచ్చీరాగానే జీమూతవాహనునిపై పడ్డాడు. తన ప్రచండమైన ముక్కుతో అతనిని పొడిచాడు. కాళ్ళతో కొట్టాడు. అకస్మాత్తుగా కలిగిన ఆఘాతాలతో జీమూతవాహనుని దేహం చితికిపోయింది.

ఇంతటి ఘోరం జరిగినా, జీమూతవాహనుని ముఖం కాంతితరగ లేదు. మనస్సు కలత పడలేదు. ఇంత నిశ్చింతగా, నిబ్బరంతో ఉన్నవాడు, ఇంత సత్యవంతుడు ఎవరా అని గరుడినికి ఆశ్చర్యం కలిగింది. అతనిని తేరిపార జూచాడు. 'ఎవరు నీవు?' అని అడిగాడు.

జీమూతవాహనుడు తన వృత్తాంతం తెలిపాడు. గరుడుడు అతని త్యాగబుద్ధికి సంతోషించాడు. "నీ గొప్పతనానికి మెచ్చినాను. వరం కోరుకో విద్యాధరాధిపతీ!" అని అన్నాడు, ఆ భుజగాంతకుడు.

జీమూతవాహనుడు గరుత్మంతుని మాటలకు పొంగిపోయి, "వైనతేయా, అయితే, రెండు వరాలు దయచేయి. చచ్చి ఎముకలైపోయిన నాగులందరినీ బ్రతికించు. ఇకమీద నాగులను తినడం మానుకో" అని కోరాడు. పతగేంద్రుడు 'అలాగే' అని జీమూతవాహనునికి వరాలిచ్చాడు. వెంటనే స్వర్గానికి వెళ్ళి అమృతం తెచ్చి, ఆ ప్రాంతంలో చిలకరించాడు. అమృతసేచనంతో నాగులు బ్రతికారు, జీమూతవాహనుడు గాయాలు మాని స్వస్థత చెందాడు.

జీమూతవాహనుడు ఎంతసేపటికీ తిరిగి రాకపోయేటప్పటికి తండ్రి జీమూతకేతువు, అతని భార్య మలయవతి, బంధువులు ఆందోళన చెందారు. అతనిని వెదుక్కుంటూ వైనతేయ శిల వద్దకు వచ్చారు. విద్యాధరులు, నాగులు కూడా గుంపులు గుంపులుగా వచ్చారు. "మళ్ళీ హిమాలయానికి వచ్చి విద్యాధరచక్రవర్తివై మమ్ముల్ని పాలించవలసింది" అని అందరూ కోరారు. జీమూతవాహనుడు అంగీకరించాడు. జీమూతవాహనుడు మునుపటి లాగే తన విద్యాధర చక్రవర్తి పదవిని పొందాడు.

* * *

వాసవదత్త యౌగంధరాయణుడు చెప్పిన అద్భుతమైన విద్యాధర కథను విన్నది. ఆమె మనసు హర్షంతో నిండిపోయింది. ఉదయకాల కమలం వలె ఆమె ముఖం వికసించింది. విద్యాధరచక్రవర్తి సాహసకృత్యాన్ని ధ్యానిస్తూ కూర్చుంది.

(ఇంకా ఉంది)

ఒక వారం విపరీతం



పాలాక్షుడు


సమ్మెలో పాల్గొన్న కుక్క

రాజకోట్‌లో ఓ నూలుమిల్లు పనివారు సమ్మె చేస్తుంటే వారితోపాటు ఓ కుక్క కూడా సమ్మెలో పాల్గొంటోందట. సమ్మె ప్రారంభించిన నాటినుంచీ అకుక్క మిల్లు గేటుదగ్గరే వుందట.

* * *

విమాన చోదకుల్లో స్త్రీలు వుంటారా అన్న విషయం చర్చనీయాంశం కాదనుకుంటే అది తప్పు. 38 ఏళ్ళ దుర్గాబెనర్జీ అనే ఆమె భారతదేశానికి ఏకైక విమాన చోదకురాలట. ఈమె తన సర్వీసులో యిప్పటికి తొమ్మిది వేల గంటలు విమానం నడిపిందట. అంతేగాక ప్రముఖులు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, పి. సి. రాయ్, ఇందిరాగాంధి వంటివారు ఎక్కినప్పుడు తను విమానం నడిపినట్టు ఆమె చెప్పిందట. మహిళా ప్రపంచానికిదో గర్వకారణం!


* * *



ఒకరోగికి వైద్యం చేయడానికి రోజూ వాళ్ళింటికి వెడుతున్న గౌతమ్ అనే డాక్టరు ఆరోగి కూతురు షిమిమ్‌రామణి అనే అమెను ప్రేమించి, ప్రేమవ్యవహారం సాగించి, ప్రేమలేఖలు బోలెడు రాశాడట. అయితే ఆరమణి తనను పెళ్లిచేసుకోమంటే వీల్లేదన్నాడట. ఆవేశంతో ఆమె డ్రాయరులో వున్న తుపాకీ తీసి, అతన్ని కాల్చి చంపేసిందట. ఆ డాక్టర్ గౌతమ్‌కి పెళ్లి అయి, యిద్దరు ముగ్గురు పిల్లలుకూడా వున్నారట. ఈ విషయాన్ని అతడు ఆమెతో చెప్పలేదట. ఇది అమరత్‌గంజ్‌లో జరిగింది.

* * *

పాలాపురం అనే గ్రామంలో సావాడై అనే అతను తన పెరట్లోని పెంటపోగును గోవిందరాజు అనే అతనికి అమ్మాడట. ఆపోగు బండికి ఎత్తుతుండగా రెండు బంగారు కడ్డీలు దొరికాయట. 12వేల రూపాయల ఖరీదు చేసే వాటిని పోలీసులకు వప్పగించాడట. పాపం!



మహీధరోక్తులు

మహీధర నళినీమోహనరావు



పదవిలేనివాడు బహుధర్మ కుండౌను
మహిమలేనివాడు మహానీయుడగును
శక్తిలేనివాడు శాంతవర్తనుడౌను
హృదయవర్తి యిదా మహీధరోక్తి.

కోకిలమ్మ నలుపు, కాకియు నల్లనే
కాని యామనియంత కాలమందు
కాకి కాకియగును కోకిల కోకిలే
హృదయవర్తి యిదా మహీధరోక్తి.

రక్తి దక్కవనుచు రకరకాల జనమ్ము
ధనికులాశ్రయించి తవిలియుంద్రు
కర్మసాక్షిచుట్టు గ్రహములు తిరుగవా?
హృదయవర్తి యిదా మహీధరోక్తి.

ప్రాణగండమయ్యె ప్రపంచము స్త్రీజాతి
కింత నీచకోటి కిట్టులాయె
నరుల నాగరికత కొరకిప్పు వెలయిది!
హృదయవర్తి యిదా మహీధరోక్తి.

ధరణి మోయుచుంద్రు భోగులు, వేమన్న
పర్వతములు, కచ్ఛపమ్ము, కిటియు
శాస్త్రదృష్టిలేని చదువులిట్లుండురా!
హృదయవర్తి యిదా మహీధరోక్తి.

మానవుల సృజించి మహిని దేవుడు తొల్త
తనదు పాదువృష్టి తలచి తలచి
సిగ్గుచేత మోము వెల్లకవలాడు
హృదయవర్తి యిదా మహీధరోక్తి.

రైలు పెట్టెలో మృతకళేబరం

12వ తేదీ ఉదయం 7 గంటలకు సెంట్రల్ స్టేషనుకువచ్చిన నీలగిరి ఎక్స్‌ప్రెస్ ఆడవారిపెట్టెలో ఒక మగశవం దొరికిందట. అది ఎవరో తెలియక పోలీసువారు తికమక పడుతుంటే ఒక ముసలాయన వచ్చి వాళ్ళబ్బాయేనని చెప్పాడుట. పెరిగిన అప్పులను తీర్చేశక్తి, తీర్చకుండా వుండగలిగేయుక్తి తనకు లేనందువల్ల ఆ విషయం వో వుత్తరంలో రాసి, పరారీ అయిపోయాడటతను. అయితే యింతకీ యిది ఆత్మహత్యో, హత్యో మాత్రం తెలియనేలేదు.

సినిమా నటుడి రహస్యాలు


తమిళ సినిమా నటుడు రవిచంద్రన్ నిజజీవితంలో వోవిడ్డూరం జరిగింది. "నీ రహస్యాలు నా దగ్గరున్నాయి. వాటినికాపాడాలంటే పదివేల రూపాయలు మవుంట్‌రోడ్డు రిక్రూటింగ్ ఆఫీసువద్దకు ఆరోతారీఖు అర్ధరాత్రి పన్నెండు గంటలకు వచ్చి అక్కడ నీకోసటం చూపించినతనికిచ్చేసి వెళ్ళిపో"అని వో వుత్తరం వచ్చిందట. రవిచంద్రన్ ఆరోతారీఖు అర్ధరాత్రి ఆగుర్తులు చెప్పినచోటుకు వెళ్ళి ఆప్రకారం వో మనిషికి యిచ్చి టక్కున అతన్ని వాటేసుకున్నాడట. స్నేహితులద్వారా ఏర్పాటు చేసిన ప్రకారం పోలీసులు రయ్యినవచ్చి అతన్ని అరెస్టు చేశారట, రవిచంద్రన్ హీరోలా, హుందాగా వచ్చేశాడట.

దైవోపహతులు

క్షణిపాతంగా కురుస్తున్న వర్షాన్నుంచి తప్పించుకోడానికి ఇంట్లో కూర్చుంటాం. కాని ఆయిల్లే కూలితే! జయపూర్‌లో కురిసిన వానల్లో ఒక



యిల్లు కూలి, లోపల తలదాచుకుంటున్న 19మంది తలలమీద పడింది. వారు సజీవసమాధి అయ్యారు. దారుణంగా మారినకాలాలుమారణాయుధాలౌతదా!



ఊసరవెల్లి పేరువినని వారెవరు? అయితే తొండ మాదిరి ఊసరవెల్లి అయిదని అనుకోడం నిరాధారం. ఇవి ఎక్కువగా ఆఫ్రికాలో ఉంటాయి. మనదేశంలోనూ ఉన్నాయి. అనేక లక్షణాలకు ఊసరవెల్లులు ప్రసిద్ధి. తోక గడియారం స్ప్రింగులా చుట్టి కొమ్మలను పట్టుకొంటుంది. కాలి వేళ్లు రెండు ఒకప్రక్క, మూడు ఒకప్రక్క అతుక్కుపోయి, ఆ విధంగా కొమ్మల్ని పట్టుకొంటాయి. సాధారణంగా మిగతా జంతువుల్లోలాగా రెండు కళ్ళూ ఒకేసారి కదలవు. దేనికది విడివిడిగా స్వతంత్రంగా కదుల్తాయి. ఇక నాలుక పొడవు సుమారు 6, 7 అంగుళాలవరకు సాగుతుంది, పురుగును చూచి, గురిపెట్టి, అకస్మాత్తుగా నాలుకను "షూట్" చేస్తుంది. పురుగుతో పాటు లిప్తకాలంలో నాలుక లోపలికి పోతుంది.

అయితే దీని ప్రసిద్ధికి ఇంకో లక్షణం ఉంది. సామెతలో కూడా చెప్తారు-అదే రంగులు మార్చడం. పరిసరాలకు తగినట్లుగా రంగులను చక్కగా మార్చుకోగల్గుతుంది. ఆకు పచ్చరంగు బూడిద రంగుగాను, పసుపు వర్ణంగాను మారిపోతుంది. కోపం, ఉద్రేకం వచ్చినా రంగులు మార్చి వేస్తుంది. దానికి కోపం తెప్పించి దాని ప్రవర్తన చూడ్డం ఒక ఆటగా ఉంటుంది.

ఆఫ్రికాలోని ఊసరవెల్లులు కొన్నింటికి తలమీద రెండేసి, మూడేసి కొమ్ములుంటాయి!

—జమ్మి కోనేటిరావు

మీరు పుట్టిన ఇంగ్లీషు తేదీని అనుసరించి మీ స్వభావం? మీ మిత్రులు?

కన్య

ఇది రాసులలో ఆరవది. ప్రతి సంవత్సరం ఆగస్టు 23 వ తేదీ నుంచి సెప్టెంబరు 22 వ తేదీ వరకు సాయన సూర్యుడు కన్యారాశి యందు ఉంటాడు కాబట్టి యీ తేదీల మధ్యను పుట్టిన వారు కన్యారాశి యందు పుట్టినవారుగా పరిగణింప బడుతున్నారు. ఏ సంవత్సరంలోనైనా సరే యీ తేదీల మధ్యను పుట్టినవారికి కన్యారాశి ఫలితాలే వర్తిస్తాయి. దీనికి జననకాలంతోకాని జన్మనక్ష త్రంతో కాని నిమిత్తం లేదు.

ఈ రాశి ప్రారంభంలో అనగా ఆగస్టు 23—26 తేదీల మధ్యను జన్మించిన వారిమీద అంతకు ముందు ఉన్న సింహరాశి ప్రభావం కూడా ఉంటుంది. అలాగే రాశి ఆఖరున అనగా సెప్టెంబరు 19—22 తేదీల మధ్యను జన్మించిన వారి మీద రాబోయే తులారాశి ప్రభావం కూడా ఉంటుంది.

కన్య అనగా పెండ్లికాని పడుచు. ఇది ద్విస్వభావ రాశి. భూమికి సంబంధించిన రాసులలో యిది రెండవది. చాతుర్యమే తన సొత్తుగా గల బుధుడు యీ రాశికి అధిపతి.

ఈ రాశియందు జన్మించిన వారికి వ్యవహార జ్ఞానం అధికంగా ఉంటుంది. ఊహాలోకంలో విహరించడం వీరికి యెంతమాత్రమూ సరిపడదు. ఇతరుల అభిప్రాయాలను వీరు సాధారణంగా అంగీకరించరు.

ప్రతి విషయంలోను వీరికి యేదో ఒక లోపం కన్పిస్తూనే ఉంటుంది. అందుచేత వీరు కేవలం రంధ్రాన్వేషకులుగానే సంఘంలో పరిగణింపబడే ప్రమాదం ఉంది. వీరు ప్రతి చిన్న విషయాన్ని గురించి కూడా దీర్ఘంగా ఆలోచిస్తుంటారు.

ఆదర్శం కంటే వీరికి ఆచరణయే ముఖ్యం కాబట్టి వీరు సమయానుకూలంగా తమ అభిప్రాయాలను మార్చుకొనగలరు. అందుచేత వీరు యే యెండకు ఆ గొడుగు పడతారు అని యితరులు వీరిని విమర్శిస్తుంటారు. ప్రతి విషయమూ తాము అనుకొన్నట్లుగానే జరగాలని వీరు మొట్ట మొదలు పట్టుబడుతుంటారు కాని ఆఖరుకు యేదో ఒక విధంగా తమ పనిని నెరవేర్చుకొనడానికి ప్రయత్నిస్తారు.

సాహసము మీద కంటే వీరికి చాతుర్యము మీద నమ్మకం యెక్కువగా ఉంటుంది. పెద్ద పనులను ప్రారంభించి వదలివేయడం కంటే చిన్న పనులను ప్రారంభించి పూర్తి చేయడం మంచిదని వీరి అభిప్రాయం. అనిశ్చితమైన వ్యవహారాల్లో జోక్యం చేసికొనడానికి వీరు అంగీకరించరు. అందుచేత జీవితంలో వీరు కొన్ని అవకాశాలను కోల్పోతారు.

తాము చేద్దామనుకొన్న పని యెటువంటిదైనా సరే వీరు చేసివేస్తారు కాని దాని వలన యితరులకు కలిగే కష్టనష్టాలను గురించి ఆలోచించరు. పరిశోధనలు ఆలోచనలు వీరికి అంతగా సరిపడవు. జీవితంలో సాధ్యంకాగల సుఖాలను అనుభవించడమే వీరి లక్ష్యం.

ద్రేక్కాణ ఫలం

కన్యారాశిలో మొదటి ద్రేక్కాణానికి (ఆగస్టు 23— సెప్టెంబరు 1) సూర్యుడు అధిపతి. ఇది మిక్కిలి అదృష్టమైన సమయంకాదు. ఈకాలంలో పుట్టిన వారు జీవితంలో చాలా కష్టాలను యెదుర్కొవలసి ఉంటుంది. వీరు యితరులతో కలసి మెలసి ఉండరు. తాము వేరే తరగతికి చెందిన వారమని వీరు తరుచుగా భావించుకొనుచుందురు. వీరు దీర్ఘాయుష్మంతులు కాగలరు. ఏకాంత జీవితాన్నే వీరు కోరుతుంటారు. వీరు తమ తొందరపాటు వలన చేజిక్కిన అవకాశాలను కూడా కోల్పోతారు.

రెండవ ద్రేక్కాణానికి (సెప్టెంబరు 2—12) శుక్రుడు అధిపతి. ఈ సమయంలో పుట్టినవారు సాధారణంగా అదృష్టవంతులు కాగలరు. వీరు యితరుల యెడల ఉదారంగా ఉండడం వలన అందరి అభిమానానికి పాత్రులు కాగలరు. సంభాషణ యందు చాతుర్యం వీరికి బాల్యం నుండే అబ్బుతుంది. దూరప్రయాణాలు చేసి ధనంతో పాటు కీర్తిని కూడా ఆర్జించగలరు. సాధ్యాసాధ్య వివేకం వీరికి ఉండడం వలన తమ పనులను సులువుగా నెరవేర్చుకొనగలరు. కుటుంబ సంబంధమైన చికాకులను వీరు యెదుర్కొనవలసి వస్తుంది.

మూడవ ద్రేక్కాణానికి (సెప్టెంబరు 13—22) బుధుడు అధిపతి. ఈ సమయంలో పుట్టిన వారు అన్ని విషయాల్లోను చురుకుగా ఉంటారు. కాని వీరు తమ తొందరపాటు వల్లనే జీవితంలో కొన్ని అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉంది. వీరు స్వయం కృషి వల్లనే జీవితంలో అభివృద్ధిలోనికి రాగలరు. ఇతరుల ద్వారా తమ పనుల్ని నెరవేర్చుకొనడంలో వీరికి చాతుర్యం ఉంటుంది. వీరు హాస్యప్రియులు సమయానుకూలంగా, మాట్లాడుతుంటారు.

సూచన— మొదట చెప్పబడిన రాశి ఫలితానికి తరువాత చెప్పబడిన ద్రేక్కాణ ఫలితానికి తేడా ఉన్నప్పుడు ద్రేక్కాణ ఫలితాన్నే గమనించాలి. ద్రేక్కాణ ఫలితమే సరిగ్గా సరిపోతున్నట్లు చాలా మంది అభిప్రాయం.

కన్యారాశియందు జన్మించిన భర్తతో వ్యవహరించడం యెలాగ?

వీరు చెప్పిన చిన్నవిషయాలను మొదట అంగీకరిస్తే, తరువాత యెదుట వారు చెప్పిన పెద్ద విషయాలను కూడా వీరు అంగీకరిస్తుంటారు. వీరు అలంకారప్రియులు కాబట్టి వీరి వస్త్రాలంకారాల యందు శ్రద్ధ చూపించడం అవసరం. వీరు యెప్పుడూ మితవ్యయాన్ని మెచ్చుకొంటారు. తమ భార్య ఊహాలోకపు సుందరిగా ఉండడం కంటే స్నేహితురాలుగా ఉండడాన్నే వీరు అభిలషిస్తారు. జీవితంలో ఉన్నత స్థానాన్ని పొందడమే వీరి లక్ష్యం కాబట్టి అప్పుడప్పుడు వీరు కుటుంబ విషయాల మీద నిర్లక్ష్యంగా ఉంటుంటారు. దానిని అపార్థం చేసికొనకూడదు.

కన్యారాశియందు జన్మించిన భార్యతో వ్యవహరించడం యెలాగ?

ఇష్టాయిష్టాల కంటే వీరు హేతువుకే ప్రాధాన్యతను యిస్తాడు కాబట్టి యేవిషయాన్నైనా వీరికి సకారణంగా చెబుతుండాలి. సంభాషణ యందు ఆసక్తి యెక్కువగా ఉంటుంది కాని ముందుగా తమ యింటి పనులను పూర్తి చేసికొనడానికే వీరు ప్రయత్నిస్తారు. వీరు యితరులను తరుచుగా విమర్శిస్తుంటారు. కాని అది దురుద్దేశపూర్వకంగా ఉండదు. వీరు చెప్పేదానిని శ్రద్ధగా వినడం మంచిది. అది తమ గౌరవాన్ని సూచిస్తుందని వీరి అభిప్రాయం. ఈమె అలంకారప్రియురాలు కాబట్టి తగిన బహుమతులతో యీమెను సంతృప్తి పరచవచ్చును.

కన్యారాశియందు జన్మించినవారికి మిత్రులు యెవరు?

కన్యారాశి యందు జన్మించిన మిత్రులును వీరును ఒకే స్వభావాన్ని కలిగి ఉంటారు. కాబట్టి వీరి స్నేహం చాలా కాలం ఉంటుంది. వీరి మధ్యను భేదాభిప్రాయాలు ఉండకపోవచ్చును కాని ఒకరు చెప్పిన దానిని యింకొకరు వెంటనే అంగీకరించడం వలన వీరి మైత్రి ఉత్సాహకరంగా ఉండకపోవచ్చును.

కన్యారాశి యందు జన్మించినవారికి తులారాశి (సెప్టెంబరు 23— అక్టోబరు 22— యందు జన్మించినవారికి స్నేహం సామాన్యంగా ఉంటుంది. ప్రారంభంలో వీరి స్నేహం చాలా ఆసక్తిదాయకంగా ఉంటుంది కాని రానురాను అది తగ్గిపోతుంది. తులారాశి వారికి మానసిక విషయాల మీద ఆసక్తి అధికంగా ఉంటుంది. అది కన్యారాశివారికి సరిపడదు. అందుచేత వీరు స్నేహితులుగా

కంటే ఒక వ్యవహారంలో భాగస్వాములుగా ఉండడం వలన ప్రయోజనం ఉంటుంది. కన్యారాశి వారు తమ విమర్శనను కొంత తగ్గించుకొంటే వీరి మైత్రి బాగా ఉంటుంది.

కన్యారాశి యందు జన్మించినవారికి వృశ్చికరాశి (అక్టోబరు 23— నవంబరు 21) యందు జనించిన వారికి స్నేహం బాగా ఉంటుంది. వృశ్చికరాశి వారు సాధారణంగా యితరుల విమర్శలను గురించి పట్టించుకొనరు కాబట్టి వీరి మైత్రి చాలాకాలం ఉంటుంది. వృశ్చిక రాశివారు సమర్థులు కార్యదక్షులు కాగలరు కాబట్టి కన్యారాశివారు వృశ్చికరాశి వారిని గౌరవిస్తారు కాని తాము వృశ్చికరాశివారికి లొంగిపోతామనే భయం కన్యారాశివారికి ఉంటుంది. వీరి మైత్రి వలన ఉభయులకూ ప్రయోజనం ఉంటుంది.

కన్యారాశి యందు జన్మించిన వారికి, ధనూరాశి (నవంబరు 22—డిశంబరు 21) యందు జన్మించిన వారికి స్నేహం చిత్రంగా ఉంటుంది. వీరు ఒకరికొకరు దగ్గరగా ఉన్నప్పుడు దూరంగా ఉండాలనీ, దూరంగా ఉన్నప్పుడు దగ్గరగా ఉండాలనీ కోరుతుంటారు. ధనూరాశి వారు నాయకత్వాన్ని కోరుతుంటారు. కన్యారాశి వారు ప్రయోజనాన్ని కోరుతారు కాబట్టి కన్యారాశివారు ధనూరాశి వారిని అనుసరించడం మంచిది. ధనూరాశివారు కూడా కన్యారాశివారి అభిప్రాయాలను గౌరవిస్తారు. వీరు మధ్యను మూడవవారి జోక్యాన్ని సహించకూడదు.

కన్యారాశి యందు జన్మించినవారికి, మకరరాశి (డిశంబరు 22— జనవరి 20) యందు జన్మించిన వారికి స్నేహం బాగా ఉంటుంది. వీరి స్వభావాలో పోలికలు చాలా ఉంటాయి. వీరిద్దరికీ కూడా మానసిక విషయాల మీద కంటే భౌతిక విషయాల మీదనే ఆసక్తి అధికంగా ఉంటుంది. వీరు అప్పుడప్పుడు ఒకరినొకరు విమర్శించుకొన్నా, అవసరానికి తోడ్పడగలరు. కన్యారాశివారు మకరరాశి వారిని గౌరవిస్తారు. మకరరాశివారు కన్యారాశి వారి యెడల అభిమానాన్ని చూపిస్తుంటారు.

కన్యారాశి యందు జన్మించిన వారికి కుంభరాశి (జనవరి 21— ఫిబ్రవరి 19) యందు జన్మించిన వారికి స్నేహం అరుదుగా ఉంటుంది. కుంభరాశి వారికి మానసిక విషయాల మీద మోజు ఉంటుంది. అది కన్యారాశి వారికి నచ్చదు. వీరి మధ్యన భేదాభిప్రాయాలు తరుచుగా వస్తాయి కాని కుంభరాశి వారి ఉదార స్వభావం వలన వీరి మైత్రికి భంగం కలుగదు. కుంభరాశి వారి ఆలోచనలు కన్యారాశి వారిని తరుచుగా ఆకర్షిస్తాయి. అందుచేత కన్యారాశివారికి కుంభరాశి వారి మీద గౌరవం ఉంటుంది. మొత్తంమీద వీరి మధ్యను యెక్కువ సన్నిహితమైన మైత్రి ఉండకపోవచ్చును.

కన్యారాశి యందు జన్మించిన వారికి మీనరాశి (ఫిబ్రవరి 20— మార్చి 21) యందు జన్మించిన వారికి మైత్రి సాధారణంగా ఉంటుంది. వీరు యిద్దరూ కూడా పరిస్థితులకు అనుగుణంగా ప్రవర్తించే వారే. ఒకరివల్ల ఒకరు ప్రయోజనాన్ని కోరుతుంటారు. ఒకరి వలన ఒకరికి ఉపయోగం లేదని తేలిన యెడల వీరి మైత్రికి భంగం కలగవచ్చును. మొత్తంమీద వీరి మైత్రి అంతంతమాత్రంగానే ఉండవచ్చును. వ్యాపారంలో వీరి మైత్రి లాభదాయకంగా ఉంటుంది.

కన్యారాశి యందు జన్మించిన వారికి, మేషరాశి (మార్చి 22— ఏప్రిల్ 20) యందు జన్మించిన వారికి ఉండే మైత్రి చిత్రంగా ఉంటుంది. ఒకరినొకరు దూరంగా ఉన్నప్పుడు దగ్గరగా ఉండాలనీ, దగ్గరగా ఉన్నప్పుడు దూరంగా ఉండాలనీ కోరుతుంటారు. కన్యారాశివారు తమ లక్ష్యం కోసం వేచి ఉండేవారు కాబట్టి మేషరాశి వారి ఆత్రుతను సహించలేరు. వీరి యిద్దరి స్వభావాల్లో చాలా భేదం ఉంటుంది. కాని ఆ భేదమే ఒక్కొక్కప్పుడు ఆకర్షణను కలిగించవచ్చును.

కన్యారాశి యందు జన్మించిన వారికి వృషభరాశి (ఏప్రిల్ 21— మే 21) యందు జన్మించిన వారికి స్నేహం బాగా ఉంటుంది. వీరి యిరువురి స్వభావం ఒకే మాదిరిగా ఉన్నా, ప్రవర్తనతో భేదం ఉంటుంది. కన్యారాశివారు తరుచుగా యితరులను విమర్శిస్తుంటారు. ఒక్కొక్కప్పుడు అది మితిమీరడం వలన వీరి మైత్రికి భంగం కలగవచ్చును. వీరు యిరువురూ హృదయపూర్వకంగా కలసి కృషి చేసిన యెడల అసాధ్యమైన పనులు కూడా సానుకూలపడగలవు. కన్యారాశి వారు వృషభరాశి వారిని యెక్కువగా విమర్శించకూడదు.

కన్యారాశి యందు జన్మించిన వారికి, మిధునరాశి (మే 22— జూన్ 21) యందు జన్మించినవారికి స్నేహం చిత్రంగా ఉంటుంది. వీరు ఒకరికొకరు విమర్శించుకొంటుంటారు కాని వెంటనే తిరిగి కల్సుకొంటారు. మిధునరాశి వారికి మానసిక విషయాల మీద మోజు ఉంటుంది. కన్యారాశి వారికి భౌతిక విషయాల మీద ఆసక్తి యెక్కువగా ఉంటుంది. స్వభావంలో వీరికి చాలా భేదం ఉన్నా, ఆ భేదమే వారి మధ్యను ఆకర్షణను కలిగిస్తుంది. ఇతరుల మూలంగా వీరి మధ్యను భేదాభిప్రాయాలు రావచ్చును.

కన్యారాశి యందు జన్మించినవారికి కర్కాటకరాశి (జూన్ 22— జూలై 22) యందు జన్మించిన వారికి మైత్రి బాగా ఉంటుంది. కాని కన్యారాశి వారికి యితరులను విమర్శించే స్వభావం ఉండడం వలన వీరి మైత్రికి ఆకస్మికంగా భంగం కలగవచ్చును. కన్యారాశి వారికి కర్కాటకరాశి వారి మీద అభిమానం ఉంటుంది. వీరి మధ్యను మూడవ వ్యక్తి జోక్యాన్ని సహించకూడదు. వీరి మైత్రిలో ప్రయోజనం కంటే సరదా అధికంగా ఉంటుంది.

(64వ పేజీ చూడండి)

డాక్టర్ కబుర్లు

నడ్డినొప్పికి పాల చికిత్స

ఆడవారికి మధ్య వయస్సుతో బాటు ఎముకలు మెత్తపడవచ్చు. దీనిని ఇంగ్లీషులో 'ఓస్టియో పోరోసిస్' అంటారు. ఓస్టియో పోరోసిస్‌వల్ల నడ్డినొప్పి రావచ్చు. నడ్డినొప్పికి క్షీరపానం మంచి చికిత్స.

పాలుతాగితే ఎముకలలో కాల్షియమ్ అధికం అయి అతి గట్టిపడ్తాయి. ఇటీవల గ్లాస్కో విశ్వవిద్యాలయంలో జరిగిన పరిశోధనలు ఈ విషయాన్ని తెలిపాయి.

కొందరు వనితలు ఎముకలు అతితేలికగా విరుగుతూ ఉంటాయి— జారి కిందపడినపుడు కూడా. ఓస్టియోపోరోసిస్ దీనికి కారణం. ఇది మరీ ఎక్కువగా ఉంటే పాలతో బాటు కాల్షియమ్ ఇంజక్షన్లు కూడా అవసరం. అన్నిరకాల నడ్డినొప్పులకీ ఈ శల్యమార్దవమే



కారణం కాకపోవచ్చు కూడా!

హెచ్. ఎల్. హెర్నెన్‌సోన్

(కాపీరయిటు)

గమనిక

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ క్రింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తి పేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥

వారఫలం

2-8-1968 శుక్రవారంమొదలు 8-8-1968 గురువారం వరకు

మేషం: ఇంతవరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే చికాకులు యేర్పడతాయి. వ్యాపారంలో శ్రమ కలుగతుంది. వారంమధ్యలో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. అలంకార వస్తువులు కొంటారు.

వృషభం: ఫలితం మాట యెలాగఉన్నా, ప్రయత్నించిన ప్రతి పనీ సులువుగా నెరవేరుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వారం మధ్యలో అన్నివ్యవహారాల్లోను చికాకులు యేర్పడ తాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. సంతోషకరమైన వార్తలను వింటారు.

మిథునం: వ్యాపారంలో పోటీవారితో పోటీ పెరుగుతుంది. ఇతరుల మీద ఆధారపడి యేవ్యవహారమూ ప్రారంభించడం తగదు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వారం ఆఖరులో అన్న కొని చికాకులకు గురికాగలరు. ఆందోళన కలుగుతుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

కర్కాటకం: వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతి పక్షాల కంచలనం పెరుగుతుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సాటి వారితో మాట పట్టింపులు తగవు.

సింహం: సామాన్యమైన పనులకు కూడా విశేషమైన కృషి చేయవలసి వస్తుంది. వృత్తిలో నూతన నావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు మీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడం తగదు. ప్రయాణాలోచనలు చేస్తారు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. నూతన విషయాలను తెల్సు కొంటారు.

కన్య: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సంతృప్తిగా నెరవేరతాయి. ఆర్థిక వ్యవహారాల్లో [illegible] కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

తుల: భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. బంధువులకు సహాయం చేస్తారు.

వృశ్చికం: ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన చికాకులు తొలగి పోతాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగు తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. నూతన వ్యవహారాలు ఫలిస్తాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. విలాస వస్తువులు కొంటారు.

ధనుస్సు: వారం ప్రారంభంలోనే వృత్తివ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. సాటి వారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

మకరం: ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాల వల్ల ముమ్ముందు కూడా ఉపయోగం ఉంటుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది.

స్త్రీలకు:— సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.


కుంభం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగు తుంది. బంధు మిత్రులను కల్సుకొంటారు.

మీనం: వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన వ్యవహారాలు ఫలిస్తాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

—మహేశ్



జరిగిన కథ

చాలా చిన్నతనంలోనే శ్రీనివాస్ తల్లి చని పోయింది. తండ్రి గోపాలం వ్యవసాయం పుట్టు. అతను రెండో వివాహం చేసుకుంటాడు. అంత వయసువాడితో తనకి వివాహం జరిగినందుకు సుభద్ర లోలోన కుమిలిపోతుంది. గోపాలం చనిపోతాడు. సరస్వతి మనోవ్యాధితో కృశించి చని పోతుంది. పద్మావతి రామదాసును రెండో వివాహం చేసుకుంటుంది. ఆమెకు ప్రభాకర్ అనే కొడుకు, రాజేశ్వరి అనే కూతురూ వున్నారు. ప్రభాకరం తన కథను శ్రీనివాస్‌కి చెప్పాడు. జగదీష్ సుభద్రని మోసం చేసి వెళ్ళిపోతాడు. శ్రీనివాస్‌కి వరంగల్లో ఉద్యోగం దొరుకుతుంది. అతన్ని వెతుక్కుంటూ వస్తుంది రాజేశ్వరి.

8

రాజేశ్వరి కొంగులో మొహం దాచుకుని యేడుస్తూంటే మెల్లిగా అడిగాడు:

'ఇట్టే కారణం యేదో వుంటేగాని రారు మీరు. మీరు నా యింటికి వచ్చినందుకు నాకేం అభ్యంతరం లేదు. కానీ అక్కడ యేం జరిగిందో చెబితే నాకు ఆరాటం తగ్గుతుంది.'

'చెబుతాను. తప్పదు. చెప్పకుండా యెన్నాళ్ళు దాచగలను. ప్రభాకరన్నయ్య...'

'యేం? వాడేమన్నాడు'. ఆదుర్దాగా అడిగాడు శ్రీనివాస్.

'అన్నయ్య వుండేవాడు అయితే యింత దూరం వచ్చేదాన్నా. అన్నయ్య పోవడం మీకు తెలీదు'

'ఆఁ ప్రభాకరం చచ్చిపోయాడా', శ్రీనివాస్ గుండెల్లో వేలకొలదీ గంటలు మ్రోగుతున్నాయి. లక్షల కొలదీ పిడుగులు పడుతున్నాయి. అగ్నిపర్వతాలు బ్రద్దలౌతున్నాయి. సముద్రాలు పొరలు వేస్తున్నాయి. ఝంఝామారుతం లాంటిది ఊపిరి సలుపుకో నివ్వడంలేదు అతన్ని. అతను యేడుస్తున్నాడు. అతని గుండెల్లో ప్రతివస్తువూ కరిగి కన్నీటి బిందువులుగా మారి కిరసన్‌దీపం కాంతిలో కవ్వమని బుగ్గలమీదుగా నేలమీదికి పడుతున్నాయి. 'నాకు తెలియనే లేదు' పదే పదే అనుకుంటున్నాడు అవే మాటల్ని.

అప్పుడు అన్నది రాజేశ్వరి: 'మీకు టెలిగ్రాం ఇప్పించాను. అది వాపసు వచ్చింది.'

'అవును ఆ క్యాంపులో పనికోసం వెళ్ళాను. ఎలా పోయాడో...'

'వరదలు వుధృతంగా వచ్చాయి. ఆ ట్రూప్‌లో దిక్కు మొక్కూ లేని అన్నయ్యకి కలరా వచ్చింది. యేం కాతువద్దాడో వచ్చి పోయాక యింటికి కబురువేశారు. అదీ నా ఖర్మ'.

'మీ అమ్మ'

'అమ్మ యేం చేస్తుంది. చేతనైనంత సేపు యేడవడం తప్ప బాబాయి యెదుట యేడవడం కూడా భయమే'

రాజేశ్వరి క్రమ క్రమంగా అతనికి జరిగిన సంగతులన్నీ పూసగ్రుచ్చి చెప్పింది...

'నువ్వు యిన్నాళ్ళూ యిక్కడ వున్నావు. నేను అందుకు అభ్యంతరం యేమీ చెప్ప లేదు మీ అమ్మని నేను చేసుకున్న విశ్వాసంతో చెప్పినట్లు చెయ్యాలి అంతే...' రామదాసు శాసించాడు.

'యేమిటి బాబాయ్ అది ?'

'నిన్ను చదివించాను. వాడు పోనే పోయాడు. నీకు పెళ్ళి అవడం కష్టం. విజ్జికి పెళ్ళిచేయాలి. నువ్వు మార్గం వెతుక్కో.'

'అంటే'

'యీ యింట్లోనే గౌరవంగా యీ ముసలితనంలో తల్లినీ నన్నూ పోషించవలసిన బాధ్యత నీమీద వుంది.'

'అలాగే బాబాయి. వుద్యోగం యిప్పించండి.'

'నన్ను నలుగురితో అల్లరిపాలు చేయకు రాజేశ్వరీ. నాకు తెలుసు నీ వుద్యోగంవల్లే మేం బ్రతికిపోతున్నాం అని నలుగురూ చెప్పుకోవాలనా ?'

'మరి నన్నేం చేయమంటారో చెప్పరేం బాబాయ్? మాట్లాడవేం అమ్మా'

'మీ అమ్మ అనవసరం యిక్కడ. రేపు గోపాలపురం దివాను వస్తాడు అతన్ని సంతోషపెట్టు. అతను యేటా మనకి తిండి గింజలూ కొబ్బరికాయలూ చూస్తాడు.'

'బాబాయ్'

'విజ్జి చదువు కోసం అప్పు చేయగా

మిగిలిందాంతో దానికి పెళ్ళి చేయాలి వింటున్నావా'

'నీకెంత సిగ్గులేదు! రాజేశ్వరి పళ్ళు పటపట లాడాయి. 'నన్ను యెంతమాట అంటున్నావూ? నిన్ను మన్నించేందుకే అసహ్యంగా వుంది. నీకూతురు విజయని పిలిపించి దివాన్‌కో ఆ యెస్టేటు జమీందారుకో సంతోషంగా కానుకియ్యి. నేనూ చదువుకున్నాను. నన్ను అనేందుకు నీకు నోరెలావచ్చింది?'

'షటప్'

'నా నోరు మూయ్యగలవు కానీ పైనున్న మంగొకడి నోరు మూయలేవు.'

రాజేశ్వరిచేతులు రామదాసు చేతుల్లో యిరుక్కుపోయాయి! ఇన్నాళ్ళూ మీ అమ్మ రక్తం పంచుకు పుట్టావని ఆలోచించాను. నీకింత పొగరేం. పొగరున్న ఆ వెధవ దిక్కులేని చావు చచ్చాడు నీబాబు యెవడగారాడు యిక్కడికి. నాకింక పాపం పుణ్యంతో లెక్కలేదు.'

'బాబాయ్' విభ్రాంతపోయింది; 'నీకాళ్ళు పుచ్చుకుని బ్రతిమలాడుకుంటాను బాబాయి. నీమాట వింటాను నన్ను వదిలిపెట్టు. నువ్వు చెప్పినట్లు చేస్తాను. నన్ను ముట్టుకోవద్దు బాబాయ్ అమ్మని తాకిన నువ్వు...వొద్దు...వొద్దు'

రామదాసు చేతులు విడివడి పోయాయి. అందుకు కారణం లేకపోలేదు. పద్మావతి యెప్పుడగా యే విషయంలోనూ కలిపించుకోలేదు. యిన్నేళ్ళకి ప్రాణేయ పూర్వకంగా అతన్ని తనవైపు తిప్పుకుని విశ్వబద్ధంగా ఆ కళ్ళల్లోకి చూసింది. అందుకే అతను బందీ అయిపోయాడు.

రైలు దూసుకు పోతూంటే దిక్కుతోచక హైదరాబాదుకు టికెట్టు తీసుకుంది రాజేశ్వరి. అక్కడ యెవరున్నారు? సర్టిఫికేట్లు కొండంత ధైర్యం యిచ్చాయి. తూరుపురేఖలు విచ్చుకుంటూంటే వరంగల్ స్టేషనులో రైలుఆగింది. అంతే సూదంటురాయికి యినుపరజను తగిలినట్టు రాజేశ్వరి మెదడుకి శ్రీనివాస్ గుర్తుకు వచ్చాడు. చటుక్కున చేతిసంచితో అక్కడే దిగిపోయింది.

శ్రీనివాస్ దీర్ఘంగా నిట్టూర్చాడు! 'ఆడది బ్రతకలేదు వొంటరిగా. మగవాడి



అవసరం జీవితం పొడుగునా వుంటుంది. ఎవరో అప్పట్లో చంద్రుడిలో చల్లదనం, మేఘాల్లో నీరూ, లతలోని ఆధారపడే స్వభావాన్నీ, శిలలోని కాఠిన్యం, సూర్యుడిలో వొక విధం అయిన కాంతి కలిపి సృష్టించాడు విధాత. అందుకేనేమో యిలా బ్రతకాలిసి వస్తూంటుంది. యెవరు రాశారోగాని నిజాన్ని యెంత చక్కగా రాశారు?'

'యిప్పుడు నన్నేం చేయమంటారు?'

'చేసేందుకు యేముంది? మీకు వుద్యోగం ప్రయత్నిస్తాను. మీకు నచ్చితే యిక్కడే వుండిపొండి. లేకపోతే మీకు ఆశ్రయం యిస్తాను అని యెవరైనా చల్లని పిలుపు పిలుస్తే వారదగ్గర వుండద్దు'

'మీ బ్రతుక్కో అర్థం వుండాలి. మీకు నచ్చిన వ్యక్తి దొరికితే నాతో చెప్పండి. నేను మీ బాధ్యత తీసుకుంటాను. యింతకు మించి యేమో యేమో, యింకా యింకా చేస్తానని వాగ్దానం చేసిమాత్రం మిథ్యావాదిని కాలేను.'

రాజేశ్వరి కళ్ళు తడిశాయి. అతని అపార అనురాగంతో కూడిన రెండు పలుకులకి అప్రయత్నంగా అతని పాదాలు అంటుకుంటూంటే కఠినంగానే అన్నాడు: 'మానవుడి కనీస ధర్మం అది. అంతేగాని మనిషినీ దేవుడినీ యేకం చేయకండి. నా మటుకు నేను భగవంతుడి పాదాలు తప్ప నేను మరో

మొగలి పొదలు

కాళ్ళని అంటుకోను. అలా అంటుకోవటం నాకు పరమ అసహ్యం. విశ్వరూపుడి పాదాలు తాకితే చాలు. ఆ పాదాల క్రింద మలినం అయిన అనేకమంది ధూళి మసనెత్తిన వుంటుంది. మా మామ ఆ మనిషిలో యేముంది', అని ఆగి, 'నా మాట వింటున్నారా?' అన్నాడు. 'ఆఁ ఆఁ, వింటూనే వున్నాను', రాజేశ్వరి 'వూఁ' కొడుతూనే వుంది. అర్ధరాత్రి వరకూ మాటల్లోపడ్డ యిద్దరూ శిరోమూలా వాలిపోయారు నిద్రాదేవి కౌగిట్లోకి.

* * *

రోజులు గడిచేసరికి శ్రీనివాస్‌కి రాజేశ్వరి లేనిదే క్షణం జరగదేమో అనిపించింది. శ్రీనివాస్ ప్రయత్నం చేయనూలేదు. రాజేశ్వరికి వుద్యోగం రానూలేదు.

'చూడండి రాజేశ్వరీ మీరు వుద్యోగం దొరికాక వెళ్ళిపోతే నాకు కావలసినవి యెవరు చూస్తారు?'

'అందుకే కద వుద్యోగం పేరే యెత్తడం లేదు. మాటల్తో కోటలు కూరిస్తున్నారు. నాకింక వుద్యోగం యీ జన్మకి రాదు. నేను యిలాగే నాలుగు గోడలమధ్య...

'యిరుక్కుపోతూంటే నేను చేతిని అందించి రావోయ్ రాజేశ్వరీ వుద్యోగం వీధిలోకి వచ్చేసింది. అని లాక్కుపోతాను'

రాజేశ్వరి కోపం యెగిరిపోతుంది క్షణంలో. యిలా మాటల ముత్యాలతో, నవ్వుల గలగలలో విడిపోతుంది. యింక వేరే ఆలోచనలే వుండవు యిద్దరికీ.

* * *

ఆనాడు ... సుభద్ర వెనక్కి తిరిగి చూసింది మాధవరావు అంత క్రితమె వచ్చేసి సుభద్ర వీపుకి చాలా దగ్గరగా నిలబడ్డాడు. అటు తిరిగింది సుభద్ర. నిశ్చేష్టురాలైపోయి అతని శరీరంలోంచి వచ్చే వేడి వూర్పుకి సుభద్ర మొహం యెర్రబడిపోయింది.

'యెందుకు వచ్చావు యిక్కడికి?' కఠినంగా అంది.

'అర్థంలేని ప్రశ్న'

సుభద్రకి అయోమయంగా వుంది. అంతా. 'అసలు యిప్పుడు నాయింట్లో ఆయన లేకుండా యెవరు రమ్మన్నారు నిన్ను. ముందు వెళ్ళు బయటికి. నీకెంత ధైర్యం? దౌర్భాగ్యుడా నా చేతులు పట్టుకునేందుకు నీ కెవడిచ్చాడు అధికారం?'

'చెప్పనా?', మాధవరావు గొంతు తమాషాగా పలికింది.


'వొద్దు నాకేమీ చెప్పద్దు. నువ్వు ముందు బయటికివెళ్ళు. నువ్వు యెవరో తెలీదు నాకు. నిన్ను రమ్మనలేదు. ఆయన లేకుండా...

'అహహహ్హా. ఆయన ఎవడు? వాడా? ఆ భూలా నీకు ఆయన. నీపేరు సుభద్ర కదూ. అవును సుభద్రే వాడు రాత్రి పేకాటలో బాకీపడ్డాడు. వందరూపాయలకి అమ్మేశాడు నిన్ను'

'నన్ను...నేను వస్తువునా అమ్మడానికీ, కొనుక్కోడానికీ,' మాధవరావు తగ్గి శాంతంగా అన్నాడు: 'నిన్నుచూస్తే అమాయకురాలిలా కనిపిస్తున్నావు. యిది ప్రపంచం. ప్రతిది అమ్మేందుకూ, కొనేందుకూ వుపయోగపడే వస్తువులే చలామణీ అవుతూంటాయి. పశువులో, పక్షులో, జంతువులో అయితే వాటిని ఒకసారి కొనడం తరువాత తినేయడం జరుగుతూంటుంది. మనుష్యులు అయితే...

'అయితే అందరు మనుష్యుల్ని అమ్ముతారా?'

'కుర్రాళ్ళైతే పెంచడానికో, పనికో అమ్ముతారు. యింక నీలాంటి ఆడదాన్ని



నాలాంటి వాళ్ళని ఉపయోగించుకోరేమో.'

'మాధవరావుగారూ !'

'నీకింకా ప్రపంచం పూర్తిగా తెలియదు. నేను చెప్పేది విని అర్థం చేసుకో. నువ్వు నాకొక్కడికే అమ్ముడైపోయావు. నా దగ్గిర కాసు లేని రోజున నిన్ను అప్పుని సరిగా మరొకళ్ళకి అమ్మేయాలి.'

'నేను మంచికుటుంబంలో పుట్టాను. ఆర్థిక చిక్కులవల్ల చదువు — పరిష్కారం కోసం ఒక వృద్ధుడిని చేసుకున్నాను. జగదీశ్ నన్ను అందని లోకాలకి తీసుకు వెళ్ళి ఆశలు పెంచి నన్ను నిలువునా కూల్చేసి యిలా యింత దారుణంగా అన్యాయం చేస్తాడనుకోలేదు. అతను యేడీ?'

'లేడు. వెళ్ళిపోయాడు. యింకా చాలా మందికి దాకీ పడ్డాడు. వాళ్ళ తల్లివారిలే బ్రతకనీయరు అతన్ని'

సుభద్రకి యేడుపురావడంలేదు. 'మీలాకూ నావంటి వాళ్ళెళ్ళ వుంటారు. నా మొహం చూసి చెప్పండి. మీవాళ్ళెలు వొక్కరూ గుర్తుకు రావడంలేదా'

'లేదు సుభద్రా. అవన్నీ ఆలోచించేందుకు మాకు టైము వుండదు. ఆమొహాల్ని నెమరువేసుకుంటూ కాలయాపన చేసేందుకూ, ఆలోచించేందుకూ టైము వుండదు మాకు. దానివల్ల లాభంలేదు. నిన్ను వంద రూపాయలకి కొనుక్కున్నాను అంటే గిరాకీ వస్తే మంచి బేరానికి అమ్మేస్తాము.'

'మీ కాళ్ళు పుచ్చుకుని వేడుకుంటాను. నన్ను రాజమండ్రి తీసుకువెళ్ళండి. అక్కడ మా శ్రీనివాస్ వున్నాడు అతనిచేత మీకు కావలసిన డబ్బు యిప్పిస్తాను. మీలో మంచితనం లేదని అనుకోను. మొదట తొందరపడ్డా మీలో యేదో దయాగుణం వుంది. అందుకే నాకు విడమరచి యిన్ని చెప్పారు.

మాధవరావు క్షణం ఆలోచించి అన్నాడు! 'నిన్ను చూస్తే నాకు జాలి వేస్తోంది' కాని నేను మాత్రం యేంచేయను? నా భార్య లోగిస్తుంది. దాన్ని నేను యేలుకోలేను. నిన్ను పెళ్ళిచేసుకుని నాతోనే వుంచుకునే ఔదార్యం నాకు లేదు. యేం చేసినా మగవాడికి లోకం ఆమోదముద్ర వుంటుంది. నువ్వు అలాకాదు ఒకటికి రెండుపొర్లు చేతులు మారావు. నీలో ఏమాత్రమో కౌశల్యం వుందని నా అంతరాత్మకి నువ్వు పెట్టే బెంగుదాం అనుకున్నా యిప్పుడు నువ్వు మామూలు మనిషివి కావు. నువ్వు

పొంగలి కొదలం

[illegible] [illegible]
[illegible]!

సుభద్ర ఏడుస్తూ అంది: 'ఇన్నాళ్ళ ఇలా తెలుసుకోలేకపోయారా? మాధవరావుగారూ! మీలాగా చదువుకుని వుండాలి. నేను చదువుకోలేదు. అందుకే కల్లబొల్లి కబుర్లకి లొంగిపోయాను, నా అన్నగారిని నా గురించి. నన్ను మీరు రక్షించకపోతే కొండమీంచి పడిపోతాను అంటూ [illegible] [illegible]. మీలా [illegible] మంచి— [illegible].

'నన్ను నమ్మండి. నాకు జగదీశ్ తప్ప ఎవరూ తెలీదు. నా అసలు యిటువంటి కులవృత్తి కాదు. నన్ను కాపాడండి. మీ ఋణం పడి వుంటాను. మీరు ఈ ఉపకారం చేయకుండా మరికొంతమంది చేతుల్లో నా బ్రతుకు నలుగురు తొక్కిన విస్తరిలా ఎండకు ఎండి వానకు తడిసి గాలికి కొట్టుకుపోతూ ఆ నడివీధిలో కుక్కలు చింపేసినట్లు చేయకండి'

'శ్రీనివాస్ ఎక్కడ వుంటాడు'. మాధవరావు అడిగాడు.

'నన్ను అతనిదగ్గరకి తీసుకువెడతారా?' ఆశగా అడిగింది.

'కాను నిన్ను అతనికి అమ్మేస్తాను. నీవరికో అమ్మేబదులు నీకోరిక ప్రకారమే చేస్తాను కానీ వొక్క షరతు.'

'యేమిటది', సుభద్ర భయంగానే అడిగింది.

'నన్ను నేను అంతవరకూ [illegible]' శ్రీనివాస్ నన్ను కొనుక్కోలేని స్థితిలో వాళ్ళని చేసుకుంటాను'

'శ్రీనివాస్!' సుభద్ర మనసులో రెండు చేతులూ జోడించింది భగవంతుడికి. 'నా కోసం శ్రీనివాస్ కాచుకుని వుండిపోవాలి. నువ్వు ఆపదమొక్కుల వాడివి అంటారు, నన్ను రక్షించు స్వామీ. తెలియకచేసిన నేను యిలా అన్యాయం అయిపోతుంటే...'

'కూర్చోండి సుభద్రా.'

సుభద్ర అనుక్షణం దేవుడిని ధ్యానిస్తూనే వుంది.

రైలు చక్రాల రొదలో, గుండెల్లో గుబులుతో, కొండంత బరువుతో, తలకు మించిన ఆలోచనలతో అడుగుతీసి అడుగు వేయలేని స్థితిలో సుభద్ర కదిలింది. హైదరాబాదుకి, సుభద్రకీ అక్షణంతోనే బంధం తీరిందని పదేపదే కేకలువేస్తోంది రైలు. మాధవరావు రాజకీయాల గురించి, సినిమాల గురించి వొక్కొక్కటే చెబుతూంటే అనాసక్తిగా వింటోంది.

సన్నగా పొడుగ్గా ఆకర్షణీయం గావున్న మాధవరావుని ఒకసారిచూస్తే తిరిగి చూడకుండా వుండరు. అతని గొంతులో గులకరాళ్ళధ్వని, కీకారణ్యంలో పక్షులుచేసే వొకానొక అందమైన రొద, సెలయేళ్ళ [illegible]; అలా మార్చి మార్చి వినిపిస్తున్నాయి. గ్లాస్కో లాల్చీ వేసుకుని పైజామాలో [illegible] [illegible] పుట్టినవాడులా కనిపిస్తున్నాడు. సుభద్ర కను రెప్పలు మూతలు వేయడం మానేశాయి. 'ఇటువంటి అన్నయ్య ఒక్కడువుంటే. నేను యీస్థితిలో వుండేదాన్ని? భగవంతుడు దయామయుడు. అందుకే యితనిలో ప్రవేశించి నన్ను అందుకుందుకు పోతున్నాడు.'

కాచిగూడ [illegible] చేరేసరికి [illegible] గంటలు సరిపోయింది. [illegible], [illegible] మిత్రా గారింటికి తిప్పిరిగేసినా ఎవరూ చెప్పలేకపోయారు శ్రీనివాస్ ఆచూకీ.

సుభద్ర స్వరంలో [illegible] కూర్చుని యేడుస్తూంటే పోయింది. ఎక్కడో అతని యిలా నీరుపోసిపెంచి దాన్ని వ్రేళ్ళల్లోంచి హృదయంలోకి పీకించేసి పటిష్ఠం చేసింది. ఆ అరటి మొక్కటి వ్రేళ్ళతోసహా పైకి వచ్చేసి నేలమట్టం అయిపోయాయి. నిస్సహాయురాలైపోయింది యిప్పుడు.

'ఊరంతా వెతికాను. అతని గురించి ఎవరూ యేమీ చెప్పలేదు. మనం హోటల్‌కి వెళ్ళిపోదాం. ఈ రాత్రి, ఈ నిశిరాత్రిలో నాకు అసలు యిటువంటి స్థలాల్లో నిద్రపట్టదు.'

సుభద్ర వూపిరి బిగపట్టింది హోటల్‌లో ఒంటరిగా వొక పురుషుడి సమక్షంలో తనను తాను రక్షించుకోవడం అనేది కలలో మాట. భగవంతుడు ఎందుకు యిలా చేశాడు? స్త్రీ తప్పటడుగు వేస్తే ఫలితం అడుగడుగునా యిలా అనుభవించవలసిందేనా? భగవంతుడా నిద్రపోతున్నావు నువ్వు?'

సుభద్ర ఏడ్చేసింది. మాధవరావు వులిక్కిపడ్డాడు. 'యేమైంది? ఏం జరిగింది సుభద్రా! మానవత్వం వున్న మాధవరావు ఆప్యాయంగా అడుగుతూంటే సుభద్ర సర్వం మరచిపోయి అతన్ని కౌగలించుకుని బావురుమంది. అతను అయోమయంగా చూస్తుండిపోయాడు.

'అన్నయ్యా, సుభద్ర విస్ఫోటంగా అంది: 'నన్ను హాస్పిటల్లో చేర్పించావా అన్నయ్యా', మాధవరావు హృదయగత స్థితి వర్ణించని రకంగా మారిపోతోంది. 'అన్నయ్యా! అతని చెవుల్లో ఆ పదాలు

గోడ తవ్వాలా
గుడి సన్నాసి!

జపమాలకు మళ్లీ చుట్టూ తిరుగుతున్నాయి గుండ్రంగా. అంతకంతకు సుభద్రకి నొప్పులు అధికం అవుతున్నాయి. 'అన్నయ్యా! యెంత మంచివాడివి నువ్వు. నేను నీకు యేమౌతానో భగవంతుడిలా చెప్పాడేమో', బాధలో సుభద్ర నువ్వు. నువ్వు అంటూ అతన్ని తోడబుట్టినవాడే అనుకుంటోంది. మాధవరావు కంటి కనుగొలుకుల్లో నీటిబొట్లు మిలమిల మెరుస్తూ చటుక్కున బుగ్గమీద పడింది. అదృష్టమో, దురదృష్టమో సుభద్రకి యిప్పుడు ఏడవలేదు.

'నన్ను క్షమించు సుభద్రా!' అతను మనసులోనే అనుకున్నాడు. దగ్గరలో వున్న గవర్నమెంటు హాస్పటల్లో చేరుస్తూంటే అంది సుభద్ర: మళ్లీ రావా అన్నయ్యా'

మాధవరావు మాట్లాడలేదు.

'కష్టంలో తోడబుట్టినవాడిలా యింత దూరం వచ్చావు. నాకు పురుడు రానీ అన్నయ్యా. నీకు యెలా తెలుపుకోను కృతజ్ఞత' మాధవరావు అచేతనంగా వుండిపోయాడు. యేవిటో ఋణానుబంధాలు. 'సాయంత్రం వస్తాను. ఆ తరువాత నీకు కనిపించను. నీకు తెలీదు నా సంగతి. వస్తాను మరి' అతను గిరుక్కున తిరిగి వెళ్లిపోతూంటే ఆ పొడుగాటి విగ్రహానికి నమస్కారం చేసింది వెనుకనుంచి సుభద్ర.

మర్నాడు నీరెండ మొహంమీద పడుతూంటే చెదిరిపోయిన క్రాపుతో రైలు ప్రయాణానికి మాసిన గుడ్డలతో హాస్పటల్లో జనరల్ వార్డులో అడుగుపెట్టి తనకోసం కళ్లల్లో వొత్తులు వేసుకుని చూస్తున్న సుభద్రకి దగ్గరగావచ్చి మాధవరావు ఆ తలమీద చేయివేశాడు: 'వచ్చాను సుభద్రా. ఈ రాత్రి వెళ్లిపోతున్నాను నేను'

'మరి నేను ?'

'నేనేం చేయగలను. నాకు తల్లితండ్రులు వున్నారు. పెళ్లీడు చెల్లెళ్లు వున్నారు. నా జీతం జీవితం అంత అయితే నావెంట నా చెల్లెళ్లలో నువ్వూ ఒకదానివి అని తీసుకువెళ్లే వాడిని. కానీ గొర్రెతోక లాంటి ఆ డబ్బుతో నేను పోషించలేను. రోగిష్టిభార్య ... చుట్టూ అప్పులూ మనశ్శాంతికోసం అప్పుడప్పుడు తాగడం శరీ

ఆంధ్రసచిత్రవారపత్రిక

1968 దీపావళి కథల పోటీ

ఎప్పటివలెనే ఈ సంవత్సరం కూడా 'ఆంధ్రసచిత్ర వారపత్రిక దీపావళి కథల పోటీ' నిర్వహించబోతున్నదని తెలపటానికి సంతోషిస్తున్నాము. రచయితలందరూ ఎప్పటివలెనే మాతో సహకరించి ఈ పోటీని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాము.

మొదటి బహుమతి రు. 2100

రెండవ బహుమతి రు. 1500

మూడవ బహుమతి రు. 500

నిబంధనలు

1 కథలు స్వంత రచనలై ఉండాలి. ప్రతి కథతోనూ రచయిత అది తన స్వంత రచనే నని, దేనికీ అనువాదంకానీ, అనుసరణకానీ కాదని హామీరాసి పంపాలి. ఈ హామీలు వేరే కాగితం మీద కాకుండా కథ వ్రాతప్రతి మీదనే రాసి ఉండాలి.

2. కథలు తెలుగువారి జీవితానికి సంబంధించి ఉండాలి.

3. వ్రాతప్రతి మీద "దీపావళి కథలపోటీకి" అని స్పష్టంగా రాయాలి. కాగితానికి ఒక వైపు మాత్రమే సిరాతో రాయాలి. రచయితపేరు, పూర్తి చిరునామా కూడా వ్రాతప్రతి మీద స్పష్టంగా రాయాలి. <u>రచనలు 12 అరఠావు (ఎక్సర్సైజు నోట్‌బుక్ పేజీకి రెండు పేజీలు) పేజీలకు మించరాదు</u>

4. కవరుమీద "దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి. పోటీకి రచనలు 'సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్, మద్రాసు—1'కి పంపాలి

5. పోటీ గడువు తేదీ 14—8—68. ఆ తర్వాత మా కార్యాలయానికి చేరిన కథలని మామూలుగా ప్రచురణకి పరిశీలిస్తాము.

6. పోటీలో బహుమతి పొందిన కథలని 'దీపావళి ప్రత్యేక సంచికగా' వెలువడే 25—10—68 తేదీ గల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురిస్తాము.

7. పోటీ తుది నిర్ణయం ఆంధ్రసచిత్ర వారపత్రిక సంపాదకునిదే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరపడానికి వీలులేదు.

8. వ్రాతప్రతులని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపడానికి సాధ్యం కాదు. పోటీలో పాల్గొనేవారు తమ రచనతో తపాలా బిళ్లలు అతికించిన స్వంత చిరునామాగల కవర్లు పంప నవసరం లేదు.

9. పోటీలో బహుమతి పొందక మామూలుగా ప్రచురణకి స్వీకరించిన కథల రచయితలకి ఆ విషయం ప్రచురించే ముందు తెలుపుతాము.

తానికి కావలసిన సుఖం కోసం బజారులో గజాపలు తొక్కటం, తబ్బుకోవటం, పేకాడటం యిలా చుట్టూ కైవారంలాంటి వ్యసనాలతో కావలసినన్ని రోగాలతో బ్రతుకుతున్నాడమ్మా నీ అన్నయ్య. నేను నిన్ను తీసుకుని ఎక్కడికి వెళ్ళగలను ? ఎలా పోషించగలను ?

'నా వలనో ఒకటే ఆడపిల్ల ఆశ్రయం చూసుకుని అడుగువేయాలి. నా ఆశ్రయం అంత బాగుండదు. ఆ కటిక దరిద్రాన్ని, ఆ శిథిల గృహాన్ని జీర్ణించిన ప్రేగులతో వున్న ఆ మనుషులమధ్య నువ్వు బ్రతకలేవు

మొగలి పొదలు

నన్ను క్షమించు'

'పాప ముద్దుగా వుంది'

సుభద్ర వెక్కి వెక్కి యేడుస్తోంది

'ఏం చేయను ? దౌర్భాగ్యుడిని నేను. తల్లి వారికే నేను మాట చెల్లించకపోతే పహిల్వాన్ నా మెడమీద తల వుంచడు. నేను వెళ్ళిపోవాలి. యిది కోడలికి వుంచు' రెండు పదులు పసిపిల్లచేతుల్లో పెడుతూంటే సుభద్ర భోరున యేడుస్తూ 'హద్దు మాధవీ. మావయ్యకి యిచ్చేయి' అంది.

మాధవరావు తప్పరిల్లకముందే ఫకీర గేటుదగ్గర నిల్చుని 'అదేనా' అంటున్నాడు. మాధవరావు మనసులోనే క్షమార్పణలు కోరుకుంటున్నాడు అనవ ద్దుజెప్పోయి. పాప కేరుమంటోంది సుభద్ర జీవితంలో మాధవరావు దైవంలా ఆదుకుని అంతలోనే అదృశ్యం అయిపోయాడు. హాస్పిటల్ ఆవరణలో విద్యావంతుల మధ్య తనెందుకు బ్రతకలేదు. పోనీ యీ హాస్పిటల్లోనే యేదైనా కూలిపనిచేసి...' ఈ ఆలోచన సుభద్రకి గర్వంగానే అనిపించింది.

'సిస్టర్'

'యేంకావాలి' చాలా కఠినంగా అంది.

తెల్లబట్టల్లో శాంతిన్యాస్ని మురుగుపడగ నూ యెంత చక్కగా నటిస్తారు పరిపూర్ణ శాంతమూర్తుల్లా.

'యిక్కడ'

'యేవిటిక్కడ?'

సుభద్ర బెదిరిపోయింది ఆ అదలింపుకి. 'యేవీలేదు' అనేసింది

ఒంటరిగా ప్రయాణం చేస్తున్న బాటసారికి దారి కనిపించకపోతే యెలాగో కటిక చీకట్లు ఆవరించినట్లుగా గజగజలాడిపోయింది సుభద్ర. తలమునకలయ్యే ఆలోచనలకి నిబ్బరరాలైపోయింది. పొత్తిళ్ళల్లో పాప నవ్వుతూంటే సుభద్ర యేడుస్తోంది. పాపకేం తెలుసు తన తల్లి యేడుపుకి కారణం తనే అని. అందరిలా తనూ పుట్టిందనీ, అందరిలాగే బ్రతుకుతానని అనుకుంటోందేమో మరి?

పాప నవ్వే వేళకుంటే జగదీశ్ గుర్తుకు వచ్చాడు.

'మీరు నన్నెందుకిలా చేశారు? పాప చూడండి మీ అందచందాలు పుణికి పుచ్చుకు పుట్టింది', సుభద్ర అంతర్వాహిని కొట్టాడుతోంది.

(ఇంకావుంది)

బొంబే డైయింగ్‌వారు ప్రవేశపెడుతున్నారు—

KAPITAN
GOLD STAR
BY BOMBAY DYEING

కపితాన్

అద్భుతమైన
పనితనముగల
చొక్కా!

[illegible] మీ కోసం "కపితాన్"ను సృష్టించారు.

- రంగావిక వదలని కాంక్ [illegible]
- కాలరు ముందు ముడుతపడి పైకి రాకుండా ఉండుటకు తగినంత పొడవైన చొక్కా క్రింది భాగము
- శరీరము వద్ద అనుకూలంగా వుండే 'టేపర్-ఫినిష్'
- సరిగా ఫిట్ అయ్యే భుజాలు, చేతులు
- పట్టుగాను, నిలువుగాను, దగ్గర దగ్గరగా కుట్టబడ్డ జాయింట్లు
- బలంగా కుట్టబడ్డ 'క్రాప్ స్టిచ్' గుండీలు

గోల్డ్ స్టార్
"టెరీన్"/కాటన్

సిల్వర్ స్టార్
మెర్సరైజ్డ్, లాంగ్-స్టేపుల్ కాటన్

బ్రాంజ్ స్టార్
100% కాటన్
([illegible])

కపితాన్ ధరించిన వ్యక్తి ఏ సమయము నందైనా ప్రత్యేకమైన దర్జాతో కనిపిస్తాడు!

బొంబే డైయింగ్

ఎమ్. ఎ. ఆర్. బి. ఎల్, ఉరవకొండ

రాగద్వేషాలకు మూలమేమిటి?

అహం

ఎస్. ఎ. ఎమ్, కావలి

మనుష్యులలో మానవత్వం నశించి పశుత్వం ఏర్పడినప్పుడు మన బాధ్యత ఏమిటి?

కనీసం ఆ పశువుల మధ్య మనిషిగా నిలబడాలని ప్రయత్నించడం.

జి. ఎల్, గున్నారం

అక్కయ్యా, ఇవాళ రేపటివాళ్ళు అమాయకులుగా ఉంటే ఎక్కువ ఇబ్బందులు వచ్చేలా ఉంది.

ఈరోజుల్లో అమాయకులుండరు సోదరీ—తెలివయిన వాళ్ళు, చేతకానివాళ్ళు మాత్రమే ఉంటున్నారు.

వి. ఎమ్. ఎల్, ఆర్కాటు

మీరాక్కో లక్షరూపాయిలు వస్తే...

'రి రా మోకాలడ్డను లక్ష్మిగారూ!

ఎ. ఆర్.; పి. కె. ఆర్, గద్వాల

చిన్నప్పటినుండి 'మామా మామా' అనే అక్కకూతురు భార్య అయితే భర్తను ఏమని పిలుస్తుంది?

మామయ్యా. అని.

మీరూ మీ శ్రీవారూ అన్యోన్యంగా ఉంటారా? లేక...

అయ్యో ఖర్మా! అడపా దడపా డ్యూయెట్లు కూడా పాడుదామంటాను. కాని శ్రీవారు ఒప్పుకోరు.....ఏ సాత్తనూరులోనో బృందావన్ తోటలోనో అయితేనే అంటారు!

కె. ఎస్. ఆర్, కందులవారిపల్లె

స్త్రీజన్మ మహాపాతకమంటారు ఎలా?

ఈరోజుల్లో అలా ఎవరూ అనగా వినలేదు బ్రదర్.

జె. ఎల్, వనపర్తి

నాకు నిరంతరం మా అమ్మగారి సేవ చేయాలని ఉంది.

చేయించుకోవాలని అమ్మకి ఉండదు కుమారి.

కె. ఆర్. కె. ఎస్, అవనిగడ్డ

అన్నిరంగాలలోనూ ప్రావీణ్యం ఉంది. కాని నిత్యజీవితంలో తృప్తి కలగడం లేదు. ఏం చేయమంటారు?

ఇంట గెలిచి రచ్చ గెలువన్న సామెతని తలకిందులుగా ప్రారంభించారు. నిత్యజీవితం తృప్తిగా గడవక పోవడానికి కారణాలు వెతకండి. నివారణోపాయాలు ఆలోచించండి. అన్ని రంగాలలో ప్రావీణ్యం కంటే నిత్య జీవనరంగం మీద నేర్పుగా నెట్టుకు రావడం అన్న ప్రావీణ్యం సంపాదించండి.



ఎమ్. ఆర్. ఎమ్మ్, మద్రాసు

ప్రేమించిన యువకుని పెళ్ళిచేసుకోలేకపోవడం కూడా స్త్రీలు ఆత్మహత్య చేసుకోడానికి కారణం అని మీకు తెలియదా?

తెలియకేం. కాని చాలా తక్కువశాతమే లెక్కల్లో తేలింది.

ఎంతయినా కర్చుపెట్టి మీ పేనాను వాడిగా చేసుకోవాలని ఆశ. నెరవేరదా?

ఎందుకు నెరవేరదూ; ఈ మధ్య ఓ చూడ వచ్చిన సంఘసేవిక నిక్షేపంలా పట్టుకెళ్ళింది—బల్లమీద పెన్ను! ...చెప్పి పట్టుకెడితే వెతుక్కోము. అంతే.

కె. కె. డి, పెద్దాపురం

కొందరిచ్చిన బహుమతులు కూడా భారంగా ఉంటాయెందుచేత?

అక్షరాలా అలా భారమైన బహుమతిని ప్రసాదించిందట ఒకరష్యను రాణి (1778) ఒక పండితునికి ఉదార బుద్ధితో ఘనంగా సన్మానం చేసింది, తనను పొగుడుతూ అతగాడు రచించిన గేయం విన్నాక. ఇచ్చిన బహుమతి రెండువేల రూబుల్సు. ఈ బహుమతి రెండు బళ్ళ మీద కవిగారింటికి చేరవేశారట. బహుమానం అంతా రాగి నాణాలుగా ఇచ్చిందట.....ఆ బహుమతిబరువు రెండుటన్నులు)! చూశావా? అలాంటిదేదో జరిగిఉంటుందిమీకూను—అవునా?!

ఎ. ఎస్. ఎమ్, రాజమండ్రి

...ఈ విషయంనుంచి ఎలా తప్పించుకునేది? ఎలా ప్రవర్తించాలి—మా అక్కకు ఏదైనా సలహా వ్రాయండి.

నీ సుదీర్ఘమైన లేఖ చదివాను సోదరీ, ఇటువంటి వాస్తవిక విషయాలు మనం వ్రాస్తే అవి కట్టు కథలలాగా ధ్వనిస్తాయి. కాని ఎంతటి నిజాలో ఆ అనుభవించే వనితలకి తప్పించి భగవంతుడికి కూడా అర్థం కావు. ఆ చదువుకున్న మూర్ఖుడు తిరిగి వచ్చేదాకా ఓర్పుగా కాలం నెట్టుకు రావడం మినహా మీ అక్క చేయ కలిగిందేముంటుంది?

ఆర్. కె. డి, హైదరాబాదు

సూటిగా పోయేవాడికి అన్నీ అడ్డంకులే. వక్రమార్గంలో నడవడం చేతకాడం లేదు. ఏం చేదామంటావ్?

గుడ్డివాడి చేతికర్రగా మారితే—ఎలా వుంటుందంటావ్?

కె. కె. ఎస్. పి, బలంగీర్

నాకొక మిత్రుడున్నాడు. ఎవరితోనైనా మాట్లాడుతున్నప్పుడు ఏదైనా విషయంలో సామెత చెపుతే సామెత చెప్పకూడదని అంటాడు కారణం ఏమిటండీ?

వారికి లేని మాటనేర్పు ఎదుటివారికుంటే కొందరలా సలహాలు పారేస్తూ ఉంటారు. సభ్యతకు అతీతం గాని సామెతలను నిరభ్యంతరంగా సంభాషణలలో వాడొచ్చు బ్రదర్, ఏం తప్పులేదు.

యస్. బి. ఎమ్. కె, అనంతపురం

ఈ కాలంలో నిజాయితీ కలవాడు పైకి రావాలంటే చాలా కష్టం. మోసం చేస్తేనే నాలుగు డబ్బులు పోగుచేస్తామనే ధోరణికి దిగారు అంతా కాలం ఇప్పుడే ఇంత మీరి పోయింది. మునుముందు ఎలా ఉంటుందో మరి...

ఏం ఫరవాలేదు. మాతాతతో వాళ్ళ తాత, వాళ్ళతాతతో వాళ్ళతాత, వాళ్ళతాతతో.. అలా అంటూనేవచ్చారు.

జి. ఎస్, బరంపురం

అమ్మాయి అత్తవారింటికి వెడితే తన ఇంటిపేరు మార్చుకుంటుంది. మరి అబ్బాయి అత్తవారింటికి ఇల్లరికం వచ్చినప్పుడు తన యింటిపేరు మార్చుకోవాలా?

"ఇల్లరికపు అల్లుడు" ఇంటిపేరు మార్చుకోనక్కరలేదు. అతని హోదామార్పులోనే ఆ మార్పు తెలిసి పోతుంది చెల్లెలా!

ఎస్. బి. ఎమ్, అనంతపురం

తెల్లనివన్నీ పాలు నల్లనివన్నియు నీళ్ళు అనుకునేవారి బ్రతుకు ఎలా ఉంటుందక్కయ్యా.

ఎలా ఉండడం ఏమిటి చెల్లెలా—"తెల్లనివన్నీ నీళ్ళ నల్లనివన్నీ పాలు" అని ఎవరేనా చెప్తే నమ్మేవాళ్ళలాగే ఉంటుంది. !

ఎ. టి. ఎస్. ఆర్, వేపులబైలు

అసంతృప్తిని జయించడం ఎలాగ?

మనసు గుర్రపు సంకెళ్ళు బిగించాలి

అసలు అసంతృప్తి ఎందుకు కలుగుతుంది?

మనసుని నేల విడిచిన సాము చేయనిస్తేను. ●

తెలుగులిపిలో మార్పులు

తెలుగు లిపిలో మార్పులు తీసుకురావాలని అనేకులు రకరకాల ప్రయత్నాలు చేశారు. చేస్తున్నారు. లిపి మారుస్తే మన సంస్కృతే పోతుందని కొందరి గట్టినమ్మకం. అచ్చు యంత్రాలు రాక పూర్వం తెలుగు లిపి ప్రతి శతాబ్దంలోనూ ఒక్కొక్క చోట ఒక్కొక్క విధంగా మార్పులు చెందుతూనే ఉంది. శాసనాలలో కనబడే తెలుగు లిపి ఓ పట్టాన అర్థం కాకపోవడానికి కారణం ఇదే.

దొరతనం వారికి సరికొత్త ఆలోచన ఒకటి తట్టింది ఇటీవల. దేశంలో ఉన్న రకరకాల లిపులన్నీ తీసేసి, వాటి స్థానంలో హిందీ లిపి (అట్లా అంటే బాగుండదేమోనని నాగరి లిపి అంటున్నారు) ప్రవేశపెడితే, ఒకరి భాష మరొకరు నేర్చుకోవడం సులభమై పోతుందనీ, తద్వారా దేశసమైక్యత చిటికెలో మీద పెంపొంది పోతుందనీ నాయకుల ఆలోచన. లిపి ఒక్కటైనంతమాత్రాన ఐకమత్యం సిద్ధించేటట్లైతే యూరప్‌లోని భాషలన్నిటికీ రోమన్ లిపి ఒక్కటే కదా, మరి ఆయా దేశాల మధ్య ఏపాటి ఐక్యత వర్ధిల్లుతుందో మనకి తెలియదూ? కన్నడ లిపీ మన లిపీ ఇంచుమించు ఒకటే కదా అని ఎంతమంది తెలుగువాళ్ళు కన్నడం నేర్చుకుంటున్నారూ? ఏదైనా కొత్త భాష నేర్చుకోవడానికి అవసరమయ్యే శ్రమ ఏపాటి? సముద్రంలో నీటి చుక్క కాదూ? కనుక, లిపిని మార్చుకోవడం అంటూ తలపెడితే అది మనకు ఇప్పుడున్న లిపి కన్నా ఎన్నో రెట్లు లాభసాటి అయితే తప్ప ఏదో కొద్దిమంది అమాత్యశేఖరులను మెప్పించడానికి లిపి మార్చుకోవడం జరుగదు. ప్రస్తుతం మనం వాడుకుంటున్న తెలుగు లిపి కన్న నాగర లిపిలో అధిక సౌకర్యాలు ఏవీ లేకపోగా కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. ఎ, ఒ, ళ, అనే అక్షరాలు నాగరి లిపిలో లేవు "ఞ" అనే అక్షరానికి "రవ" అనే రెండు అక్షరాల సమ్మేళనానికీ భేదం ఏమీ లేదు. అర్థాన్ని బట్టి పలానా అని ఊహించడమే తప్ప. ఇటువంటి హిందీ లిపిని తెచ్చి పెట్టుకోవడం నీ ఎడమ చెయ్యి తీసి నా పుర్ర చెయ్యి పెట్టు అన్నట్లుగా ఉంటుంది.

మనకున్న తెలుగు లిపి విశ్లేషణగా ఉండి కాలక్షేపం జరిగిపోతోంది కదా, దీనిని అసలు మార్చవలసిన అగత్యం ఏమిటీ? క్రిందటి శతాబ్దం వరకూ లిపి మార్పు అవసరం అని ఎవ్వరూ అనుకోలేదు. కాని ఈ ఆధునిక యాంత్రికయుగంలో తెలుగు లిపి ఒంటెద్దు బండిలా నడుస్తున్నదన్న సంగతి చాలామంది గుర్తించారు.

టైపు చేయడానికి మన లిపి చాలా ఇబ్బందిగా ఉంది. ఎవరికైనా టైపు చేయాలంటే తెలుగు టైపు నేర్చుకోవాలి. ఇంగ్లీషులో నిముషానికి వంద మాటల వరకూ టైపు కొట్టగలిగిన వాళ్ళుంటే తెలుగు టైపురైటరు మీద ద్విత్వాలు, కొమ్ములు, పైనా కింద ఒత్తులూ వగైరాలు కొట్టడానికి లోలు ముందు వెనుకలను ఊగిసలాడడంతోనే పుణ్యకాలం గడిచిపోతూ ఉంటుంది. ఈ విషయంలో రోమన్ లిపి కన్నా మన లిపి చాలా వెనుక బడి ఉంది అన్నమాటేగా.

రోమన్ లిపిలోని 26 అక్షరాలకూ మోర్స్ అనే మహాశయుడు చుక్కలు గీతలు ఉపయోగించి సంకేతాలు ఏర్పాటు చేసి టెలిగ్రాములు పంపడానికి సావకాశం ఏర్పరచాడు. మన లిపి ఈ విషయంలో ఎందుకు పనికి రాకుండా ఉంది. టెలిగ్రాం ఇవ్వాలంటే ఇంగ్లీషు అంటే ఎంత ఇష్టంలేని వాళ్ళైనా ఇంగ్లీషులో ఉపయోగించేదే కదా?

మోనోటైపు, లైనోటైపు వంటి అత్యాధునిక ప్రక్రియలతో రోమన్ లిపిలో అచ్చు అతివేగంగా, చవకగా చేయగలుగుతూ ఉంటే తెలుగు లిపికి ఆ సౌకర్యం లేకుండా ఉంది.

మిగిలిన ప్రపంచ భాషలతో సమానంగా తెలుగు భాష కూడా పురోగమించగలగాలంటే ఇప్పుడున్న లిపి వీలులేకుండా ఉంది. కేవలం చేతితో వ్రాయడానికి సంబంధించినంతవరకూ ఇప్పుడున్న లిపి మహరాజులా పనికి వస్తుంది సరేకాని, అతివేగంగా వార్తాప్రసార సాధనాలు పెంపొందిన ఈ ఆధునిక యుగంలో ఆ ప్రయోజనాలను అనుభవించనివ్వకుండా మన లిపి సైంధవుడిలా అడ్డుపడతోంది

ఇప్పుడున్న లిపిని మార్చదలుచుకుంటే గుర్తుంచుకోవలసిన ముఖ్యవిషయాలు కొన్ని ఉన్నాయి.

1. అక్షరాలు సాధ్యమైనంత తక్కువ సంఖ్యలో ఉండాలి. "అంధ్రభాషను వర్ణము లేబది యారు" అని వ్యాకరణ పుస్తకాల్లో చదువుకోవడమే గాని గుణింతాలూ, ద్విత్వాలూ, సంయుక్తాక్షరాలూ వగైరాలన్నీ కలుపుకుంటే కొన్ని వందలు అవుతాయి. తెలుగు లిపికైనా, నాగరి లిపికైనా ఇంతే.

2. ఒక్కొక్క శబ్దానికి ఒక్కొక్క ప్రత్యేకమైన, నిర్దిష్టమైన, అసందిగ్ధమైన గుర్తు ఉండాలి. ఈ విషయంలో తెలుగు లిపిలో చెప్పుకోదగ్గ ఇబ్బంది లేవిలేవు, ఇంగ్లీషులో ఉన్నట్లు.

3. టైపుకీ, టెలిగ్రఫీకి, లైనోటైపు మోనోటైపులకీ లిపి అనువుగా ఉండాలి. మన దేశభాషలు అన్నీ (ఒక్క తమిళం తప్ప) ఈ విషయాలలో విరక్తులు. ఈ సౌకర్యాలన్నీ రోమను లిపిలో ఉన్నాయి.


4. అక్షరాలు ఒకదాని తర్వాత మరొకటి వ్రాయాలేగాని అక్షరాలకు పైనా, కిందా గుర్తులుండకూడదు. ఇలా ఉంటే అచ్చుకీ, టైపుకీ ఇబ్బంది. తెలుగు లిపికీ, నాగర లిపికీ కూడా ఈ ఇబ్బందులున్నాయి.

5. వ్రాసేటప్పుడు మాట అంతా పూర్తి అయేవరకూ కలం పైకెత్తవలసిన అవసరం ఉండకూడదు వేగంగా వ్రాయడానికి ఇది ప్రతిబంధకం తెలుగు లిపిలో ప్రతి అక్షరానికీ కలం పైకెత్తవలసిందే. ఇంగ్లీషులో "ఐ" నెత్తి మీద చుక్క, "టి" నెత్తి మీద అడ్డ గీతలు ఈ దృష్ట్యా అభిలషణీయాలు కావు

6 అక్షరాలతో సారూప్యం అధికంగా ఉండకూడదు వేగంగా వ్రాయడంలో అస్వల్ప భేదాలు నప్పగిల్లి ఒక్కొక్కప్పుడు వ్రాసిన వాడికే అర్థం కాని స్థితి ఏర్పడుతుంది

7. అతి తరుచుగా వచ్చే ధ్వనికి అతిసులభమైన గుర్తు వాడాలి

8. ప్రతి అక్షరాన్ని దాని తరువాత వచ్చే అక్ష



[illegible] వారి [illegible] చేయాలి. ఇది [illegible] ప్రారంభించాలి [illegible].

లిపికి ఉండవలసిన ఈ [illegible] కొంతవరకు వాటినుండి మాకు ముఖ్యమైనవి. ఇప్పుడు [illegible] తెలుగు లిపికి [illegible] ఉన్నాయి.

సంయుక్తాక్షరాలు [illegible] ఇబ్బందిగానూ, ఎక్కువ స్థలం ఆక్రమిస్తూనూ ఉన్నదని ఇప్పుడు లిపిని కొద్దిగా మార్చాలని కొందరు సూచించారు. ఉదాహరణకు "ఆంధ్ర రాష్ట్రం" అనే దాన్ని "ఆంధ్‌రరాష్‌ట్‌రం" అని వ్రాయవచ్చునన్నారు. ఈ పద్ధతి వల్ల ఒత్తులు [illegible] ఇబ్బంది మాత్రమే తప్పు తుంది. అంతకన్న అధిక ప్రయోజనంలేదు.

రోమను లిపిలో [illegible] అన్నింటికీ అందులో తెలుగు భాషలోని ధ్వను లన్నింటికీ [illegible] లేకపోవడం వల్ల ఆ లిపి [illegible] [illegible] కావడంలేదు. [illegible] [illegible] రోమను లిపి [illegible]. [illegible] [illegible] [illegible]. ఇప్పుడు ఈ విషయమై [illegible] చాలా కాలంగా అప్పుడప్పుడూ ఆలోచిస్తూ ఉన్నాను. రోమను లిపిని అవసరమైనంతగా సంస్కరించి ఉపయోగించుకోవడం అనేకవిధాల ఉపయోగమని నాకు తోచింది. ఇంగ్లీషు టైపురైటరులో ఉన్న 26 అక్షరాలను మాత్రమే ఉపయోగిస్తూ తెలుగు లోని ప్రతి శబ్దానికీ ఒక్కొక్క ప్రత్యేకమైన, నిర్దిష్టమైన, అసందిగ్ధమైన గుర్తును సృష్టించడం సాధ్యమేనని చూపించడమే ఈ వ్యాసం యొక్క ముఖ్యోద్దేశం. నేను చెప్పబోయే పద్ధతి తెలుగు లిపి స్వరూపాన్ని పూర్తిగా మార్చి వేయ గలంతటి శక్తివంతమైనది అవుతుందనే భ్రమ నాకేమీ లేదు. నేను సూచించబోయే పద్ధతి టైపు చేయడానికీ, టెలిగ్రాములు పంపడానికీ, "ట్రాన్స్‌లిటరేషన్" చేయడానికీ ఉపయోగిస్తుం [illegible] సాధ్యాసాధ్యాలను [illegible] రాలు.

రోమన్ లిపిలోని 26 అక్షరాలూ [illegible], [illegible] [illegible] వేళలో [illegible], [illegible] [illegible] 20 వ శతాబ్దంలో అచ్చుకీ, టైపుకీ, టెలిగ్రాఫ్‌కీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] రోమన్ లిపిలో కూడా లోపాలు లేకపోలేదు. ఉదాహరణకు F, Q, W, X అనే నాలుగు అక్షరాలూ తీసివేసినా ఇబ్బంది ఏమీ ఉండదు. అవి [illegible] ధ్వనులను వేరే అక్షరాల కలయికతో సూచించవచ్చును. ఎలాగంటే F అనే ధ్వని ph అనే రెండు అక్షరాల వల్ల సిద్ధించటం లేదా? Q అనే ధ్వని ku లేదా KU అనే అక్షరాల కలయిక వల్లనూ, W అనే ధ్వని V అనే అక్షరంవల్లనూ, X అనే ధ్వని ks అనే అక్షరాల జంటవల్లనూ సాధించవచ్చును. తెలుగు భాషలో ఉన్న కొన్ని [illegible] రోమను లిపిలోని అక్షరాలు సూచించ [illegible]. [illegible] ధ్వనులను గుర్తించడానికి [illegible] [illegible] ఉంటున్న ఈ నాలుగు అక్షరాలను ఉపయోగించుకోవచ్చు కదా? ఇంగ్లీషు [illegible] అక్షరాలు ఈ కొత్త తెలుగు [illegible] [illegible] [illegible] ఇక్కడ వ్రాస్తున్నా.

a b c d e [f] g h i j
అ బ స డ ఎ [ఋ] గ హ ఇ జ

k l m n o p [q] r s t
క ల మ న ఒ ప [త] ర శ ట

u v [w] [x] y [z]
ఉ వ [ద] [చ] య [విసామిక]

తెలుగులిపిలో...

f అనే అక్షరాన్ని "ఋ"గానూ, q ను "త" గానూ, w ను "ద"గానూ, x ను "చ" గానూ ఉపయోగించుకోవచ్చు.

z అనే అక్షరానికి ధ్వని ఏమీలేదు. [illegible] లేనిది కనుక "విసామిక" అందాం మాట వరసకి. ఈ అక్షరానికి స్వయంగా శబ్దాన్ని నిర్దేశించే శక్తి లేకపోయినా కొన్ని ఇతర అక్షరాల ప్రక్కన చేరిస్తే కొత్త కొత్త ధ్వనులు వస్తాయి. [illegible] ఉపయోగాలు చాలా ఉన్నాయి. ఈ విసామికను ఉపయోగిస్తూ రోమను లిపిలో మామూలుగా సాధ్యంకాని తెలుగు ధ్వనులను ఎల్లా సాధించ వచ్చునో ఇక్కడ వివరిస్తాను.

[illegible] [illegible] ఉపయోగించదలచిన వారు ఇబ్బంది లేకుండా వాడుకోవచ్చు. ఙ, ఞ లకూ, [illegible], [illegible] లకూ భేదం ప్రస్తుతం వ్రాతలో గాని అచ్చులో గాని ఎవ్వరూ సూచించడంలేదు. విడివిడిగా వ్రాయక పోయినా అలవాటు వల్ల మనం తెలుసుకోగలుగు తున్నాం. ఈ లిపిలో కూడా అవసరం లేకుండా [illegible] ఈ సంజ్ఞ లేవాన్ని వదిలి వేయవచ్చు.

తెలుగులో లేని ఇతర భాషాధ్వనులను సూచించ వలసిన అవసరం వస్తే, దానికి ధ్వనికి దగ్గరగా ఉండే గుర్తుకి పక్కన విసామికను చేర్చవచ్చును.

ఉదాహరణకు : కాఫీ, ఫీజు, ఫేషను, ఫాయిదా వంటి విదేశ భాషా పదములలోని ఫ అనే ధ్వనికీ మనభాషలోని ఫలము, ఫక్కి, ఫణి, [illegible] వంటి పదములలోని ఫ అనే ధ్వనికీ భేదం ఉంది.

అ ఆ ఇ ఈ ఉ ఊ ౠ ౠ
a aa i ii u uu f ff

ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః
e ee ai o oo au a° a:

ఈ విధంగా తెలుగు భాషలోని ప్రతిశబ్దాన్ని అసందిగ్ధంగా వ్రాయవచ్చు. ౘ, ౙ అనే అక్షరాలకు మాత్రమే గుర్తులు ఇవ్వలేదు. వాటి ఉపయోగమున్నా [illegible] లేనట్లు, [illegible] [illegible] [illegible], [illegible] ఉపయోగం కూడా తక్కువే

[illegible] విచిత్రం ఏమీలేదు. తెలుగులో [illegible] [illegible], [illegible] [illegible] స్వయంగా [illegible] లేదు. వేరే అక్షరాల ప్రక్కన చేరిస్తేనే కదా వాటికి [illegible]?

వ్రాతలో సూచించకపోయినా [illegible] అర్థ [illegible] అవుతూనే ఉంది. అయినా ఈ భేదాన్ని ఈ కొత్త లిపిలో phza అని వ్రాయవచ్చు.

Phalamu — ఫలము
Phanzi — ఫణి
Phakki — ఫక్కి
Kaaphzii — కాఫీ
Phziijzu — ఫీజు
Phzeeshanu — ఫేషను

[illegible]

క ఖ గ ఘ ఙ
Ka Kha ga gha Kza

చ ౘ ఛ జ ౙ ఝ ఞ
xa xza xha ja jza jha yza

ట ఠ డ ఢ ణ
ta tha da dha nza

త థ ద ధ న
qa qha wa wha na

ప ఫ బ భ మ
pa pha ba bha ma

య ర ల వ శ ష స
ya ra la va sa sha ca

హ ళ క్ష జ్ఞ ఱ
ha lza ksha gza rza

అల్లాగే టెలివిజన్ (Telivision), ట్రెజరీ (Treasury) వంటి ఆంగ్ల భాషా పదములలోని "జ" వంటి ధ్వనిని cz అని సూచించవచ్చు.

teliviczan — టెలివిజన్

treczarii — ట్రెజరీ

అల్లాగే ఉర్దూలోని ఖబర్ అనే మాటలోని "ఖ" అనే ధ్వనికీ, మనభాషలోని ఖడ్గము అనే మాటలోని "ఖ" అనే ధ్వనికీ భేదం ఉంది. ఈ భేదాన్ని సూచించడం అవసరం అనుకుంటే, khza అని వ్రాయవచ్చు.

Khzadgamu — ఖడ్గము

Khzabar — ఖబర్

ఈ విధంగా వినామిక సహాయంతో కొత్త కొత్త హల్లులను వేటినైనా తయారు చేయవచ్చు.

ఇంక అచ్చులలో ఒక ముఖ్యమైన ధ్వని ఉంది. Bank అనే ఇంగ్లీషు మాటని బేంక్ అనిగాని, బాంక్ అనిగాని, బ్యాంక్ అనిగాని వ్రాస్తున్నారు.

ఈ మూడు రూపాలూ కూడా తప్పులుగానే ఉన్నాయి. తెలుగులో "తాటాకు" అనే మాటలోని "టా"ను ఉచ్చరించేటప్పుడు ఇటువంటి ధ్వని వినిపిస్తుంది. తెలుగులో జనబాహుళ్యం వాడుకునే ఎన్నెన్నో ఇంగ్లీషు మాటలలో ఈ అచ్చు వినిపిస్తుంది. ఈ ధ్వనిని సూచించడానికి a కి పక్కన కొంచెం ఎత్తుగా ఒక "కామా" (Apostrophe) పెట్టి వ్రాయవచ్చు. ఉదాహరణకి:

ba'nk — బ్యాంక్

boo'ilar — బాయిలర్

pe'nnu — పెన్ను

qaataa'ku — తాటాకు

అంటూ ఉచ్చరించాలి! ఇంగ్లీషులో జే అని ఉచ్చరించడానికి అలవాటు పడిన J అనే అక్షరాన్ని "జు" అని పలకడం కష్టం కావచ్చును. అలాగే క్యూ (Q)ని "థ" అనడం, డబ్ల్యూ (W) ని "ద" అనడం, ఎక్స్ (x) ని "చ" అనడం, జెడ్ (z) ని వినామిక అనడం తికమకగా ఉండవచ్చును. నిజానికి ఇది ఏమంత ఇబ్బంది కలిగించే విషయం కానేకాదు. కొన్ని యూరపియన్ భాషలలో j అని వ్రాసి "య" అని పలుకుతారు. రష్యన్ లిపిలో కొన్ని రోమన్ అక్షరాలను మరోలా పలుకుతారు. ఉదాహరణకి:

(b—వ), (g—ద), (H—ఎన్), (m—త), (n—పి), (c—ఎస్), (p—ఆర్), (y—ఉ), (x-ఖా)

ఇన్ని అక్షరాలను మరోలా పలకడం రష్యన్ భాషను నేర్చుకునే కొత్తలో బాగా గజిబిజిగానే ఉండేదికాని ఆ ఇబ్బంది ఒక్క వారంరోజులకన్న ఎక్కువలేదు. తరువాత తడుముకోకుండా ఆ అక్షరాలను అప్రయత్నంగానే సరిగ్గా ఉచ్చరించ గలిగేను. కనుక, ఐదు అక్షరాల పేరు మారినంత మాత్రాన ప్రపంచం తల్లకిందులు అయిపోయేటంత ఇబ్బంది ఏదో ఉన్నదని భయపడనక్కరలేదు.

మరొకమాట: వాక్యానికి మొదట్లోనూ, మనుష్యులవి, పట్టణాలవి పేరులలోనూ మొదట పెద్ద అక్షరం వాడాలనే విదేశభాషా నియమం అనవసరమైన బరువుచేటు. దానిని మనం తెచ్చిపెట్టుకోనక్కరలేదు. కనుక, టైపురైటరులు ఒకేమాటమీద ఉంటే రెండు అక్షరాలలోనూ చిన్న అక్షరాలను మాత్రమే ఉపయోగించుకోవచ్చు. ఇదే వ్రాతకీ, అచ్చుకీకూడా వర్తిస్తది. అవసరం అయితే టైపులోని పెద్దఅక్షరాల స్థానంలో గణితానికి సంబంధించిన రకరకాల గుర్తులను ఉంచుకుంటే ఆ టైపురైటరు ఎన్నో విధాలుగా ఉపయోగిస్తుంది.

"సిలబుల్సు" మధ్యని ఒక్క "స్పేసు", మాటకీ మాటకీ మధ్యని రెండు స్పేసులూ వాక్యాల మధ్యని మూడు స్పేసులూ ఇవ్వవచ్చు అచ్చులో. వ్రాసేటప్పుడు మాటలకి మధ్య జాగా వదిలితే చాలు.

అభ్యాసం కోసం కొన్నిమాటలు వ్రాసి చూపుతాను.

srii kfshnzudu paa.dava pakshapaaqi—శ్రీకృష్ణుడు పాండవ పక్షపాతి

aa.whra bhaasha xaala goppawi—ఆంధ్రభాష చాల గొప్పది.

bhauqika vigzaana saacqramu—భౌతికవిజ్ఞానశాస్త్రము.

xerzuvuloo minzaalzini naatyamu xeeyuxunnawi—చెరువులో మీనాలని నాట్యము చేయుచున్నది.

ii koqqa lipi meeku anwarikii naxxiqee neenu xaalaa whanyunzni ●

ప్రొఫెసర్ల కోపతాపాలకు గురిఅవుతూ...

...వారు మొదటి మెడికల్ స్టూడెంట్సు యొక్క 'దుస్థితి' రోజు రోజుకు మరీ ఘోరంగా తయారౌతూంది.

ఒక విద్యార్థి 'మెడిసిన్'లో కాలుమోపేప్పుడు అతని తల్లిదండ్రులకు ఎన్నో ఆశలు కల్పించి మరీ అడుగిడుతాడు, (ధనవంతుల మాట కాదనుకోండి) ఆ రంగంలో.

తనయుడి తెలివితేటలమీదా, వాగ్దానాల మీదా గట్టి నమ్మకంవున్న తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాలను భరించి తనయుడి భవిష్యత్తుగూర్చి ఎన్నో బంగారుకలలు కంటారు.

మావూరు హైదరాబాదుకు 50 మైళ్లలోపునే వుండడంవల్ల, యస్. యస్. సి. ప్యాసవగానే హైదరాబాదులో అడుగిడుతారు. వీరిలో ఫస్టుక్లాసులు దాదాపు పద్దెనా వుంటాయి

పి. యు. సి. లో కూడా ఈ పదిమంది ఫస్టుక్లాసులో ప్యాసై మా వూరికి కీర్తిని తెస్తారు.

ఈ కీర్తి, ఘనకీర్తి అయి నలుమూలలా వ్యాపించాలనే తలంపుతో ఈ పదిమందిని 'మెడిసిన్'లో చేర్పిస్తారు. (మా వూరి వాళ్ళు.)

అక్కడినుండి మా వూరి విద్యార్థుల జాతకచక్రాలు, యిదివరకు నడిచిన దారిలో నడవకుండా, మరోదారిని పడతాయి.

వీరిలో యం. బి బి. ఎస్. డిగ్రీ చేతబట్టుకొని మా వూరికి తిరిగివచ్చేవారు. ఒక్కరో, యిద్దరో...

ఇలా ఎందువల్ల జరుగుతుందని ఎవరైనా అడిగితే మా వూరివాళ్లు చెప్పే సమాధానం 'మా పిల్లలు మూర్ఖులతో పాటూ ఆడే కాలంలో ఆత్మాభిమానాన్ని పెంపొందించుకోవడంవల్ల' అని.

వెళ్ళాయి, నేను మరోజిల్లాకు వెళ్లడంతో మావూరివాళ్ల మాటలు చెవ్వన పర్వంకాక, యింటిముఖంపట్టిన ఒక్కొక్క విద్యార్థిని, దగ్గరికి పిలిచి మరీ అడిగా, ఒకే పిల్లయా, మీ తెలివితేటలు మాకు తెలుసునివికావు. అలాంటి మీరు, [illegible] డియర్ వరకూ చదివి' యింటి ముఖం ఎందుకు పట్టినట్లు' అని.

అప్పుడు వారినుండి వచ్చిన సమాధానాలు. 'మావంటోళ్ల రక్తం చచ్చిపోతే దక్కయ్యా, ఆ ప్రొఫెసర్ల పోటి దురదకు గురికావలసిన దుస్థితి మాకేం పట్టింది? యం. బి. బి. యస్. కాదుగదా, దాని తాతలాంటి డిగ్రీ అయినా వదులుకుంటాంగాని ఒకడి అనవసరపు కోపతాపాలకు గురిఅవుతూ బ్రతుకునీడడం మా వల్లకాదు' అన్నారు.

ఫోర్త్ యియర్‌లోకి వచ్చి, యింటి ముఖం పట్టిన ఒక విద్యార్థినిని 'నీవెందుకు వెళ్లి తొందరపడ్డావ్?' అని అడిగా. అప్పుడు ఆ అమ్మాయి చెప్పిన సమాధానం విని, నేను మరింత ఆశ్చర్యపోయా.

'అక్కయ్యా, మనం పుట్టి పెరిగింది, ఒక పల్లెటూరిలో. కాలేజీకి వెళ్ళి ఈ విషయం మర్చిపోయి, ఒక పాటలపోటీలో పాటపాడా.

'ఫస్టు ప్రైజ్' వచ్చింది.

వారం తిరక్కుండానే యింటి నుండి ఫస్టుక్లాస్ అక్షంతలు కూడా వచ్చాయి. ఏదో బాగా చదువుతున్నావని, మగపిల్లలతో కలిసి మెలిసి వుండాల్సిన ఆ 'మెడిసిన్' కోర్సులో చేరిపిస్తే, నీవు పాటలలోకూడా పాల్గొని నలుగురి కండ్లల్లో బడ్డావా? ఈసారి యిలాంటి పనులు చేస్తివా...నీ పెట్టె, బెడ్డింగ్ యింటికి చేరుతాయి, జాగ్రత్త' అని.

ఇంటినుంచి వివరణఇచ్చిన ఈ కార్డుతో 'నేను వళ్ళు దగ్గర పెట్టుకొని, మసలుతూ, మాటిమాటికి మా పల్లెటూరిని జ్ఞాపకం చేసుకునేదాన్ని.

ఒకనాడు మా ప్రొఫెసర్ ఒకాయన, నన్ను పిలిచి ఒక ఫంక్షన్‌లో పాట పాడమన్నారు.

పరిస్థితి వివరించి 'నాతో ఈ పనికాదు సార్' అని చెప్పా.

అనమాట కాదన్నాననే పగతో, నన్నో వాయిసుపాళ్ల తన సబ్జెక్ట్‌లో ఫెయిల్ చేశారు. అంటే రెండేళ్లు పరీక్ష పోయిందన్నమాట.

అతను ఆ యూనివర్సిటీలో ఉన్నంత వరకూ నేను ప్యాసుకానని తేలిపోవడంతో యింటిదారి పట్టానక్కా. (ఇది 1964లో)

ఎంతటి తెలివైన స్టూడెంటుకైనా ఎనాటమీ, ఫిజియాలజీ...తికమకలకు గురి చేస్తాయి.

అలాంటప్పుడు, పరీక్ష సమయాన, విద్యార్థిస్థితి ఎలా వుంటుందో చెప్పనక్కరలేదు.

ప్రాక్టికల్స్‌లో, ఇంటర్వ్యూలో, మరీ కంగారుపడిపోయి చేతిలోవున్న పరికరాలను పడనేయడమో, ఒక జవాబుకు మరోజవాబు చెప్పడమో చేస్తారు.

ఈదశలో ప్రొఫెసర్ 'విద్యార్థులమీద' యింట్లో (ఇరువైఏళ్ల క్రితం) ఇల్లాలిమీద చూపించే కోపతాపాలు చూపిస్తే ఏం జరుగుతుంది?

జరిగేదేదో 'మామూలు' మనుష్యుల కన్నా యీ ప్రొఫెసర్లకు ఎక్కువగా తెలిసివుండాలి.

ఆసమయాన విద్యార్థిముఖం చూస్తూనే ఆ విద్యార్థియొక్క మానసిక స్థితిని గుర్తించగలగాలి. అలా జరిగితే మావూరి నుండి వెళ్ళి 'మెడిసిన్'లో అడుగిడిన ప్రతి విద్యార్థి డిగ్రీ చేతపట్టుకొని మరీ మావూరు చేరేవాళ్లే.

కానీ అలా జరగడంలేదు. ఎందువల్లనంటే ప్రాక్టికల్స్ సమయాన పరికరాలు చేయిజారి క్రిందపడితే, పోటీకివచ్చినట్లు యింగ్లీష్ బూతులన్నీ ఆ విద్యార్థిమీద కురిపించేసరికి, విద్యార్థి మరీ కంగారుపడి చేతిలోని 'ఆసిడ్‌నే' ముఖంమీదో బట్టలమీదో ఒలకరించుకోవడమో... సున్నితమైన మనస్తత్వంకల విద్యార్థి, అయితే వెంటనే (పరీక్షవదిలి) యింటిదారి పట్టడమో చేస్తాడు.

ఇలా ఒక విద్యావంతుడూ సంస్కారవంతుడూ, అనుభవశాలి అయిన ప్రొఫెసర్ యొక్క దయవల్ల ఒక విద్యార్థి

యింటిదారి పట్టాడంటె ఆ కుటుంబం విషయం వదులుకున్నా, మన వైద్యరంగం యొక్క పురోభివృద్ధికి కారకుడు కావల సిన ఒకవ్యక్తిని చేతులారా నాశనం చేయ డం ప్రొఫెసర్‌కు తగినపనేనా?

ఇంతటి అన్యాయానికి గురిఅవుతూ విద్యార్థులు ఎందుకు నోరుమెదపడంలేదు? యిలా డిగ్రీకోర్సుల్లో జరిగితే...విద్యాబోధ కుడి కాళ్ళూ, చేతులూ, వాటి వాటి స్థానాల్లో వుండేనా?

యీ ప్రశ్నలు నాలో ఎన్నోసార్లు కలి గాయి. వీటికి సమాధానం మాత్రం మొన్ననే దొరికింది.

'నాన్నా జ్వరంతో వున్నావు. ప్రాక్టికల్స్ ఎలాచేస్తావో, ఇంటర్వ్యూలో, ఏలా సమా ధానాలు యిస్తావో' అన్నాను. ఆఖర్ ప్రాక్టికల్స్‌కు వెళ్తూవున్న చిన్న తమ్ము డితో.

ఫర్వాలేదక్కయ్యా 'థియరీ' బాగా వ్రాశాను. ప్రాక్టికల్స్‌లో కొద్దిగామార్కులు తగ్గినా, తప్పక ప్యాసవుతానన్నాడు, తమ్ముడు. ఉద యం ఏడున్నరకు టాక్సీలోవెళ్ళిన మా తమ్ముడు ఎనిమిదిన్నరకల్లా యిల్లు చేరాడు.

'ఏమిటినాన్న ఏం జరిగింది?' అన్నాను ఆత్రుతగా.

నా ప్రశ్నకు మా తమ్ముడిచ్చిన సమాధా నం రెండు వేడి కన్నీటిచుక్కలు.

రోజూ కనబడి, తమతో కలిసిమెలిసి తిరిగిన ప్రొఫెసర్ వీధిలో కన్పిస్తేనే గడగడ లాడుతారు 'మెడిసిన్' చదివే విద్యార్థులు.

అలాంటప్పుడు ఎరగనిముఖాలువచ్చి ఎగి రెగిరిపడితే విద్యార్థి తట్టుకోగలడా?

'వూహించలేని విషయం'

తమ్ముడు జ్వరంతోవెళ్ళాడు ప్రాక్టికల్స్‌లో ఏదైనా చేయిజారి వుండవచ్చు. దాంతో ప్రొఫెసర్ రెచ్చిపోయి నోటికొచ్చిందల్లా వాగివుంటాడు. ఆదురుసు మాటలతో తమ్ముడిమనస్సు దెబ్బతిని వుంటుంది.

అందుకేమిగతా ప్రాక్టికల్స్‌కు వెళ్ల కుండా యింటికి తిరిగివచ్చి వుంటాడు అని నామనస్సులో అనుకున్నా.

దుఃఖం తగ్గినతర్వాత మా తమ్ముడు చెప్పిందీ నేను వూహించిందీ సరిగా సరిపో తుంది.

ఇదంతా విన్న మా నౌకర్ వీరన్న 'ఎవ్వడు బాబూ ఆడు. ఆడి యిల్లెక్కడో చూపించు ఏదో కిందపడి పగిలితే, దాని ఖరీదు తీసుకోవాలేగానీ, ఆడినోటి కొచ్చి నట్లుతిడ్తాడా? ఆడికెవ్వడిచ్చాడీ అధికా రం? నిన్ను తిట్టిన నాలికను నాలుగు ముక్కలుగా చేసివస్తా. అప్పుడు తెలుస్తది ఆడికి, ఆనిజరిగితే మనిషి ఎంతబాధ పడ తాడో' వీరన్న నిజంగా అన్నంతపని చేయ గలవీరుడే. ఆ సమయాన అలా జరిగితేనే బాగుంటుందన్పించింది నాకు

తమ్ముడుమాత్రం 'వద్దు వీరన్నా వద్దు ఎవ్వరిపాపం వారికి తప్పక తగులుతుంది. నేను యిప్పుడు కాకున్న మరోఆరు నెలల్లో యీ పరీక్ష ప్యాసవగలను కానీ ఆ ప్రొఫె సర్‌తో విరోధం పెట్టుకుంటే, నేనీపరీక్ష మరో ప్రొఫెసర్ మారేవరకూ ప్యాసవ్వను. నేను డిగ్రీతో యింటికి తిరిగివస్తానని అమ్మకు మాటయిచ్చాను' అని అన్నాడు.

తమ్ముడి సమాధానం విన్న నాకు అన్పించింది. 'విద్యార్థుల భవిష్యత్తు తమ గుప్పిట్లో వుండడంవల్ల, వారిగుండెల్లో ప్రాణాలు యింతకాలం నిలబడివున్నాయి... అందువల్లనే యింతటి నిరంకుశత్వాన్ని నిరాటంకంగా కొనసాగించ గలుగుతున్నారు' అని.

ప్రొఫెసర్లంతా యిలాంటి వాళ్ళేనా? అంటే కాదని గట్టిగా చెప్పవచ్చు. (కాని చీడపురుగు ఒక్కటిచాలు వంటంతా పాడు చేయడానికి)

మొన్నీ మధ్యనే ఫైనలియర్‌పాసయిన మా పెద్దతమ్ముడు ఒక ప్రొఫెసర్ దురుసు మాటను ఎదురుకోవలసివచ్చి, పరీక్షను వదిలివేసి వస్తూవుండగా, ఓ చల్లనిచెయ్యి (వేరొక ప్రొఫెసర్) మాతమ్ముడి వీపు తడిమి మెల్లగా తీసుకెళ్ళి, పరీక్ష పూర్తి చేయించి, పంపించింది.


అందరూ యిలాంటి ప్రొఫెసర్లయితే మావూరు, సంవత్సరానికి పదిమంది డాక్టర్లను తప్పక పొందగలుగుతుంది.

ఇలా జరిగితే అధికమైన ఫలాన్ని మా వూరు ఏం చేసుకుంటుంది?

సంతోషంతో పేదవూర్లకు తను పంచి మంటూ పంచి పెడుతుంది.

ఇది నిజం.

—యం. సత్యవతి ●





బింబ ప్రతిబింబాలు

పాలడుగు వెంకటేశ్వరరావు

రాత్రి లక్ష్మీపతి ఇల్లు చేరుకునే సరికి పొద్దుపోయింది. అందాకా క్లబ్బులో పేకాడేవాళ్ల దగ్గర కూర్చుని ఆట చూసి ఇల్లు చేరుకున్నాడు. చేతిలో డబ్బు లేనందు వలన ఆడటం వీలవలేదు. ఒకప్పుడు లక్ష్మీపతి అంతకంటె పెద్ద పెద్ద ఆటలు ఆడిన మనిషే. సుబ్బరాజు గదిలో వందలకి వందలు మార్చాడు, లక్ష్మీపతి ఆ రోజుల్లో. ఈనాటికి 'క్లబ్బులో ఆట'ని మాత్రం చూసి తృప్తిపడాల్సి వచ్చింది.

ఏనాటికయినా తిరిగి ఆరోజులు రాక మానదన్న నమ్మకం లక్ష్మీపతికి వుంది.

లక్ష్మీపతి కాళ్లు కడుక్కుని వచ్చేసరికి రెండో కూతురు శ్యామల అన్నం వడ్డించి తండ్రిని భోజనానికి పిల్చింది. పీటమీద కూర్చుంటూ కూతుర్ని అడిగాడు లక్ష్మీపతి.

'అందరి భోజనాలూ అయినయ్యా, అమ్మా?'

శ్యామల ఒక నిముషంసేపు వూరుకుని అంది 'అయినయి నాన్నా! పెద్దన్నయ్య రాలేదు' అంది.

లక్ష్మీపతి ఉలిక్కి పడ్డాడు.

వెంటనే సర్దుకుని 'నాకోసం ఎవరైనా వచ్చారా?' అని ప్రశ్నించాడు.

ఇంటద్దెకోసం కాశీపతిగారు రెండుసార్లు మనిషిని పంపారు. సుబ్బిశెట్టి సాయంత్రం వచ్చి వెళ్ళాడు. పాలవాడు మళ్ళీ గొడవచేశాడు నాన్నా! అందరూ అసహ్యంగా మాట్లాడారు' అంది శ్యామల.

'ఔను. వాళ్ళకి మనం డబ్బివ్వాలిగదూ రేపయినా ఇచ్చెయ్యాలి, డబ్బు రాగనే.'

'ఈపూటకి పక్కింటివాళ్ళని అడిగి బియ్యం అప్పు తెచ్చి వండాను. సుబ్బిశెట్టి అరువు యివ్వనన్నాడు. అమ్మ ఇప్పటివరకూ నిన్నే అడిగి యిప్పుడే పడుకుంది నాన్నా!'

'ఊ. దానికి వొంట్లో ఎలా వుంది? డాక్టరు దగ్గరకు వెళ్ళి ఎవరయినా మందు తెచ్చారా?'

'రాజా వెళ్ళాడు, ప్రొద్దున 'ఫీజు' ఇవ్వలేదని వాళ్ళు విదిలించి కొట్టారట! మందూ లేదు గిందూ లేదు పొమ్మన్నారట!'

'అహా. రేపు 'ఫీజు' కట్టేద్దాంలే. అన్నట్టు పెద్దన్నయ్య ఎందుకు రాలేదు? చంద్రానికి నాసిక కోసం వచ్చిందామ్మా?'

శ్యామల తల అడ్డంగా వూపింది ఈ మధ్య చంద్రం సరిగా ఇంటికి రావటం లేదు.

'అతని జీతం కట్టలేదని మేష్టరు తిట్టారట! పొద్దున స్కూల్నుంచి వచ్చి ఏడ్చాడు. రేపట్నుంచి బళ్ళోకి రానద్దన్నారట.'

'అహా. వాడి జీతమూ రేపే కట్టేద్దాం కాశీపతిదీ, సుబ్బిశెట్టిదీ అప్పులుకూడా తీర్చాలి. చిట్టీ, రాజా ఏమయినా అల్లరి చేశారా?'

'చిట్టికి పూలపరికిణీ తెస్తా నన్నావని ఇప్పటిదాకా ఎదురుచూసింది. రాజా బట్టలు కూడా చిరిగిపోయ్యాయి నాన్నా!'

'ఇదిగో తెద్దామను కున్నాను. డబ్బు చేతి కందలేదు. రేపయినా తేవాలి'.

లక్ష్మీపతి భోజనం ముగించి లేచాడు.

'మీ అయినవ్వగ్గర్నుంచి ఉత్తర మేమయినా వచ్చిందా? మవ్వు రాసిందానికి అల్లుడు జవాబు రాయలేదా?'

లేదన్నట్టు తల అడ్డంగా వూపింది శ్యామల. వెంటనే కన్నీళ్ళు దాచుకోవటానికి గుమ్మం అవతలకి వెళ్ళింది.

చెయ్యి కడుక్కుని, తుండుగుడ్డకి తుడ్చుకుంటూ హాల్లోకి వచ్చాడు లక్ష్మీపతి.

హాల్లో మంచాలమీద పడుకుని రాజా చిట్టీ నిద్రపోతున్నారు. పక్కింటివాళ్ళ గడియారం పది గంటలు కొట్టింది.

వరండాలో పడుకున్న రవి నిద్రలో కల వరిస్తున్నాడు. ఆప్యాయత, ప్రేమా నిండిన కళ్ళతో కాసేపు వాళ్ళని చూస్తూ నిల బడి, తర్వాత పార్వతమ్మ మంచందగ్గరకి వెళ్ళాడు, వెనక వరండాలోకి, లక్ష్మీపతి.

అతని అడుగుల చప్పుడువిని పార్వతమ్మ కళ్ళు తెరిచి చూసింది. మంచం 'పట్టె' మీద కూర్చున్నాడు లక్ష్మీపతి. వాడిపోయిన పువ్వులాగా వుంది పార్వతమ్మ. శరీరం మంచంమీద అస్థిపంజరంలాగా వేళ్ళాడుతూ పడివుంది. కళ్ళుమాత్రం లక్ష్మీపతిని తమకంతో చూస్తున్నాయి. ఆమెమాపులో స్నేహం నిండివుంది.

'ఈ వొంట్లో ఎట్లావుంది?' అని అడిగాడు లక్ష్మీపతి.

'భోజనం చేశారా?'

'ఆఁ. నీ వొంట్లో ఎట్లా వుంటం టున్నాను.'

'మీరు ఈ మధ్యన సిరకించి పోతు న్నారు. ఇంట్లో ఇబ్బందులు ఎప్పుడూ వుండేవేగా? వాటిని గూర్చి ఆలోచించి బెంగపెట్టు కుంటున్నారా?' అంది పార్వ తమ్మ, నీరసంగా. అంతేగాని, తనవొంట్లో ఎట్లావుందో చెప్పనేలేదు. లక్ష్మీపతి నవ్వాడు.

'అబ్బే ఈ మాత్రానికేనా? రేపటి డబ్బు చేతికందని. అన్నీ 'సెటిల్' చేసే స్తాను. అల్లుడికి ఇవ్వాల్సిందేదో ఇచ్చేసి శ్యామల్ని దర్జాగా అత్తవారింటికి పంపు దాము. అందరి బాకీలూ తీర్చేస్తాను. మంచి ఇల్లు కట్టుకుందాము. హైదరా బాదువెళ్ళి పెద్ద డాక్టర్లకి చూపిస్తాను నిన్ను. నీ జబ్బు నయమవుతుంది. నువ్వు మళ్ళీ మామూలు మనిషి వవుతావు. మన చంద్రాన్ని 'బిజినెస్'లో పెడదాము. మంచి కోడళ్ళని చూసి ఎన్నిక చేద్దాంగాని. వాళ్ళు పరిచర్యలు చేస్తూవుంటే మని ద్దరం హాయిగా చెట్టుమధ్యన కూర్చుని కబుర్లు చెప్పుకోవాలి. అన్నట్టు పిల్ల ల్నొడ్ని కూడా ఒకదారి ఏర్పరచి, మన దగ్గిరే వుంచుకోవాలి. కొడుకులూ, కూతుళ్ళా మనదగ్గిరే వుండాలి. మరిచి పోయాను. రాజా చిట్టీ స్కూలుకి వెళ్ళ టానికి ఈ లోగా చిన్న కారుకొని డ్రైవర్ని పెట్టాలి. వింటున్నావా పార్వతీ...'

పార్వతమ్మ తృప్తిగా వూపిరి పీల్చింది. భర్తవంక ఆనందంగా చూసింది.

'ముందు ఆ బాకీలు తీర్చేసి చిన్న అల్లుడి కివ్వాల్సిం దిచ్చేసి శ్యామల్ని అత్తవారింటికి పంపెయ్యండి. అన్నట్టు పెద్దవాళ్ళని కూడా మర్చిపోకూడదు' అంటూ నొక్కి గింది పార్వతమ్మ.

'ఇదుగో డబ్బు చేతికందని. ఆ గొడవ లన్నీ ఏ లెందుకు? విశ్రాంతిగా వుండు. అవన్నీ చూసుకోవటానికి నే మన్నాను కదా! నీ వంట్లో కూడా బాగాలేదు మరి!' అంటూ చిటికె వేసి పార్వతమ్మని మందలించాడు లక్ష్మీపతి. చూపుడువేలుతో పార్వతమ్మ నుదుటిమీద ముంగురులు తుడిచి, ఆప్యాయంగా బుగ్గం తట్టాడు మృదువుగా.

పార్వతమ్మ తృప్తిగా శ్వాస పీల్చింది. లక్ష్మీపతిని తల్చుకున్నప్పుడు ఇందుకే ఆమెకి కొండంత బలం వస్తుంది. బాధలు అన్నీ దూరంగా తొలగిపోతాయి.

కాస్సేపటికే పార్వతమ్మ తిరిగి నిద్ర లోకి జారుకుంది.

కొన్ని నిముషాలు అట్లాగే లోతు గుడ్డుదీపం వెల్తురులో పార్వతమ్మ మొహం వయిపే చూస్తూ కూర్చుండి పోయాడు లక్ష్మీపతి.

'పార్వతి ఈ మధ్య మరీ అస్థిపంజ రంలా తయారయింది. ఎంత బాధయినా లోలోపలే దిగమ్రింగుతుంది గాని పైకి చెప్పదు. కాని తను దిగజారి పోతున్నదని నాకు తెలుసు. మంచి డాక్టరుకి చూపిం చాలి, డబ్బు చేతికందగానే. వెధవడబ్బు పార్వతికంటె నాకు ఏదీ ఎక్కువ కాదు' అంటూ గొణిగేడు లక్ష్మీపతి.

మెల్లిగా లేచి చప్పుడుకాకుండా హాల్లోకి నడిచివచ్చాడు లక్ష్మీపతి. శ్యామల ఎదు రయింది.

'మధ్యాహ్నం ఈ ఉత్తరం వచ్చింది నాన్నా!' ఉత్తరమూ, కళ్ళజోడూ అం దించింది శ్యామల. ఆదాకట్నుంచి లక్ష్మీ

తతి గమనించలేదు; కాని శ్యామలగుండె లోని దిగులు మొహంలో స్పష్టంగా కనపడింది లక్ష్మీపతికి. ఆ ఉత్తరమందుకుంటూ వున్నప్పుడు కూతురిమీద జాలితో మనస్సు బరువుగా అయింది.

'పొద్దుపోయింది చంద్రం వస్తే నేను తలుపు తీస్తానులే. మళ్ళీ రేపు పొద్దుటే లేవాలి. ఇక నువ్వువెళ్ళి పడుకో తల్లీ!' అన్నాడు లక్ష్మీపతి. వరండాలో మంచం దగ్గర మంచినీళ్ళుపెట్టి, శ్యామల వెళ్ళి పడుకుంది.

'పిచ్చిపిల్ల! ఊర్మిళాదేవిలాగా దుఃఖం దిగమింగుతూంది. నోరువిప్పి చెప్పదు. సుఖంగా భర్తతో కాపురం చేసుకోవాల్సిన పిల్ల. దానిబాధ తనకి తెలియదా? డబ్బు చేతికందగానే దర్జాగా వాళ్ళడబ్బు మొహానకొట్టి శ్యామల్ని అట్టహాసంగా అత్తవారింటికి పంపించాలి' అనుకున్నాడు లక్ష్మీపతి.

ఉత్తరం చింపి, గూట్లోదీపం దగ్గర పెట్టి చదువుకున్నాడు. లక్ష్మీపతికి పెద్దల్లుడు రాశాడు. 'పండక్కి రావాలని మీ అమ్మాయి ఎన్నాళ్ళనుంచో అనుకుంటున్నదట! నేను రాకపోతే తను ఒక్కర్తీ రాలేనంటున్నది. మీరు పెళ్ళినాడు ఇస్తానన్న గడియారం ఇంకా ఇవ్వనే లేదు. ఇప్పటికి ఎన్నో వాయిదాలు అయ్యాయి. ఈసారయినా అది ఇవ్వటం వీలయితేనే నేను రావటం పడ్తుంది. ఏ సంగతి తెలుపుతూ వెంటనే జవాబురాయండి' అంటూ రాశాడు.

లక్ష్మీపతికి అల్లుడిమీద జాలి వేసింది.

'పాపం! ఏ వయసులో సర్దా ఆ వయసులో వుంటుంది. అతనికి గడియారం ఇస్తామన్నమాట నిజమే. డబ్బు చేతికందగానే అతని ముచ్చట తీర్చాలి. మంచిది వెలగలది అయిన గడియారం కొనిపెట్టాలి' అనుకున్నాడు లక్ష్మీపతి. పడుకుందామనుకుంటూండగానే, బయట గేటుదగ్గర తెల్లగా ఎవరో కదల్టం గమనించాడు లక్ష్మీపతి.

'ఎవరది?'

'నేనండి కాశీపతిగారి గుమాస్తాను. ఇంటికెళ్తూ మీరున్నారేమో చూద్దామని వచ్చాను.'

'అహాఁ. ఏమిటి విశేషం?' లక్ష్మీపతి గేటు దగ్గరకు నడిచాడు.

'ఇందాక మీ కోసం రెండుసార్లు వచ్చి వెళ్ళాను. కాశీపతిగారు డబ్బుకోసం పంపించారు. తనకి వ్యవహారం విషయంలో మొహమాటం లేదనీ ఇప్పటికే అనేక వాయిదాలు అయ్యాయనీ, ఇక ఆగదల్చుకోలేదని చెప్పమన్నారు. వారిడబ్బు ఈ వారంలోనన్నా కట్టెయ్యకపోతే 'మర్యాద' దక్కదని చెప్పమన్నారు.'

లక్ష్మీపతి నవ్వాడు. పొలమారింది. కళ్ళమ్మట నీళ్ళువచ్చాయి. ఆ వ్యక్తి భుజం మీద చెయ్యేసి అన్నాడు 'పిచ్చాడా! వారం దాకా ఎందుకోయి? డబ్బు చేతికందగానే నేను రేపేవచ్చి వారిబాకీ 'సుస్తీ'గా చెల్లువేయిస్తాగా. ఆ సంగతి వారికిచెప్పు.'

ఆ మనిషి వెళ్ళిపోయాడు.

గేటువేసి వెనక్కితిరిగిన లక్ష్మీపతిని వీధిలోంచి సుబ్బిశెట్టి పిల్చాడు.

'ఏమిటి పెట్టిగారా? పొట్టకట్టేసి ఇంటికెళ్తున్నారా?'

తన భారీశరీరం వూపుకుంటూ దగ్గరకొచ్చాడు సుబ్బిశెట్టి.

'అవును పంతులుగారూ! వున్నమాట అనాలంటే నేను మీ చుట్టూ తిరగలేక చచ్చిపోతున్నాను. మాకూ, డబ్బు తిరగాలి కదా?'

'అవునవును అన్నట్టు మీ అబ్బాయికి ఈ మధ్య మళ్ళీ జబ్బు తిరగబెట్టిందట! ఇప్పుడెలావుంది?'

శెట్టి విసుక్కున్నాడు.


'అడ్డమయిన తిరుగుళ్ళూ తిరిగితే ఎవడికైనా అంతే అదాడికర్మ! ఇంతకీ నా బాకీ సంగతిచెప్పండి, పంతులూ! నన్ను ఇట్లా తిప్పితే ఎట్లా?' నిష్ఠూరం వేస్తూ తిరిగి తన పాయింటుకి వచ్చాడు సుబ్బిశెట్టి.

'అదా? భలేవాడివేనయ్యా! మరీ మొహమాటం లేకుండా మాట్లాడుతావే! డబ్బు చేతికందనీ. రేపేవచ్చి చెల్లువేయిస్తాను. సరేనా? తప్పకుండా వస్తానని చెబుతున్నాగా?' అన్నాడు లక్ష్మీపతి, నవ్వు పులుముకుంటూ. గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు సుబ్బిశెట్టి.

గేటువేసి లోపలికొచ్చాడు లక్ష్మీపతి. వీధిలో నలుగురు కుర్రాళ్ళు మాట్లాడుకుంటూ వస్తున్నారు.

వాళ్ళల్లో చంద్రం కూడా వున్నాడేమో నన్న ఆశ మనస్సులో మెదిలి లక్ష్మీపతి వాళ్ళని అట్లాగే చూస్తూ నిలబడి వుండిపోయాడు. కుర్రాళ్ళు వెళ్ళిపోయారు. వాళ్ళలో చంద్రంలేడు.

చంద్రం ఈ మధ్యన తండ్రితో మాట్లాడటం లేదు. ముభావంగా వుంటున్నాడు. సరిగా ఇంటిపట్టున వుండటం లేదు. వేళకి భోజనానికి రాడు. రెండు దినాల్నుంచి



బింబ ప్రతిబింబాలు

అసలు ఇంటి వయిపే తొంగిచూడలేదు. విశృంఖలత అతన్ని వశపర్చుకుంది, ఈ మధ్య. స్వతహాగా అట్లాంటివాడు కాదుమరి! చంద్రం అచ్చం లక్ష్మీపతి పోలిక. కాకపోతే కాస్త వుద్రేకం పాలు ఎక్కువ. వయస్సులో వున్నాడుగదా!

ఏడాది క్రితం 'ఎస్సెల్సీ' నాలుగోసారి తప్పి, అప్పట్నుంచి ఇంట్లోనే కూర్చుంటున్నాడు. చంద్రంకూడా ఏదయినా చిన్న వుద్యోగం చూసుకుంటే తనకి కాస్త వూపిరాడి నట్టుంటుందిగదా అని ఆశపడ్డాడు లక్ష్మీపతి.

కాని తనకి ఆ వుద్దేశ్యం లేదని కచ్చితంగా చెప్పేశాడు చంద్రం.

'వ్యాపారం పెడతాను. వెధవ 'లెక్కలురాసే వుద్యోగాలు' చెయ్యటం నావల్లకాదు. నాకు ఒక పదివేలు కావాలి' అని అడిగాడు తండ్రిని చంద్రం.

లేదనలేదు లక్ష్మీపతి. దీనికే కాదు; ఏ విషయానికైనా 'లేదు, కాదు' అన్న మాటలు లక్ష్మీపతి నోటినుంచి రావు.

'అట్లాగే లేరా. డబ్బు చేతికందగానే చూద్దాం. రేపు డబ్బురాగానే ముందు నీకు పడేస్తాను. సరేనా?' అన్నాడు. అది జరిగి దాదాపు సంవత్సరమయింది.

భార్యా, కొడుకులూ, కూతుళ్ళూ, అల్లుళ్ళూ—వీళ్ళందరూ తనమీద ఆధారపడి వున్నారు. తన కుటుంబానికి తను పునాదిరాయి వంటివాడు. వారి కోరికలకీ, కలలకీ అన్నిటికీ తానే ఆధారం. ఆ బాధ్యతని గుర్తించాడు లక్ష్మీపతి. తన బాధ్యతని అందరికీ సంతృప్తి కలిగేలా నిర్వర్తించాలనికూడా లక్ష్మీపతి కుతూహలమున్నా.

లక్ష్మీపతికి తల్లిదండ్రులు కొండంత ఆస్తిని యిచ్చిపోయారు. చిన్నదైనా నిక్షేపంగా ముచ్చటయిన ఉద్యోగం. అన్ని విధాలుగా భర్త ఇష్టానుసారం నడుచుకునే భార్య పార్వతమ్మ. కడుపులో మజ్జిగ కదలకుండా కాలం గడిచిపోతుంది లక్ష్మీపతికి. కాని...

వ్యసనాలు అన్నీ అంతే. మొదటసర్దాగా మొదలయి, ఆ తర్వాత అలవాటైకూర్చుని ప్రాణం మీదికి తెచ్చిపెడ్తాయి. బుద్ధిమందగిస్తుంది. యుక్తాయుక్త విచక్షణ నశింపచేస్తుంది. వ్యసనం దుష్టస్వభావం గలది. కనుక దాన్ని ఎప్పుడూ దూరంగానే వుంచాలి.

ఆ విషయం లక్ష్మీపతి గ్రహించే టప్పటికి చెయిజారి పోయింది.

అప్పటికి తల్లిదండ్రులు సంపాదించి యిచ్చిన ఆస్తికి 'మంగళం' పాడటం అయిపోయింది. గుడ్డిలో మెల్ల అన్నట్టు ఆ సమయానికి ఆడపిల్లల పెళ్ళిళ్ళు అయిపోయేయి. ఏనాటికయినా చెయిజారిపోయిన తన ఐశ్వర్యం తిరిగి తను సంపాదించగలననే ఆశ లక్ష్మీపతికి వుంది. పార్వతమ్మ తప్ప ఎవరూ లక్ష్మీపతిని అర్థం చేసుకోరు.

తాతల్నాటి ఆస్తిని తగలబెట్టి సంసారాన్ని ముంచేశాడని లక్ష్మీపతిమీద చంద్రం కోపం. పదివేలు కావాలని అడిగితే 'రేపు' అంటాడుగాని అసలు సంగతి ఎందుకు చెప్పడు. తను ఇస్తానన్నాక సంవత్సరం పోయిందని 'తన'కీ తెలియదా? లేక ఇవతలివాళ్ళు పిచ్చివాళ్ళని ఆయన ఉద్దేశ్యమా? చంద్రం అందుకే తండ్రిని నిలదీశాడు, మూడ్రోజుల క్రితం—

'మీకు డబ్బు ఎప్పటికి చేతికందుతుంది? ఉన్నసంగతి చెప్పితే నామోషీనా? ఇట్లా ఎందుకు నన్ను ఎండమావులవెంట పరుగెత్తిస్తారు?' అని.

'అదేరా చూస్తున్నాను. రేపు డబ్బు చేతికందగానే, ఇస్తానుగా.'

'డబ్బు మీకు ఎక్కణ్ణించి అందాలి? ఎవరన్నా ఇవ్వాలా? బాంకులో చెక్కు మారాలా? లేక కోర్టులో వ్యాజ్యం పరిష్కారమై 'ఎస్టేటు' కలుస్తుందా?' ఆ మాటలు పరుషంగానే అన్నాడు చంద్రం.

కొడుకు తనని ఇలా నగ్నంగా నిలబెట్టటం లక్ష్మీపతికి చికాకు కలిగించింది. అందుకే మాట్లాడకుండా వుండిపోయాడు లక్ష్మీపతి.

అప్పట్నుంచి మొదలు. చంద్రం అట్లా ప్రవర్తిస్తున్నాడు. లక్ష్మీపతికి చంద్రం మీద జాలి కలిగింది. తను ఆస్తిని నాశనం చేసిన సంగతి నిజమే. కాని తను కావాలని అట్లా చెయ్యలేదు. కుటుంబం ఇట్లా అయిపోవటం ఆకస్మికంగా చితికిపోవటం తనకుమాత్రం సంతోషం కలిగిస్తుందా? కాని అట్లా అయిపోయింది,

అంటాను తానే కారణం. అయిపోయినదాన్ని గురించి ఇప్పుడు బాధపడి ప్రయోజనమేమిటి? జరగాల్సిందాన్ని గూర్చి యోచించాలి.

ఈ నాటికీ డబ్బు సంపాదించాలనేగా తన తాపత్రయం. ప్రతిసారి విడవకుండా చెయ్యవలసిన ప్రయత్నాలు చేస్తున్నాడు, అప్పయినా చేసి. తన ప్రయత్నలోపం లేదని తృప్తిపడుతున్నాడు.

పెద్దల్లుడికి గడియారం ఇవ్వాలి. 'కట్నం'లో ఇంకా యివ్వాల్సివున్న సొమ్ము ఇచ్చి శ్యామలని అత్తవారింటికి పంపాలి. చంద్రానికి పదివేలూ ఇవ్వాలి. పార్వతమ్మకి నగలు చేయించాలి. బాకీలన్నీ తీరాలి. ఇల్లూ–వాకిలీ కావాలి. అన్నిటికీ డబ్బు కావాలి. డబ్బు చేతికందితే అన్నీ సవ్యంగా, అందరికీ తృప్తికరంగా పరిష్కారం అవుతాయ్!

విశ్వనాధ్నయినా 'ధనలక్ష్మి' తన గుమ్మం ముందు నిలబడి తలుపు తట్టుతుందని లక్ష్మీపతి విశ్వాసం. తిరిగి తను ధనవంతుడవుతాడని సుఖసంతోషాలు ఆ ఇంట వెలకొంటాయని అతని నమ్మకం. ఆ నమ్మకమే అతనికి కొండంత బలం. డబ్బు చేతికందుతుంది. అన్ని వ్యవహారాలూ 'సెటిల్' అవుతాయి.

పుట్టు అన్నం తినేసి, మంచి నీళ్లు తాగి పడుకున్నాడు లక్ష్మీపతి. సుఖంగా నిద్రపట్టింది. నిశ్చింతగానే నిద్రసుఖం అనుభవించాడు. గురక కొడుతూ నిద్రాదేవి కౌగిట్లో ఇమిడిపోయాడు లక్ష్మీపతి. తెల్లవారగానే ఎదుర్కోవలసిన సమస్యలు అన్నీ గాలిబుడగల్లా అతని స్మృతిపథంనుంచి తొలగిపోయాయి.

తెల్లవారు ఝామున వాలుగున్నరదాకా చిన్నో అందమయిన కలలు కన్నాడు లక్ష్మీపతి.

లాటరీలో లక్షరూపాయలు బహుమతి వచ్చిందట! అదిపెట్టి సుబ్బరాజు వాళ్లతో చేరి ఇంకో లక్ష రూపాయలదాకా సంపాదించాడట? అల్లుడి కివ్వవల్సిన మొత్తానికి రెండింతలువేసి శ్యామల్ని అత్తవారింటికి పంపాడట! పెద్దల్లుడికి మంచి ఖరీదయిన గడియారం కొనిపెట్టాడుట? కాశీపతికి, పెట్టికి ఇవ్వాల్సిన బాకీలు తీర్చేశాడట! చంద్రం పదివేలు తీసుకుని

వ్యాపారం పెట్టాడట! అందమైన మేడ కట్టించాడట! చిట్టి, రాజా మ్యాలుతీ కారులో వెళ్ళివస్తున్నారట! మేడముందు అందమైన తోటలో మొక్కల మధ్య కుర్చీలు వేసుకుని సంతోషంగా, ఆరోగ్యంగా వున్న తమ్ముడూ పార్వతమ్మా నవ్వుతుంటూ కబుర్లు చెప్పుకుంటున్నారు.

ఆ సమయంలో, తెల్లవారుఝామున నాలుగున్నరకి వీధిలోంచి ఎవరో పిలవటంతో కళ్ళు నులుముకుని లేచాడు లక్ష్మీపతి. కల కరిగిపోయింది.

'లక్ష్మీపతి! లక్ష్మీపతి!'

'ఎవరది?' అని మంచంమీంచి లేచి గేటు దగ్గరకు నడిచాడు లక్ష్మీపతి.

'నేను జగపతిని'

జగపతి ఆవేళప్పుడు అక్కడికి రావటం లక్ష్మీపతి ఆశకి కొత్త చిగురు తొడిగింది. జగపతికూడా లక్ష్మీపతిలాగా ఆశావాదే. ప్రతి 'లాటరీ'కి కట్టటం — అప్పయినా సరే — ఇద్దరి హాబీ. ఇద్దరూ పేకాటలో చితికిపోయినవారు, ఆరకంగా స్నేహితులు కూడా.

రెండ్రోజుల్నించి లాటరీ ఫలితాలు వస్తాయనుకున్నారు. ఆ సంగతి మర్చిపోయి నిన్నటిరోజున లక్ష్మీపతి అక్కడికి వెళ్ళలేదు. తను కోరుకుంటున్నట్టుగానే 'ధనలక్ష్మి' తన గుమ్మం ముందుకి వచ్చి నిలబడిందేమో నన్న ఆలోచన వచ్చి సంతోషం విద్యుత్తులా వ్యాపించి లక్ష్మీపతి నరాలు పులకితమయ్యాయి. లాటరీలో తనకి ప్రైజు వచ్చిందని చెప్పటానికే జగపతి పనిగట్టుకుని ఈ వేళ వచ్చాడా!?

లక్ష్మీపతి గబగబా గేటుదగ్గరకు నడిచాడు.

'జగపతి!' సంతోషంగా పలకరించాడు లక్ష్మీపతి. జగపతి అందించబోయే వార్త కోసం అతని హృదయం ఆతురతతో ఎదురు చూస్తోంది.

'లేవేరా! మీ చంద్రాన్ని తీసుకు వచ్చాను.' అన్నాడు జగపతి. అప్పటిదాకా ఆ విషయం గమనించని లక్ష్మీపతి, జగపతి భుజాలమీద వేలాడుతూవున్న మరో వ్యక్తినిచూసి తెల్లబోయాడు! భయపడ్డాడు!

'ఏం? ఏమయింది!!' [illegible] పోయాడు లక్ష్మీపతి.

బింబ ప్రతిబింబాలు

'భయపడాల్సినది లేదులే. చంద్రం రెండు రోజుల్నుంచీ సుబ్బరాజు గదికి వెళ్ళి పేకాట ఆడుతున్నాడట! ఎవరో స్నేహితుల దగ్గర అప్పుచేశా న్నాడట! అంతా పోగొట్టుకున్నాడట! దైన్యం ఉక్రోషంగా మారిందట. ఆ సుబ్బరాజు వాళ్ళముఠాతో తగువు పెట్టుకున్నాడట. పనిమీద 'స్టేషను'కి వెళ్తూ ఒకసారి తొంగిచూద్దామనిపించి నేను అప్పుడే అక్కడికి వెళ్ళాను. కాని అప్పటికే అంతా అయిపోయింది. వాళ్ళు నలుగురు కలిసి ఇతణ్ని ఒంటరివాణ్ణి చేసి కొట్టారు.' జగపతి అన్నాడు.

లక్ష్మీపతికి కళ్ళు చెమ్మగిల్లాయి.

జగపతి సాయంచెయ్యగా చంద్రాన్ని చేతులమీద తీసుకెళ్ళి వరండాలో తన మంచంమీద పడుకోబెట్టాడు. పంచ చింపి నీళ్ళలో తడిపి, తలతుడిచి కట్టుకట్టాడు, గాయం తగిలినచోట. దీపం వెలుతురులో చంద్రం తలకి తగిలిన గాయం ఎర్రగా మెరిసింది. చంద్రం బాధగా మూలిగి ఒకసారి తండ్రిని చూసి తిరిగి కళ్ళు మూసుకుని పడుకున్నాడు.

'తెల్లారగానే డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళు. పెద్దగాయం కాదు కంగారు వద్దు. చంద్రం ఇట్లా ఎప్పుడూ చెయ్యలేదు. పైగా అప్పులుకూడా చేసి ముందుకు దూకాడు! నాకు ఆశ్చర్యంగా వుంది! ఇదేం కొత్త అలవాటు? గట్టిగా చివాట్లెయ్యి. నేను వస్తాను లక్ష్మీపతీ!' అని జగపతి వెళ్ళాడు.

చీరగుడ్డ - నాకయితే రెండు బుష్ షర్ట్లొస్తాయి! నీకు ఒక జాకెట్టుకైనా చాలదంటున్నాడు టైలరు!!



ఆ బాకీని చంద్రానికిచ్చి అప్పు తీర్చుకోవాలని జగపతి ఉద్దేశ్యం. బాధతో మూల్గుతున్న, కొడుకు ప్రక్కనే కూర్చుని వున్న లక్ష్మీపతి గద్గద స్వరంతో తనకి తనే చెప్పుకున్నాడు.

'తెల్లవారగానే చంద్రాన్ని హాస్పటల్కి తీసుకెళ్ళాలి. ఎంత హాస్యంగా వుందో? ఇదంతా నా గురించే అయింది. అసలు చంద్రం అడగ్గానే వాడికి పదివేలూ ఇచ్చేస్తే వాడికి ఏదో ఒక వ్యాపారం ఏర్పడి వుండేది. అప్పుడు వాడు ఇట్లా తప్పుడు త్రోవలు తొక్కివుండేవాడు కాదేమో! చక్కగా వ్యాపారం నిర్వహించుకునే వాడు! చంద్రం కోరికలో అసమంజసం ఏమీ లేదు. వాడి కోరికని తీర్చటం తండ్రిగా తన కర్తవ్యం. రేపు డబ్బు చేతి కందగానే వాడికి ముందు పదివేలూ ఇవ్వాలి' అని.

తూర్పుదిక్కున తెల్లగా అవుతున్నది. కోళ్ళు గొంతెత్తి కూస్తున్నయ్! చల్లగా చిరుగాలి వీస్తూ ఆహ్లాదకరంగా వుంది. శ్యామల లేచి వెనుక గుమ్మం దగ్గర చీపురుతో వూడుస్తున్నట్లు శబ్దం వినిపిస్తున్నది.

అప్పటివరకూ అలాగే కొడుకు దగ్గర కూర్చుని అతని మొహంలోకే చూస్తూ వుండిపోయాడు లక్ష్మీపతి. ఆ కంటి తనే వాకిటి రెండుపార్లు తనని తాను మూసుకోవటానికి ప్రయత్నించాడు కాని అతని ప్రయత్నం నెరవేరలేదు. చంద్రానికి ఇద్దామనుకున్న పదివేలూ తనదగ్గర లేదన్న నగ్న సత్యాన్ని లక్ష్మీపతి మరిచే పోయాడు.

తిరిగి తెల్లవారింతసి, తను ఎదుర్కొన వలసిన సమస్యలు తిరిగి ఎదురు నిల్చాయని లక్ష్మీపతి భయపడలేదు.

అతనో, చిన్నదీపం మినుకు మినుకు మంటూ చిక్కటి చీకటిలో వెలిగినట్లు ఆశారేఖ వెల్గుతూంది.

ఏ క్షణాన్నయినా తనడబ్బు అందుకుంటాడని అప్పుడు అన్ని సమస్యలూ సవ్యంగా పరిష్కరించబడుతవని లక్ష్మీపతి నమ్మకం. ఆ నమ్మకమే లక్ష్మీపతిని పడిపోకుండా నిలబెట్టింది. ఆ నమ్మకతో చిన్నగోడని నిర్మించుకుని అందులో ఆనందంగా లక్ష్మీపతి వుండేటట్లు దోహదం చేసింది.

కంటకావృతమైన జీవితానికి భయపడ్డ

పెరికివాడై పారిపోకుండా చేసింది. దిగులుతో కుంగి కృశించకుండా నిలబెట్టింది.

కాని అతని ఆశకి ఆధారం ఏమయినా వుందా ? అంటే అవునని చెప్పటానికి సందేహించక తప్పదు. ఏక్షణాన్న వచ్చి ధనలక్ష్మి గుమ్మం ముందు నిలబడి తలుపు తట్టుతుందో అని, లక్ష్మీపతి ఆహ్వానించటానికి సర్వదా సంసిద్ధుడై ఉంటాడు. 'లక్ష్మి', చంచల అని లక్ష్మీపతి నమ్మకం. అవును. లక్ష్మి తల్చుకుంటే అసాధ్యం ఏమి లేదు.

కాని ఆ 'దృష్టి' అందరికీ లేదు. అతని చుట్టూవున్న వాళ్ళలో — ఇంట్లో వాళ్ళు, బయటివాళ్ళూ — లక్ష్మీపతితో సమంగా, భార్య పార్వతమ్మ తప్ప, మరెవరూ అడుగులు వెయ్యటం లేదు. లక్ష్మీపతి కొడుకూ, కూతుళ్ళూ, అల్లుళ్ళూ, అప్పులవాళ్ళూ — అందరున్నూ. పైగా, లక్ష్మీపతి వెనకనే, వికృతమయిన రూపు సంతరించుకుని, 'అతని ప్రతిబింబాలు' యథేచ్ఛగా సంచరిస్తూ నగ్నంగా వికటంగా నవ్వుతున్నాయి. క్రూరంగా చూస్తూ మింగేసేట్టు మీదిమీదికి వచ్చి లక్ష్మీపతిని ముట్టుముడుతున్నాయి, వెనుక నుంచి.

దానికి చంద్రమే నిదర్శనం. లక్ష్మీపతి సంతానంలో మిగతావాళ్ళూ చంద్రాన్ని అనుసరించరనటానికీ ఆధారం లేదు. ఆ సంగతి తెలిసి కూడా లక్ష్మీపతి ధైర్యం సడల లేదు. ఆశ సన్నగిలలేదు. ఏనాటికయినా తన జీవితంలో వెలుగు నిండుతుందనీ, దాని ఎదుట ఆ ప్రతిబింబాలు ఆకృతి పోగొట్టుకుని పరారవుతాయనీ, అంతా తను ఆశించినట్టు ఆనందమయంగా, సుఖప్రదంగా, పరిణమిస్తుందనీ లక్ష్మీపతివిశ్వాసం, ధైర్యం.

ఆ విశ్వాసంతోనే, గట్టిగా వూపిరి పీల్చి, కర్తవ్య నిర్వహణకై ధైర్యంగా లేచి నిలబడ్డాడు లక్ష్మీపతి; లోకాన్ని పూర్తిగా వెలుగు ఆక్రమించుకుంటున్న ఆ తరుణంలో.

'ఒరేయ్! గవర్రాజూ! కొట్టమాకురా. రేపు మానాన్న డబ్బు ఇవ్వగానే, తెచ్చి, నీ కివ్వాల్సిన మూడువందలూ ఇచ్చేస్తానంటున్నానుగా! ఒక్క రోజుకి ఆగలేవా?! డబ్బందగానే నీ బాకీ 'సెటిల్' చేస్తానంటున్నాగా?!' చంద్రం కలవరించాడు.

అది విన్న లక్ష్మీపతి ఉలికిపడ్డాడు.

2000 ఏళ్ల క్రితం కూడా భార్యల కర్చులు ఎక్కువే!

'అతనే పెద్దమనిషయితే ఆమె కింకా ఎక్కువే ఇచ్చే వాడు. ఇది మరీ కనీసపు మొత్తం!'

ఈ మాటలు ఎన్నేళ్ళ క్రితం అన్నవి! నిన్నటివా, మొన్నటివా, ఒక వంద సంవత్సరాల కిందవా? నమ్మండి, నమ్మకపోండి సుమారు 1700 సంవత్సరాల క్రితం భార్యలమీద అయ్యే కర్చులకి సంబంధించిన చర్చలో ఒక అంశం!

చర్చ అయిన దెప్పుడు ? ఎక్కడ ?

ఇటీవలే ఇస్రాయిల్‌లోని రమాట్ అవివ్‌లో ఉన్న కాడ్‌మాన్ నాణ్య పురావస్తు శాలలో జరిగింది. నాతో ఈ మాటలని ఆ మ్యూజియమ్ డయిరెక్టరు అరీ కిండ్లర్ స్వయంగా అన్నారు 'మిష్నా వెలలు' అనే ప్రదర్శన మమ్మల్ని ఈ పురాతన వస్తు చర్చలో దించింది.

—ఒక రొట్టె ఒక పొండియాన్; ఒక వనితకి ఏడాదికి కావలసిన వస్త్ర వ్యయపు మొత్తం, 12.5 సెలయిమ్...

ఇలా ఉంది జాబితా.

'ఇప్పట్లాగ ఒక వారం పది రోజుల్లో తిరిగి వచ్చేసేవాడా భర్త? జెట్ విమానాలు అప్పుడెక్కడున్నాయి? సంవత్సరం పట్టినా పట్టవచ్చు. అందుకనే మిష్నా భర్త పర్యటనలు చేస్తున్నప్పుడు భార్య అలంకరణలకి కూడా ఎంతకావాలో వివరంగా చెప్తుంది,' అన్నారు శ్రీ కిండ్లర్.

—ఒక ఎద్దు, 25 సెలయిమ్, అని ఉంది పద్దులో.

చరిత్ర మళ్ళీ మళ్ళీ ఒకే విధంగా నడుస్తుందంటారు. ఆ పాతరోజుల్లో కూడా భర్త మరీ పొదుపు పాటిస్తే భార్య వస్త్రాలంకరణ ఆ మాత్రంగనే ఉండి ఉండేది.

అప్పటి ఆదాయాలు, వెలలు

చరిత్రకారులు అప్పటి ఆర్థిక వివరాలు చాలా చెప్పగలుగు తున్నారు. రొట్టెలు తయారు చేసేవారు ఒక రోజులో తమ భార్యలు సంవత్సరం పాటు చక్కగా బట్టలు కొనుక్కునేందుకు సరిపోయే మొత్తాలు సంపాదించుకునే వారుట. అయితే ఈ మొత్తాలు 'సరిపోవటం' అనేది ఆడవారి అభిప్రాయాల మీదకూడా ఆధారపడి ఉంటుంది కదా !

నాణేలు, బరువులు, ముద్రలు, చివరికి కాగితం, డబ్బు కూడా అప్పటివి ఉన్నవి, ఈ పురావస్తు ప్రదర్శన శాలలో ప్రదర్శించారు. 1962 లో సుమారు 6000 వస్తువులతో ప్రారంభం అయిన ఈ మ్యూజియమ్ (శ్రీ లియోకాడ్‌మాన్ తన నాణేలని దీనికి దానం చేశారు) నేడు 30,000 వస్తువులు కల ప్రదర్శనశాల అయిపోయింది.

ఇస్రాయిల్‌లో నాణేలు నేలమీద దొరికితే దొరికినవారు ఉంచుకోవచ్చు. కాని, తవ్వి మాత్రం తీసుకుంటే ప్రభుత్వానికి ఇచ్చెయ్యాలి.

ఇస్రాయిల్‌లో నాణేల సేకరణకి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారు. దీని వల్ల చరిత్ర పరిశోధన బాగా ముందంజ వేస్తోంది. అంతేకాదు, ఈ నాణేలకి పెద్ద నమూనాలు చేసి, వాటిని గోడలమీద అలంకరణలుగా తగిలించుకోవచ్చు.

నాణేలు చరిత్ర పరిశోధనకి, సాంస్కృతిక ప్రచారానికి, ఆర్థిక ప్రగతికి —ఎన్నిటికో పనికి వస్తాయి! కాడ్‌మాన్ ప్రదర్శనశాల సుమారు 17, 18 శతాబ్దాల క్రితం ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుపుతోంది—భార్యల మీద భర్తలు చేసే కర్చుల వివరాలతో సహా !

— హెల్గా డమాసే

చిన్నప్పుడు ఎప్పుడో ఒక పాఠశాల పుస్తకంలో చదువుకున్నది యిది—

'గడుసుదనంబున గాని కార్యముల
గడు మెత్తదనంబున గావింపవచ్చు:

కదిలించి అమృతాన్ని తాగించలేము; కాని మంచి మాటలాడి విషాన్నయినా తాగించవచ్చుననే సామెత ప్రసిద్ధంగా ఉన్నది.

మారాము పెడుతున్న పసిబిడ్డను ఊరుకోపెట్టాలంటే బుజ్జగిస్తూ, మంచి మాటలతో సముదాయించాలి. ఆ బిడ్డకు కావలసినది యివ్వాలి. అలాగున చెయ్యకుండా కేకలు వేసి బెదిరించినా, తిట్టినా, కొట్టినా ప్రయోజనం వుండదు.

శత్రువును జయించాలంటే అతనిమీద పగసాధించాలనే సంకల్పం మానుకోవాలి. అతడూ తన దురుద్దేశం తిరస్కార భావం చూపినా, దాన్ని లక్ష్యం చెయ్యకుండా అతనికి ఉపకారం చెయ్యడానికే యత్నించాలి. శత్రువును జయించమంటే అతన్ని ఓడించడమో, చంపడమో కాదు. అతనిలో వుండే శత్రుత్వాన్ని మొదలంటా పెకలించి స్నేహాన్ని అంకురింపచేయాలి. తన్ను ద్వేషించేవారికి ఉపకారం చేస్తే వారే



బులుసు వేంకటరమణయ్య

శాశ్వత స్నేహితులయి మనస్సు మార్చుకుంటారు.

ఇలా చెయ్యడానికి, తాను పలుగురితోనూ మంచివాడని అనిపించుకోవడం ముఖ్యం. దీనికి అందరితోనూ పొత్తు కుదుర్చుకోడం అవసరం.

ఒక యాత్రికుడు వివిధ ప్రాంతాలకు పోతూ వుండగా ఒకనాడు దారిలో అతనికి మరొక బాటసారి తారసిల్లాడు. కొంత యిష్టాగోష్ఠి జరిగిన తర్వాత బాటసారి యాత్రికుణ్ణి 'అయ్యా! తమ పేరు యేమిటో అడగడం మరచిపోయాము. క్షమించి చెప్తారా?' అని అడిగాడు.


'భద్రయ్య' అని సమాధానం వచ్చింది.

'ముందు మరోమాట లేకుండా వట్టి భద్రయ్య అనేనా మీ పేరు? లేక యిది మీ నామానికి సంగ్రహీకరణమా?' అని మళ్లీ అడిగాడు బాటసారి.

'ప్రస్తుతానికి నా పేరు భద్రయ్యే అనుకోండి. నేను తీర్థయాత్రికుణ్ణి. యాత్రికులు పెరుగున స్వభావం గలవారని వాడుక పడిపోయింది గదా! గృహస్థుల ఆదరాభిమానాలు లేకపోతే మా యాత్రలు సాగడం కష్టం! అందువల్ల—ముందున్న నామాన్ని బట్టి పేరు చెప్పుకోవలసి వుంటుంది. అక్కడ శైవులు ఎక్కువ సంఖ్యలో వుంటే నా పేరు వీరభద్రయ్య అవుతుంది. శైవులు కాక వైష్ణవులే అధిక సంఖ్యలో వుంటే నేను రామభద్రయ్యను కాగలను. ఏ భద్రయ్య అయినా నాకు సమ్మతమే! శివకేశవు లిద్దరూ మాకు సమానులే! అక్కడ వైష్ణవుల బలగం ఎక్కువ వుంటే నామం పెడతాను; శైవుల ప్రాబల్యంవుంటే విభూతి ధరిస్తాను. మనం ఏ వేషం వేసినా, దానివల్ల ఇతరులకు నొప్పి కలగకుండా వుండాలి; మన కార్యం జరగాలి. మన పని జరగడానికి అవలంబించే మార్గం మంచిది కావాలి. ఆ మంచిని కొని తెచ్చుకోలేము.

మనం అందరితోనూ కలిసి మెలిసి ఒకరిని నొప్పించకుండా వున్న పక్షంలో మన ప్రయత్నంలో లోపం వున్నా, ఆ పని జరిగిపోతుంది. మనం కోరకుండానే జనం పూనుకొని ఆ పనిని సాధిస్తారు. ఇది లోకానుభవం వల్ల నేను గ్రహించిన విషయం' అని యాత్రికుడన్నాడు.

బాటసారికి ఈ మాటలు విని తన కళ్లు తెరిచాయి. యాత్రికుని బుద్ధిని అతడు ఎంతో మెచ్చుకున్నాడు.



మీ పడకగది సౌందర్యానికి—

బిన్‌టెక్స్

స్టాండర్డ్ & జకరాండా పక్క దుప్పట్లు

బిన్‌టెక్స్ స్టాండర్డ పక్క దుప్పట్లు జకరాండా పక్క దుప్పట్లు అందంగా మేళవింపబడిన డిజైనులలో లభిస్తాయి. పడకగది సౌందర్యానికి క్రొత్త ప్రమాణాన్ని తెచ్చి పెడతాయి.

పొదుపుగా దిట్టంగా చాలాకాలం మన్నే నూలు దుప్పట్లకు బిన్‌టెక్స్ 9 ఒ. క్లాత్ మరియు అందంగా రంగువేయబడ్డ కార్బికాన్ దుప్పట్లలో నచ్చినవి తీసుకోండి.

5 సైజులు 30 అందమైన డిజైనులలో



బిన్‌టెక్స్—విశిష్టతకు పరీక్ష కావింపబడిన బట్టలు
బిన్నీ & కో లిమిటెడ్ వారి పురస్కరణ, అమ్మకము



మీకు కావలసిన బిన్‌టెక్స్ బట్టలు అనుమతితో ఈ సైనుబోర్డును ప్రదర్శించే బిన్నీ స్టాకిష్టుల వద్ద కొనండి.



జరిగిన కథ

కృష్ణమోహన్‌కి కళ్ళు కనిపించవు. భర్తే దైవంగా కృష్ణమోహన్‌ని పూజిస్తూ అతని ఆదరణలో మురిసిపోతూవుంటుంది భానుమతి. కృష్ణమోహన్ చెల్లెలు మాధవి, ఆమె ఎంతో అన్యోన్యంగా వుంటుంటారు. కృష్ణమోహన్ కళ్ళు పరీక్షించే నిమిత్తం తమ్ముడు సారథిని రప్పిస్తుంది భానుమతి. ఆపరేషన్ విజయవంతమవుతుంది. కృష్ణమోహన్‌కి కళ్ళు వస్తాయి. సారథి, మాధవి అన్యోన్యతని కనిపెట్టి వారిద్దరికీ వివాహం జరిపిస్తుంది భానుమతి. క్రిష్ణమోహన్‌కి సినిమాల్లో పాటలుపాడే ఛాన్సు లభిస్తుంది. అతనికి మేరీతో పరిచయమవుతుంది. భానుమతి కనిపెట్టి అతన్ని మెత్తగా మందలిస్తుంది.

9

మధ్యాహ్నం మాధవి నిద్రపోతోంది. హాలులో వెంకటామయ్యగారు భాగవతం చదువుకుంటున్నారు.

భానుమతి గదిలో పడుకునివున్న భర్త దగ్గరకెళ్ళి అన్నది. 'జరిగిపోయిన దాన్ని తలుచుకుని తల బద్దలు కొట్టుకోవడం నా ప్రకృతికి విరుద్ధం—' కొంచెం ఆగి ఎప్పటిలా శాంతసహజ స్వరంతో అన్నది.

'మాధవికి అనుమానం జనించకుండా చూడగలరని భావిస్తున్నాను. తెలియనీ అంటే నేనేమీ అడ్డుచెప్పను. తరువాత మామగారు విని ఏమవుతారో చెప్పనవసరం లేదనుకుంటాను. మిమ్మల్ని సర్వస్వంగా భావించిన ఆ పితృహృదయం ఎంతగా విలవిలలాడిపోతుందో మీకు తెలుసు.'

అతడు కిమ్మనలేదు. ఆమెవంక చూడాలని అనుకున్నాడే సిగ్గుతో, అవమాన భారంతో తలను దించేసుకున్నాడు.

మాధవి సాయంత్రం భానుమతిని ప్రశ్నించింది.

'వదినా! నా మనస్సులో ఎందుకో అవ్యక్తమైన భావం బొంగరంలా తిరుగుతోంది ఆ మేరీని చూసినప్పటినుంచి. నువ్వు లేనప్పుడుకూడా వచ్చి అన్నయ్యతో కలిసి వుండగలిగినంత చనువుందా ఆమెకీ ఇంట్లో? అమాయపడుతున్నానని అపార్థం చేసికోకు.'

ఆమె మాటల్లోని గూఢార్థాన్ని గ్రహించింది భానుమతి.

'కొందరు అనుమతి లేకుండానే చనువు తీసుకుంటారు. కాకపోతే మేరీ మరి కొంచెం ఫార్వర్డ్. అసలు వాళ్ళ కుటుంబ సభ్యులంతా ఎంతో సోషల్‌గా వుంటారట. అని అన్నారు మీ అన్నయ్య' అన్నది భానుమతి చివరిమాటల్ని ఒత్తిపలుకుతూ.

మాధవి సమాధానం విని మౌనంగా వుండిపోయింది.

కృష్ణమోహన్ మునుపటిలా చెల్లెలితో ఆప్యాయంగా, వాత్సల్యంగా మాట్లాడలేకపోతున్నాడు. అందుకు అనర్హుడనేమో అన్న భావం అతనిని సంకోచంతో వూపివేయసాగింది. సాధ్యమైనంతవరకు ఆ, వూ, ఆం తోనే సంభాషణ ముగిసేట్లు జాగ్రత్త వహించుతున్నాడు.

మాధవి అసలు అన్నముఖం చూడనే లేదు తలెత్తి పూర్తిగా వచ్చినప్పటినుంచి.

ఎంతో సరదాగా నవ్వుతూండే అతడు మాధవి వున్న పదిరోజులూ మూగవానికన్న హీనంగా వుండిపోయాడు. అసలు ఇంట్లో అతడు వున్నదీ లేనిదీ తెలియడమే లేదు.

తర్వాత పదిరోజులకు సారథి వచ్చాడు. అతనితో అన్నది మాధవి.

'అన్నయ్య మారిపోయాడు.'

విస్మయం నిండింది సారథి నేత్రాల్లో.

'ఏం? ఏమయింది మాధవీ? అక్క ఏమైనా చెప్పిందా?'

'మిన్ను విరిగి మీదబడినా వదిన మనస్సులోని బాధను మరొకరికి విప్పి చెప్పుకోదు. నాకే అనిపించింది' అని మేరీవచ్చిన సంగతి క్లుప్తంగా వివరించింది.

'ఏమో మీ మగవాళ్ళను నమ్మకూడదు' అన్నది చివరలో.

'అబ్బా! ఆడవాళ్ళని నమ్మనవ్వన్న మాట!'

'ఏం నమ్మినమ్మి మీరారు చెడిపోయారా?'

'మరేమయ్యా నంటావ్? నీమూలాన సదా హాయిగా ఫారిన్‌లో వుండిపోవలసిన వాడిని ఇక్కడ మరొకరి క్రింద 'సర్' అంటూ నమ్రతగా వుండవలసి వచ్చింది. మరి కొన్నాళ్ళపోతే 'పాప ఏడుస్తోంది. కాస్త ఎత్తుకోండి' అని అమ్మగారు హుకుం జారీచేస్తారు. చేయడమే తడవుగా ఇంకా సేవకుడు 'చిత్తం', అంటూ సెలవివ్వాలి' అన్నాడతడు నవ్వుదాచుకుని.

'ఇప్పుడు ఇంకా ఇంజాటమంతా ఎందుకు? వెళ్ళిపోవచ్చుగా? నేనేమయినా కట్టి వేశానా?'

'అమ్మబాబో! అంతపని! అక్క చెవులు మెలిపెడ్తూ మరి తీసుకు రాదూ!' భయాన్ని నటించాడు సారథి.

మాధవి నవ్వుకుందతని మాటలకు.

అయిదారు రోజులున్న తర్వాత మాధవి హైద్రాబాదు ప్రయాణమయ్యింది.

వెళ్ళేముందు అన్నను ఒంటరిగా పిలిచి అన్నది.

'ఏ మధురమూర్తి వలన మనిషిగా నిలబడగలిగావో ఆ ప్రేమపూర్ణహృదయాన్ని వంచించే పక్షంలో నీకు లభించేది శూన్యమే నని జ్ఞాపకముంచుకో.'

మాధవి మాటల్లోని భావం అతని హృదయాన్ని విస్ఫురవ్వాలా చురుక్కు మన్పించింది.

మాధవి తండ్రినికూడా తీసికొని వెళ్ళిపోయింది.

తరువాత నిశ్శబ్దానికే నిలయంలా కులులా గృహంలోని ఇల్లాలి హృదయం.

మనస్సున మనస్సయి, తాను తానిలా మనలిన ఆ అనురాగమయ దంపతుల హృదయాలిపుడు మాటాడుకోవడమే మరచి పోయాయి.

అతడు ఉద్యోగానికి వెళ్ళాన్నాడు, వస్తున్నాడు. ఒక్కొక్కరోజున చీకటులలము కూడిన తిరిగి ఇల్లు చేరేసరికి. తరువాత ఎవరి పనిలోవారు నిమగ్నులయ్యేవారు.

అతడేదో వ్రాసుకుంటూండేవాడు. శాంతమతి వంట ముగించి పుస్తకం చదువుతూ కూర్చుంటుంది.

రెండు నెలలు గడిచిపోయాయి. ఆ రోజున అన్నాడతడు—


'బొంబాయి వెళ్ళవలసిన పనుంది. వారం రోజులు పట్టవచ్చు రావడానికి. ఎలిజబెత్‌ను సాయంగా రమ్మంటాను పడుకోడానికి'

'ఎందుకు? క్రిందవాళ్ళ శశికళవస్తుంది లేండి' అన్నది శాంతమతి.

అతడారోజునే ప్రయాణమై వెళ్ళిపోయాడు.

అతడు పెట్టిన గడువు దాటిపోయింది. తరువాత రెండురోజులయినా రాలేదు...

జోసఫ్ గారింటికి వెళ్ళి కబురు తెలు



...వాలని అనుకోలేదని చెప్పింది భాను మతి.

తలుపు తట్టబోయింది. లోపల తనను గురించే చర్చించుకుంటున్నారిద్దరు. ఆగి వినసాగింది భానుమతి.

'భానుమతిగారికి తెలియునా ఎలిసీ ?' అని జార్జి కంఠం.

'ఏమిటి?' ఎలిసీ స్వరం అది.

'అదేమిటి, కృష్ణమోహన్‌లు బొంబాయి వెళ్ళిపోయారని, చర్చిలో వివాహం కూడా చేసుకున్నారని'

'తెలిసి మాత్రం ఏం చేస్తుంది? ఆవిడకు మహాగర్వం. మంచిపనే జరిగింది.' ఎలిసీ స్వరం కక్షతో మెలికలు తిరిగింది.

'నాట్ ఎలిసీ! నువ్వామెను అర్థం చేసికో లేదు. మనుషుల్లో పుట్టిన దేవత ఆమె' అన్నాడు జార్జి. పరిహాసంగా పెద్దపెట్టున నవ్వుతోంది ఎలిజబెత్.

భానుమతి ఇక నిలబడలేక పోయింది. హృదయం పగిలి పోతుందేమో అన్నంత వేగంగా స్పందిస్తోంది. కళ్ళముందు వున్నదంతా అంధకారమే వ్యాపించింది. ఎలాగో ఇల్లు చేరింది.

గదిలోకి వెళ్ళి భర్త ఫోటో వంక చూసింది. వెంటనే కుప్పలా కూలిపోయింది మంచంమీద. ఎంతో సేపటికి లేచి కిటికీ తెరిచింది.

ఆ గాఢాంధకారంలో ఒంటరిగా నిలబడి వింతో నిశ్శబ్దంగా ఆ అనురాగపూర్ణ హృదయం వెలికి తన హృదయాంతరాళ విశేషించు కుంటుందోగాని గాలీ అంత నిశ్శబ్దంగానే వింటున్నారు.

కనులనుంచి అశ్రుబిందువులు జారిపడు తున్నాయి ముత్యాల్లా.

ఏ మధుర మమతా పూర్ణ హృదయం తింత మహావంతో ఒక వ్యక్తి జీవిత పథంలో నవ్వులు పండించిందో అతడంత కృతఘ్నంగానూ, మూర్ఖంగానూ, కఠినంగానూ ఆ హృదయాన్ని ముక్కలు ముక్కలుగా ఛిందించి మరీ పరిత్యజించి పోయాడు.

వ్యామోహం అన్న మరోకటంత విలక్షణ్యంగా హృదయాన్ని దుఃఖంలో ముద్దలు చెయ్యదు.

కాటుక రేఖలు కరిపోతున్నా అగాధ దుఃఖవారిధినుంచి తల ఎత్తనే లేదా శోకము.

'భానుమతీ! భానుమతీ!' అన్న పిలుపు విన్పించి లేచి అశ్రుసిక్త నయనాలను చెంగుతో వత్తుకుని బయటికి వచ్చింది.

వచ్చింది శ్యామల—

భానుమతి నిర్లిప్తంగా చూస్తూండి పోయిందామెవంక. ఎందుకు వచ్చావని ప్రశ్నించనూ లేదు. స్నేహితురాలు హఠాత్తుగా వచ్చినందుకు ఆశ్చర్యమూ ప్రకటించలేదు.

'నీ ఆరాధ్య దైవం ఎంత ఘనకార్యం చేశాడో విన్నావా?'

శ్యామల స్వరం నిప్పులు కురిపించింది.

'విన్నాను శ్యామా!' అన్నదామె [illegible] నయనాలను పైకెత్తి శాంతంగా.

శ్యామల విస్మయాతిశయంతో నిర్ఘాంతపోయి చూస్తూండి పోయింది.

ప్రపంచంలో దుఃఖాన్నంతా సహజంగా, నిశ్శబ్దంగా భరించగలిగిన ఆ గంభీర హృదయానికి ఆమె [illegible] నమస్కరించింది మనస్సులో.

'నీ కెలా తెలిసింది?' ప్రశ్నించింది భానుమతి.

'నీ పెళ్ళికి వచ్చిన నెక్లెస్ ఇప్పుడు బొంబాయిలో వుంది. మొన్న చర్చినుంచి వస్తుంటే వీళ్ళిద్దరూ పూలమాలలతో ప్రత్యక్షమయ్యారు. ఇదేమిటని ప్రాకింది నాకు.' అన్నది శ్యామల.

శ్యామల అగ్నిజ్వాలలా దహించుకు పోతోంది ఆ విషయం తలపుకు రాగానే.

పూర్ణ సౌందర్యంతో దీప్తివంతంగా మెరిసిపోయే భానుమతి వదనం ఇవాళ దుఃఖఛాయలతో కళావిహీనమై పోయింది.

'మానవ ఔన్నత్యాకర్షణే జీవితాన్ని ధన్యం చేయగలదన్న భ్రమతో వున్నట్లు లైన వాళ్ళను ఘనంగా శిక్షించే శాసనం వున్ననాడే మానవజాతి నాగరికతా, ప్రగతి అన్న మాటకు విలువ నిలవగలుగుతుంది.'

శ్యామల ఆవేశంతో ఊగిపోయింది.

'పొరబడుతున్నావు శ్యామా! శిక్షించ దలచినంత మాత్రాన భ్రమ తొలగిపోదు. క్షమా వశే—'

'అనుచితమూ, అసంబద్ధమూ అయిన తప్పెవరు చేసినా క్షమించాలని భావించడం కూడా అనుచితమే' ఆవేశం పొంగుకు వచ్చింది శ్యామల మాటల్లో.

'ఇలా హద్దులు మీరేవాళ్ళ కోసమే కోర్టులూ, చట్టాలూ వున్నాయని జ్ఞాపకం వుంచుకో!' అన్నది తిరిగి శ్యామల. భానుమతి శ్యామలవంక చూసింది. చిన్నగా నిట్టూర్చి అన్నది.

'ఆవేశపడుతున్నావ్ శ్యామా! నిష్కల్మ ప్రేమను పిపాస తన్నంతా వాళ్ళ హృదయాల్ని మథనం చేస్తే చట్టం ఏం చేస్తుంది? ప్రేమకు మూలం మనస్సు. శాసనం మనస్సును బంధించలేదు.'

'అయితే వాళ్ళను క్షమిస్తానంటావ్? వాళ్ళు చేసింది మంచిపనయితే—'





'అది అనవసరంగా కాదు? అది అవి శిక్ష అనుభవిస్తోన్నాదం. ఎవరో ఒక్కరు మన్నవాసియున్నైన వేదనతో విలువలేని వరి స్థితి చెప్పక వస్తుంది. ఆ క్షణాన కాలు న్నుంది ఎంతగా దిగజారిపోయింది' అన్నది భానుమతి శాంతంగా. శ్యామల మనస్సు దుఃఖపూరితమై పోయింది. స్నేహితురాలి కంటితో ధ్వనించిన విధ్యుకారానికి.

'భానూ!' స్నేహం వెల్లి విరిసిందా పిలుపులో. క్షణమాత్రం ఆగి ఆమె ఒడిలో తలవుంచుకుని అన్నది—

'నువ్వేమీ అన్యాయిత్వంటే...' అప్పైన ఆ మధుర స్నేహమయి స్వరం దుఃఖంతో నిండిపోయింది. భానుమతిని కౌగిలించుకుని ఏడ్చుపోగిం దామె.

భానుమతి, శ్యామల తలను నిమురుతూ నిశ్శబ్దంగా రోదిస్తోంది.

'ఇలా చూడు! లే శ్యామూ!' అన్నదామె కొంతసేపటికి దుఃఖాన్ని దిగమింగి.

అశ్రుపూర్ణములయిన నేత్రాలను పైకెత్తింది శ్యామల.

'భానూ!'

'శ్యామూ!'

ఆవేదనతో ఆ స్నేహపూర్ణ హృదయాలు దుఃఖసాగరంలో మునిగిపోయాయి.

ఆ శోకపూరిత నిస్తబ్ద వాతావరణం నుంచి తేరుకుని అన్నది భానుమతి.

'మధుర స్నేహబంధంతో బంధింపబడిన జీవితంలో ఏ అన్యాయిత్వమూ అడుగు పెట్టలేదు శ్యామూ!'

శ్యామల కళ్లు తుడుచుకుని అన్నది.

'భానూ! నాకీ ప్రపంచంలో ఇద్దరే ఆత్మీయు లున్నారు. అమ్మా, నువ్వూ! అమ్మ కూడా ఒకప్పుడు ఇలాగే, ఇంత ఘోరంగానే పరాభవింపబడింది.

అక్కయ్య పెళ్లి అప్పటికి నాలుగు రోజులే వుంది. అయినా అన్నయ్య ఏమీ కొనలేదు. ఉన్నదంతా అన్నయ్యకే ఇచ్చిన అమ్మకు ఏం చేయాలో పాలుపోలేదు. ఆరాత్రి అడిగింది.

'ఏమిటిరా నువ్వంటున్నదు? మహా వైభవోపేతంగా వివాహం జరిపించాలనా నీ వుద్దేశ్యం. నాకు ముగ్గురు పిల్లలున్నారని జ్ఞాపకం వుంచుకో. అసలు డబ్బేది కొనడానికి. మూడువందలున్నాయి.' అన్నాడు అన్నయ్య.

అమ్మ ఏనాడూ అనవసరమైన ఆర్భాటాలూ, ఆడంబరాలూ కోరదని వాడికి తెలియనప్పుడు ఆ మూలికలూ కోర్కెలే తెలుసు. అలా చేసినట్లయితే మూలిక ప్రాణంతి. అదెలా సాధ్యమయ్యేది? ఒక్క రాత్రిలో అన్నయ్యకు తమవు చెప్పింది పెళ్లి కొడుకు. తమరూ కానిరోజున్నా విశ్వ

ఉత్తరాలు రాసేవారికి మనవి: ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి! కాగితానికి ఒకవయిపునవే రాసి ఉండాలి. రాసినవారి పేరు, చిరునామా తెలుగు అక్షరాలలోనే రాయాలి. వీలయినంత దాకా ఇంగ్లీషు, ఇతర భాషల అక్షరాలు వాడవద్దని లేఖకులకి మనవి చేసుకుంటున్నాము. (సం)

రాగమయి

సంతో. కానీ...కానీ అన్నయ్య డబ్బుమనిషి అయిపోయాడు.

'అయితే మూడు వందలతో పెళ్ళి జరిపించుతానన్నమాట. నీపెళ్ళి అలాగే జరిగిందేమో కాస్త జ్ఞాపకం తెచ్చుకోరా!' అన్నది అమ్మ.

'చూడండత్తయ్యా! ఎలా అంటుందో! నాపిల్లలూ నేనూ సర్వనాశనమై పోయినా సరే దానిపెళ్ళి ఘనంగా చేయాలట. ఇన్నేళ్ళు వచ్చినా నీకింకా పొదుపు తెలియదెందుకని? చూడండి మామగారూ!'

అంటూ అత్తామామలకు విన్నించాడు తన ఆవేదనంతా.

బి. ఎ. వరకు ఎంతకష్టపడి చదివించిందో వాడికి తెలియదు. ఎందుకు చదివించిందో తెలుసుకోలేని మూర్ఖుడుగా మారి పోయాడు. ఎంత పొదుపుగా వుంటే వాడీనాడు ఒక యింటివాడయ్యాడో గుర్తించలేక పోయాడు.

'నువ్వు నాదగ్గరేమీ లేదన్నా బాధపడక పోయేదాన్నిరా! కానీ నీ అత్తామామల ముందు అవమానించావ్, 'నన్ను నోటికివచ్చినట్లు మాట్లాడి— సరే నీకూ తెలిసి వస్తుందిలే నాబాధ ఒకనాటికి' అని అమ్మ కంట తడిపెట్టుకుంది. తర్వాత తిన్నగా యింటికి వచ్చేసి యిల్లు తాకట్టుపెట్టి పెళ్ళి జరిపించింది.

ఆ అమ్మ కరువై ఆర్థికంగా చితికిపోయి అసహాయపరిస్థితిలో వుండగా నువ్వు నన్ను కాపాడావు. నీ సహాయంవలన బతుకు గల్గాను. నీస్నేహం మూలాన బ్రతుకగల్గాను మనిషిగా. అందుకే నీకేమన్నా అయిందంటే నా మనస్సు తల్లడిల్లి పోతుంది.' అన్నది శ్యామల.

భానుమతి మౌనంగా వుండిపోయింది. శ్యామలే అడిగింది తిరిగి.

'హైద్రాబాద్ వెళ్తావా ?'

'నే నక్కడికి రాలేను శ్యామూ! ఈ దైన్యస్థితిలో నన్ను చూసి మాధవిగుండెలు తరుక్కుపోయేటట్లు విలపిస్తుంది. మావగారు చిత్తక్షోభ పడమకోలేక లోలోన కుమిలి కుమిలి ఏడుస్తారు. శాంతి విదు రుడవుతాడు. వద్దు శ్యామూ! ఆ హృదయ విదారక దృశ్యాలకు నేను కారణంగా లేను'

'మరి ఎక్కడికి వెళ్తావమని—' ఆమెకు తెలుసు: భానుమతి తనదగ్గర వుండిపొమ్మని ఆహ్వానించినా అంగీకరించదని. తనబాధను మరొకరు పంచుకుని విలవిలలాడిపోవడం ఆ మధురానురాగమయి కేమాత్రమూ నచ్చదు.

'అమ్మ దగ్గర కెళ్తాను. మనస్సు కొంత వూరడిల్లుతుంది.' అన్నదామె గంభీరంగా.

శ్యామల సందేహించింది ఏదో అడగబోయి.

'నీ సందేహం గ్రహించాను శ్యామూ! అమ్మకు అక్షరంకూడా చెప్పలేను. ఈ జీవిత సంధ్యాకాలంలో అమ్మను బాధతో కుమిలిపోనియలేను' అన్నది భానుమతి.

తరువాత ఆమె లేచి లోనికి వెళ్ళింది. ఇల్లంతా అస్తవ్యస్తంగా వుంది. ఆ గృహంలోని ప్రతి వస్తువూ ఆమెను పరిత్యజించినట్లే కన్పిస్తోంది. కిటికీ తెరిచి వుండడం వలన గాలికి బయటినుంచి దుమ్ము వచ్చి మంచంమీదపడి దుప్పటిని మురికిగా చేసింది. తలగడ ఒకటి క్రిందపడివుంది. పిచ్చుకగూడు ఒకటి డ్రెస్సింగ్ టేబిల్ మీద పడివుంది.


వంటయిల్లు మరీ చిందరవందరగా వుంది. పిల్లి బోర్లించింది గాబోలు. అన్నం గిన్నె బోర్లపడింది. పెరుగు క్రింద ఒలికిపోయింది. గాజు గ్లాసొకటి ముక్కలు ముక్కలయ్యింది.

'నా హృదయం కూడా యిలాగే వుంది శ్యామూ!' అన్నది భానుమతి విషాదంగా నవ్వి, అస్తవ్యస్తంగావున్న యింటి స్థితిని చూపించింది.

రెండు గంటల్లో అన్నీ [illegible] స్నానంచేసి వచ్చేసరికి ప్రొద్దుగూకింది. అద్దె యిచ్చివేసింది. సామానంతా ఇక్కడే వుంచనివ్వమని ఆయన వస్తే అప్పగించమని చెప్పింది.

ఏదో అవ్యక్తమైన జిజ్ఞాస ఆమె హృదయంలో బొంగరంలా తిరుగుతోంది. మరునటిరోజునే శ్యామలతోపాటు ప్రయాణమై వెళ్ళిపోయింది.

(ఇంకా ఉంది)



కీర్తితో తలవాచిన ఓ రచయిత్రి ఒక ప్రముఖ విమర్శకుని దగ్గిర నిలబడి కబుర్లు చెప్తోంది. తల పండిన ఆ పెద్ద మనిషి ఆమెగారి ఏ మాటకు ఈ జవాబు చెప్పేడో గాని ఆ చెప్పిన జవాబిది: 'అమ్మాయి, నీ గురించిన చెడ్డ విమర్శను అసలు పట్టించుకోనంటావేం మరి మంచివి మాటుకు ఎందుకు నిజం అనుకుంటావు?' హతోస్మి! గాలితీసిన బెలూనులాగా గర్వం తగ్గి తప్పుకోవలసిన పరిస్థితే అది ... ఇదొక పదునైన విమర్శ. సరదాగా వేళాకోళం చేస్తున్నట్టు చెప్పడం. దీనికి సమాధానం కూడా అలాగే ఉండాలి— చేతనయితే తగిన జవాబు దొరక్కపోతే అందంగా హుందాగా ఆ విమర్శను ఒప్పుకుని ఊరుకోవడం మంచిది. విమర్శ కొంచెం బాధపెడితే అది పట్టించుకోక పోవడమే. మనకు మంచి చేసే మందు చేదుగా ఉందని మానేస్తామా? అలాగే మనకి ఉపయోగించే విమర్శ కొంచెం బాధపెట్టినా ఒప్పుకోవడం మంచిది.

కొందరుంటారు. ఎవరేనా ఏదేనా మాటచెప్తే చాలు మండిపడడమో సవ్యాపసవ్యంగా సమాధానం చెప్పడమో చేస్తారు. అది అర్థంలేనిపని. ఎందుకంటారా? అవ కించంతేనా ఆ విమర్శలో నిజం ఉండబట్టే కదా అంత కోపం రావడం? తమ కవచంలోని బలహీనత కనిపెట్టేనందుకే కదా అంతకోపం రావాలి?...అది గుర్తించి ఆ బలహీనతని తొలగించే ప్రయత్నాలుచేయాలి గాని ఆవేశపడి...మీ కెందుకు? నేనిలాగే— అంటే ఫలితాలు అనుభవించేది ఎవరు?!

ఔన్నత్యం కల ఎవరేనా సహృదయుల విమర్శలు సహృదయంతోనే స్వీకరిస్తారు. విమర్శించిన వారెవరైనా సరే, ఆ విమర్శలో విలువ ఉంటే తప్పక హర్షించాలి— ఎందుకంటే — అది శక్తితో కూడినది కాకపోవడమే. విమర్శించడం విమర్శింప బడడం ఆ స్థాయిని పట్టి కూడా ఉంటుంది. కొన్ని విమర్శలు చేతులు కాలాక ఆకులు అందించినట్లు నిరుపయోగంగా ఉండిపోతాయి—అది దెప్పినట్టు అవుతుందేగాని విమర్శించడం ఎలా అవుతుంది?...

విమర్శను సహృదయంతో తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. దానిలో మనని నొప్పించడానికి చేసిన ప్రయత్నం ఉంటే— ఇగ్నోర్.

ఒక స్నేహితురాలుగాని, భర్తగాని విమర్శించినప్పుడే పెద్ద చిక్కు... ఎప్పుడేనా భార్యాభర్తలు పబ్లికుగా ఒకరినొకరు విమర్శించుకోడం వినండి. (వినే ఉంటారు! బస్సుల్లో—రైళ్లలో, సినిమాల్లో!) ఒకరి నొకరు నొప్పించాలనే ఎంతసేపూ ప్రయత్నిస్తారుగాని అసలు విషయం తేల్చరు. ఇలాంటి విమర్శలు — అటు విమర్శించిన వారికీ, ఇటు విమర్శింపబడ్డ వారికీ ప్రయోజనం ఉండదు — ఇవి కేవలం — దెప్పి పొడవడం. అందుకే నా స్నేహితురాలొక మాత్రం కనిపెట్టింది — ఎవరినేనా విమర్శించాలని అనుకోడానికి ముందు—అందుకు కారణం ఏమైనా ఉందా అని ఆలోచించమంది — ('ఎందుకంత విమర్శనాత్మకంగా ఉండాలి? ఏదైనా అసూయా? నాకు లేని దేదైనా ఆమెలో ఉందని ఈర్ష్యా?') అలా ఆలోచిస్తే — ఆ విమర్శకి విలువ ఉంటుంది. వాటిని ఎదుటివారు సహృదయంతో ఆదరించి స్వీకరిస్తారు కూడా. అంతేగాని అర్థం పర్థం లేకుండా విమర్శిస్తే అవి ఆడవాళ్ల దెబ్బలాటల్లాగే ఉంటాయిగాని ఉపయోగించవు.

భర్త లెప్పుడూ 'దెప్పుతారు' అంటారే గాని విమర్శించారు అని చెప్పరు భార్యలు ఎందుచేత? అని మా పక్కింటావిడని అడగండి 'ఆ వారికి నేనేం చేసినా అంతే— ఏదో అవాలిగా పెళ్ళాంని!' అని తేల్చి పారేస్తుంది. ఈ ధోరణి ఎందు కేర్పడింది? అని ఆలోచిస్తే...కారణాలు అనేకం కనబడతాయి. ఇంట్లో స్త్రీలలో స్తబ్దతకీ, అసంతృప్తికీ, పేచీలకీ, ఏడుపులకీ, మూగ నోములకీ — అన్నింటికీ కారణం— సహృదయత లేని విమర్శే అంటే తప్పులేదు. అబద్ధం అంతకంటే కాదు. ఓ కథ అచ్చయేసరికీ, ఓ సారి క్లబ్బులో బహుమతి వచ్చేసరికీ, ఓ సారి సంఘ సేవకుల పేరులో పేరు కలిసేసరికి ఎవరు నాకింక పోటీ? అని విర్రవీగే తత్వం ఓ పక్క— 'ఏం చేసిందిలే మహా' అని, రాసింది — మహా గొప్ప కథ అనీ, ఇంట్లో కాలుమీది కాలు తీయదుగాని సంఘసేవ చేసిందిట అనీ, నరికిపారేసే తత్వం ఓ పక్క — ఉన్నంతకాలం— 'ఆ చెప్పొచ్చార్లే' అని విమర్శని కొట్టిపారేయడం జరిగి తీరుతుంది! అలా జరక్కుండానే విమర్శకి దిగేముందు— ప్రశ్నించుకోమంది స్నేహితురాలు— ఏమని! ఈర్ష్యా? అసూయా? ఎందుకని? ●

రంగుమబ్బులు



అభాచంద్

వాళ్ళిద్దరూ ప్రేమించుకోలేదు. ఎలా ప్రేమించుకుంటారు? ఒక కాలేజీలో చదవలేదు. ఒక ఊరిలో నివసించలేదు. దూరపు బంధువులు కూడ కారు. కాకతాళీయంగా ఏ పార్కులోనో, సినిమా హాలులోనో, లేక రైలులోనో కల్సుకోనూలేదు.

ఒకరి ముఖం ఒకరు ఫోటోలోనైనా చూసుకు నెరగరు.

అతనికి దీపావళి కథలపోటీలలో ఏనాడూ ప్రథమ బహుమతి కాదుగదా చివరి బహుమతి కూడా రాలేదు. పోనీ ఏ గేమ్సులోనైనా పాల్గొని విజయం పొందాడా అంటే అతనికి క్రికెట్ గ్రౌండుకీ, ఫుట్‌బాల్ గ్రౌండుకీ ఉన్న భేదం కూడ తెలియదు.

మరి అతని ఫోటో ఎందులోనైనా ఎలా పడుతుంది?

పోనీ ఆమె ఫోటో అతడు ఎక్కడైనా చూశాడా అంటే అలాంటిదీ జరగలేదు.

ఆమె సాంఘిక సంక్షేమ కార్యక్రమాలంటే వాటిలో ఎప్పుడూ పాల్గొనలేదు.

ఏనాడూ నృత్య ప్రదర్శన అంటూ యివ్వలేదు. అసలు ఆమెకు భరతనాట్యం, కథాకళి మొదలైన వాటిల్లో కొద్దిగా ప్రవేశం లేదు.

పోనీ ఏ మంత్రివర్యులో విచ్చేసిన సందర్భంలో పూలమాల వేసినప్పుడు ఫోటో ఏదైనా పేపరులో పడిందా అంటే అలాంటి అవకాశం ఆమెకు రాలేదు. ఆమె స్టేజి అంటూ ఎక్కలేదు, ఎవరూ లేనప్పుడు కూడ.

కనీసం కలలోనైనా ఒకరినొకరు చూసుకోలేదు.

ఒకరినొకరు చూసుకునే అవకాశం ఏదీ?

రాజ్యలక్ష్మికి పెళ్ళయి పోయింది.

ఎలా?

అదీ అంతే!

ఎలా? అంటే ఎవరూ సమాధానం చెప్పలేరు.

* * *

సూర్యుడు పశ్చిమ దిశకు ఒరుగుతున్న సమయంలో మేఘాలు రాగరంజితాలయ్యాయి. ఆ రంగులు నలు దిశలా వ్యాపించి ప్రకృతి శోభాయమానంగా ఉంది. మేఘాలు క్షణం మారుతున్న రంగుల్ని చూస్తూ పరవశించి పోతున్నాడు రాఘవరావు.

“ఏమండీ! కాఫీ తీసుకోండి!” అంది రాజ్యలక్ష్మి వేడి కాఫీ తీసుకొచ్చి.

రాఘవరావు వినిపించుకోలేదు. యింకోసారి పిలిచింది. అయినా అతను యిటు తిరగలేదు.

ఆమె అతన్ని సున్నితంగా కదిపింది. కాఫీ కొద్దిగా తొణికి అతని బట్టల మీద పడింది.

తపోభంగం చెందిన ముని పుంగవుడిలా ఉగ్రుడయ్యాడు రాఘవరావు.

“నీకు బుద్ధుందా లేదా? డిస్టర్బ్ చేయకపోతే కాఫీ అక్కడ పెట్టి పోరాదు” కాస్సేపు ఒంటరిగా ఉండనివ్వలేవా?” అంటూ ప్రక్కయింటివాళ్ళకు వినిపించేంత గట్టిగా అరిచాడు.

చిన్న విషయాన్ని అతను అంత సీరియస్‌గా తీసుకునే సరికి ఆమె బాధ పడ్డది. ఆమె ముఖం మబ్బులు క్రమ్మిన చంద్రుడిలా విషణ్ణమయింది. ఆమె కిమ్మనకుండా లోపలికి వెళ్ళింది. ఇలాంటివి ఆమెకు అలవాటే!

రాఘవరావు వేడి తగ్గిన తరువాత, చల్లారి పోయిన కాఫీ త్రాగాడు. విందుగా ఉన్న రెండో కప్పులో కాఫీ అతన్ని పరిహసిస్తున్నట్లనిపించింది.

* *

ఓ శనివారం సాయంత్రం ఆఫీసునుంచి వస్తుంటే దారిలో కిలకిల లాడుతూ పోతున్న ఓ జంట కన్పించింది రాఘవరావుకి, వాళ్ళు సినిమాకు కాబోలు చక్కగా ముస్తాబై వెళుతున్నారు.

అతని మనస్సు చివుక్కుమంది. అందమైన అమ్మాయి ప్రక్కనుండగా సినిమాకు వెళ్తే ఎంత బాగుంటుందో!

పోనీ రాజ్యలక్ష్మిని తీసుకు వెళితేనో!

ఉత్సాహంతో యింట్లో అడుగు పెట్టాడు. ఆఫీసునుంచి ఎప్పుడూ ఆలస్యంగా వచ్చే భర్త ఆరోజు తొందరగా వచ్చేసరికి రాజ్యలక్ష్మి ఎలా ఊహిస్తుంది?

వంటపనిలో మునిగి ఉన్నదేమో ముఖమంతా జిడ్డు కారి ఉంది. బట్టలు నిండా మరకలు ఉన్నాయి.

ఆమెను చూసే సరికి అతని ఉత్సాహం చప్పగా చల్లారి పోయింది.

రాజ్యలక్ష్మి టిఫిన్, కాఫీ తెచ్చింది.

మెల్లిగా భయం భయంగా అడిగింది.

“ఏమండీ! ప్రేమ సంసారం సినిమా బాగుందట. రాత్రి పక్కింటివాళ్ళు చెప్పారు. ఇవాళ ఆఖరి రోజట. మనం కూడ

వెళదామా?"

ఆమెని ఎగాదిగా చూశాడు రాఘవరావు.

అరికాలిమంట నెత్తికెక్కింది.

"సినిమాలు, షికార్లు ఎక్కువైనాయి మన జీవితానికి. సినిమాకి వెళ్ళకుండా ఉండలేవా? ప్రక్కయింటివాళ్ళు, ఎదురింటి వాళ్ళు వెళ్ళారని మనం వెళ్ళాలా" అంటూ విరుచుకు పడ్డాడు.

ఆమె నిస్తేజంగా అలాగే నిలబడి పోయింది. తన తప్పు ఏమీ లేకపోయినా భర్త అంత కర్కశంగా ఎందుకు మాట్లాడుతున్నాడో ఆమెకు అర్థం కాలేదు.

కాఫీ కప్పు తీసుకొని వెళ్ళింది నెమ్మదిగా.

అతను చూడకుండా కళ్ళు తుడుచుకుంది.

* * *

రాఘవరావు తండ్రి చంద్రశేఖరం గారు లక్షాధికారి. హైదరాబాదులో పెద్ద కాంట్రాక్టరు. ఆయనకు రాఘవరావు ఒక్కడే కొడుకు. అతను క్రమశిక్షణ తప్పకుండా పెంచాడు. ఆయన గీసిన గీటు రాఘవరావు ఎప్పుడూ చెరపడం కాదు గదా దాటను కూడా లేదు. తండ్రంటే అంత భయభక్తులున్నా అతను స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని మరచి పోలేదు!

రాఘవరావుకి మొదట్నుంచీ ప్రేమకథలన్నా ప్రేమ సినిమాలన్నా ఎడతెగని అభిమానం. 'ప్రేమే జగము, జగమే ప్రేమ' అని పాడుకుంటూ కాలం గడిపేవాడు.

ఏనాటికైనా 'ప్రేమించి పెళ్ళాడటం' అతని జీవితాశయం.

సీ. యు. సీ. చదివే రోజుల్లో అతనికి వసంత అనే అమ్మాయితో పరిచయం ఏర్పడింది.వసంత అందంగా ఉండేది. సరదాగా మాట్లాడేది,.ఆమెతో పరిచయం బలమయి ప్రణయానికి దారితీసింది. ఇద్దరూ పెళ్ళి చేసుకుందామనుకున్నారు.

రాఘవరావు తండ్రి అంగీకారం తీసుకొని ఆమెను పెళ్ళి చేసుకుందామనుకున్నాడు. అతనికి తండ్రి ఒప్పుకుంటాడనే ధైర్యముంది. తమతో సమాన స్థాయి హోదా గలకుటుంబం.

కులాలు కూడ వేరు కాదు. చదువుకుంది. పైగా అందంగా ఉటుంది.

తనతండ్రికి యీ విషయం చెబుతామని రాఘవరావు అనుకొంటుండగా ఆమెకు టైఫాయిడ్ రావటం, అది డబుల్ టైఫాయిడ్ కావడం జరిగింది.

జబ్బునుంచీ కోలుకునేసరికి వసంత పీలగా తయారయింది. యిదివరకటి అందం, ఉత్సాహం అన్నీ హరించి పోయాయి. జుట్టు కూడ కొంత ఊడిపోవటంతో ఒక్కసారి ఆమె వయసు పది సంవత్సరాలు పెరిగినట్లుగా కనిపించింది.

రాఘవరావుకి ఆమెమీద ప్రేమ సన్నగిల్లింది. ఆమెను తప్పించుకు తిరగసాగాడు. చివరకు ఆమె చదువు మానుకొని స్వగ్రామం వెళ్ళి పోవటంతో అతని జీవితంలోనుంచి నిష్క్రమించింది.

రాఘవరావు ఎలాగో పీ. యు. సీ.పూర్తిచేశాడు. తరువాత తండ్రి పట్టు దల వల్ల ఇంజనీరింగు కాలేజీలో చేరాడు. ఒ.అమ్మాయిలు కూడ లేని ఎడారిలాంటి యింజనీరింగు కాలేజీలో చదువుతూ ఉన్నా [illegible] అతను తన అన్వేషణ సాగిస్తూనే వున్నాడు.

అతని రూముకెదురుగా ఉన్న మేడమీద జలజ అని ఒక అమ్మాయి ఉండేది. ఆ అమ్మాయి అన్నయ్య రాఘవరావు క్లాసుమేటు. ఆ పరిచయంతో వాళ్ళ యింటికి వెళుతుండేవాడు.

జలజ పీ. యు. సి. చదువుతుండేది. రాఘవరావుతో చాల చనువుగా సరదాగా ఉండేది. ఏవిషయం కావలసినా నిర్మొహమాటంగా అతన్ని అడిగేది.

జలజ పెద్ద అందగత్తె కాదు. కాని ఆకర్షణీయంగా ఉండేది. ఎప్పుడూ అందంగా అలంకరించుకొని ఉండేది. మేకప్పు లేకుండా బయటకు వచ్చేది కాదు.

చిలిపిగా మాట్లాడుతూ, కొంటె చేష్టలు చేస్తూ కవ్వించే జలజకి రాఘవరావు మనసులో ప్రవేశం లభించింది. అది బాగా బలపడి ఒకరిని విడిచి ఒకరు ఉండలేని స్థితికి దారి తీసింది.

ఆమె కుటుంబ వివరాలు అతనికి తెలియవు. ఆవిషయం కదిలించి ఆమెతో పెళ్ళి విషయం మాట్లాడుదాం అనుకుంటున్నాడు రాఘవరావు.

ఒకరోజు జలజ కాలేజీ నుంచి రిక్షాలోయింటికి వస్తుండగా రిక్షా బోల్తాపడి ఆమెకుగాయాలు తగిలాయి.

కొన్నాళ్ళకు గాయాలు నయమైనాయి. కాని కుడికాలు కుంటి అయిపోయింది.

యిదివరకటిలా చిలిపి చేష్టలు, కొంటె మాటలు అన్నీ తగ్గి పోయినాయి.

ఎప్పుడూ ఏదో సీరియస్‌గా ఆలోచిస్తుండేది. చలాకీతనం అంతా పోయింది. అలంకారం మీద కూడ శ్రద్ధ తగ్గింది.

రాఘవరావుకి ఆమె పైన ప్రేమ తగ్గిపోయింది. చివరకు ఆరూము ఖాళీ చేసి వేరేచోట తీసుకున్నాడు.

అతని మనస్సు వికలమైంది. ఎలాగోయింజనీరింగు పూర్తి చేశాడు.

తరువాత పని నేర్చుకుంటానికి మద్రాసులో ఓ 'ఫరమ్'లో చేరాడు. ఆఫరమ్ ప్రొప్రయిటర్ చంద్రశేఖరంగారి క్లాసుమేటు. అందువలన అతనికి ఎలాంటి యిబ్బంది కలుగ లేదు.

తండ్రి ఎన్నో సార్లు పెళ్ళిప్రస్తావన తెచ్చాడు. కాని యేదో సాకు చెప్పి తప్పించుకునేవాడు.

మద్రాసులో జీవితం హాయిగా ఉండేది. ఫ్రెండ్స్‌తో బాగా కాలక్షేపం అయ్యేది. రోజూ బీచ్‌కో, పార్కుకో లేక సినిమాకో వెళుతూండే వారు.

అతని అన్వేషణ సాగుతూనే ఉంది. తనని వలచి వలపించ జేసుకొనే స్త్రీ కోసం అతను పరిశోధించ సాగాడు.

ప్రేమించకుండా పెళ్ళి చేసుకోవటం అంటే అతనికి అనాగరికంగా అనిపించేది. చివరకు ఆ ఊహ కూడ అతనికి బాధ కలిగించేది.

ఒకరోజు అర్జంటుగా బయలు దేరి రమ్మని తండ్రి దగ్గరనుంచి టెలిగ్రాం వచ్చింది రాఘవరావుకి. ఆదరా బాదరా హైదరాబాదు వెళ్ళాడు. అతను వెళ్ళేటప్పటికి పెళ్ళిచూపులు ఏర్పాటు చేశారు.

పిల్ల తండ్రి వెంకటరావుగారు మంచి స్థితిమంతులు. విజయవాడలో ఆయనపేరు తెలియని వారుండరు. మినిషీరియల్ లెవల్‌లో కూడ పరపతి గలవారు.

వెంకటరావుకి రాజ్యలక్ష్మి ఒక్కతే కూతురు. అదీ గాక ఆమె చదువుకొన్నదీ, అందమైనదీ అవటం వల్ల చంద్రశేఖరం గారికి ఆ సంబంధం బాగా నచ్చింది.

రాఘవరావు అభిప్రాయం అడిగాడు తండ్రి. యధాప్రకారం ఏదో సాకు చెప్పి వెళ్ళిపోయాడు రాఘవరావు. కాని యీసారి తండ్రి వూరుకో లేదు.

ఆ సంబంధం గురించి చెప్పింది చెప్పకుండా అరగంట చెప్పారు. ఆ పెళ్ళి చేసుకోవటం వల్ల కలిగే ప్రయోజనాలు, చేసుకోకపోవటం వల్ల కలిగే యిబ్బందులుచెప్పి, చివరకు అతని నిర్ణయం రెండు మూడు రోజులలో చెప్పమన్నాడు.

కాని ఆయన మాటలలో ఆపెళ్ళి చేసుకో వలసిందే అన్న నిర్ణయం స్పష్టమైంది.

తండ్రిని ఎదిరించి మాట్లాడే ధైర్యం అతనికి మొదట్నుంచీ లేదు. అతను ఏమీ చెప్పలేని సందిగ్ధావస్థలో ఉండగా అతని మౌనాన్ని అంగీకారంగా కొన్నాడు తండ్రి.

అతనిపెళ్ళి వైభవంగా జరిగింది.

పెళ్ళి అయిన తర్వాత రాఘవరావుకి ఏదోవెలితిగా అనిపించింది. తన జీవితాదర్శం నెరవేరలేదని అశాంతి, అసంతృప్తి అతన్ని తీవ్రంగా బాధించాయి.

యీ బాధ అతన్ని రాజ్యలక్ష్మికి [illegible] చేసింది.

రాజ్యలక్ష్మితో అతను సన్నిహితంగా ఉండలేక పోయాడు. పెళ్ళైనంత వరకు ఆమెకు కూడా దూరంగా ఉండసాగాడు.

యిద్దరు వేరుగా మద్రాసులో కాపురంపెట్టిన తరువాత కూడా అతనిలో ఎటి మార్పు రాలేదు.

తన బాధ ఆమెతో చెప్పలేదు. పోనీ, ఆమెను సరిగా ఆదరించనూ లేదు.

అతని ప్రవర్తన ఎంత బాధ పెడుతున్నా అతని ఆదరణకి పాత్రురాలు కావాలని శతవిధాలా ప్రయత్నించింది. కాని ఏం లాభం?

* * *

"శ్రీవారికి,

నమస్కారములు

అందరి స్త్రీల లాగానే నాకు కొన్ని కోరికలున్నాయి. ఆశలున్నాయి. అనురాగాన్ని, ఆప్యాయతని అందించే భర్తయితే చాలు నా కనుకున్నాను.

మీ జీవితంలో ప్రవేశించగలిగాను గాని మీ మనస్సులో స్థానం సంపాదించుకోలేక పోయాను. అది నాదురదృష్టం.

తెలిసిగాని, తెలియక గాని నేనేమి అపరాధం చేయలేదు. నాతో మాట్లాడడానికి విముఖత్వం కనపరిచే మీ మనస్సును నేనెలా అర్థం చేసుకో గలను.

ప్రతి ప్రశ్నకు ఏదో జవాబు ఉంటుంది.ప్రతి సమస్యకు ఏ పరిష్కారం అంటూ ఉంటుంది.

నన్ను అనుక్షణం కలచివేస్తున్న యీ జీవిత

రంగుబుడగలు...

సమస్య ఎలా పరిష్కారమవుతుంది?

తీయని కలలతో వైవాహిక జీవితంలోకి ప్రవేశించాను. మీతో మధురమైన క్షణాలు గడపాలని ఉవ్విళ్ళూరాను.

కాని భార్య భర్తలమధ్య ఉండే అనుబంధం గాని, కనీసం మానవుడికి మానవుడికి మధ్య ఉండే ఆదరణకూడా మీదగ్గరనుండి లభించలేదు.

దీనికి ఎవరు బాధ్యులు ?

మధురమైన మమతలతోమాటలతో నిండవలసిన ఉత్తరాలు యిలా ప్రశ్నలతో సమస్యలతో ఉండవలసి వచ్చినందులకు చాల బాధగా ఉంది.

మీకు యీ అభాగ్యురాలి ఆవేదన విసుగు పుటిస్తుందేమో!

మానవ సహజంగా నేనేదైనా పొరపాటు చేసి ఉండవచ్చు. కాని నా పొరపాటేదో చెప్పకుండా మీరు మధనపడుతూ, నన్ను క్షోభపెడుతూ యిలా ఎంత కాలం గడుపుతారు?

నేనేమిచేసి మిమ్మల్ని ప్రసన్నులుగా చేసుకోగలనో సెలవిస్తే ధన్యురాల్ని.

మీ అనురాగానికి, ఆప్యాయతకూ నోచుకోని,

మీ

రాజ్యలక్ష్మి."

ఉత్తరం చదవడం ముగించాడు రాఘవరావు. ఒక్క క్షణంగుండెలో కలుక్కుమంది. ఆఉత్తరం గురించి ఆలోచించకూడదనుకున్నాడు.

కాని మరుపుకు రావడం లేదు. చివరకు జవాబు వ్రాయకుండా ఉండలేక పోయాడు.

'డియర్ రాజ్యలక్ష్మి, నీవు వ్రాసిన ఉత్తరం అందింది. జీవితంలో ఎన్నో ఆశయాలుంటాయి ఏదైనా ఆశయం నెరవేరనప్పుడు కొంత అసంతృప్తి ఆవేదన కల్గటం సహజం.

యిప్పుడు నా పరిస్థితి అలాగే ఉంది.

అందువలన మానసికంగా నేను దెబ్బ తిన్నాను.

పరిహాసానికి కూడ ఎవరినీ బాధించని నేను నీ మనస్సు నొప్పించానంటే నాహృదయం ఎంత గాయపడిందో అర్థం చేసుకోగలవు.

పెళ్ళికి తర్వాత ప్రేమించమని కొందరు సలహా యిచ్చారు. ఎంత ప్రయత్నించినా అది నావల్ల కాలేదు. అదిఒక బాధ్యత అవుతుందేమోగాని, భావన గాదని నా అభిప్రాయం.

అది తప్పని తెలిసిన నాడు తప్పక మార్చుకుంటాను.

యింతకన్నా యిప్పుడు నేనేమి వ్రాయగలను! చేయని నేరానికి శిక్ష ననుభవిస్తున్న నిన్ను చూసి నాకు జాలిలేదనుకోకు. నా యీ అన్యాయాన్ని సహించగలిగావు. అది నీ క్షమాగుణానికి ఉదాహరణ. నా బాధని సహృదయంతో అర్థం చేసుకొంటావని ఆశిస్తూ,

రాఘవరావు"

ఆ ఉత్తరానికి వెంటనే జవాబు వచ్చింది.

ఆత్రంగా చదివాడు.

'శ్రీవారికి,

నమస్కారములు."

మీరు జవాబు వ్రాయరనుకున్నాను. మీ ఉత్తరం చూసి నా ఆనందం ఏమని వర్ణించను!

మన సమస్య పరిష్కారమైనా కాకపోయినా కారణం తెలిపి, ఒక విధంగా నా హృదయభారం తీర్చారు.

నెరవేరని ఆశయాలకు జీవితాన్ని వ్యర్థం చేసుకోవడం అవివేకత అని నేనంటే మీకు కోపం వస్తుందేమో!

నాకు చిన్నప్పటినుంచీ మెడిసిన్ చదవాలని అభిలాష. కాని నేను చదవలేక పోయాను. అందుకోసం నేను ఏ నాడూ బాధపడలేదు.

పెళ్ళయిన తర్వాత ప్రేమించటమంటే అది బాధ్యతలన్నారు. కనీసం బాధ్యత నిర్వర్తించవలసిన అవసరం మీకు ఉందికదా!

వివాహమనేది ఒక పవిత్ర వ్యవస్థ. అది పదిలంగా కాపాడవలసిన బాధ్యత ఇద్దరిపైనా ఉంది. ఒకరు తెంచుకోదలచినా తెగని బంధం అది.

మీ అభిప్రాయాలు మార్చుకోమని చెప్పటం నా అభిమతంకాదు. నాకోసం మీరుకూడ ఒక్క క్షణం ఆలోచిస్తే చాలు. నాన్నగారికి అనుమానం రాకుండా ఏదో కారణం చెప్పగలను.

నామీద జాలితోనో, పెద్దవాళ్ళమీద భయంతోనో నన్ను తీసుకు వెళ్ళాలనుకోకండి. మీనుంచి నేను కోరేది జాలి. సానుభూతిగాదు. నేను ఆశించేది మీ అనురాగం, ఆప్యాయత!

మీ జీవితంలోకి అవసరమైననాడు, నేను లేకుండా మీరు ఉండలేననుకున్ననాడు మాత్రమే తిరిగి మీ జీవితంలోగి వస్తాను.

ఆమధుర క్షణాలకోసం నిరీక్షిస్తూ ఉంటాను.

మీ ఆత్మీయత, ఆప్యాయతకోసం తపించే, మీ

రాజ్యలక్ష్మి.

భారంగా ఉత్తరం చదివాడు రాఘవరావు. ఆలోచిస్తూ అలాగే ఉండిపోయాడు.

ఎవరో అతన్ని పిలిచారు. ఉలిక్కిపడి చూశాడు. అతను రాజా.

రాజా ఎంతో అదృష్టవంతుడు. అతను ప్రేమించి పెళ్ళిచేసుకున్నాడు. భార్యాభర్తలిద్దరూ ముచ్చటగా కలసి తిరుగుతుండేవారు. ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. తను చేయలేనిది రాజా సాధించాడు. ఎందుకో యీ మధ్య రాజా తనదగ్గరికి రావటంలేదు.

మనిషి ఆదోలా ఉన్నాడు.

అతన్ని పలకరించాడు.

అతను వివరంగా మాట్లాడాడు.

"ఏమిటోరా? మనం ఎన్నో వూహించుకుంటాం! ఏమేమో కలలు కంటాం! అవి నెరవేరకపోతే విరక్తిని పెంచుకుంటాం.

అనుకున్నవన్నీ జరిగినా అనుభవించటానికి అదృష్టం ఉండొద్దూ! నేను, శారద ప్రేమించి పెళ్ళి చేసుకున్నాం. కొన్నాళ్ళు ఎంతో హాయిగా గడిపాం. తరువాత, మా మధ్య మనస్పర్థలు వచ్చాయి. ప్రతి చిన్న విషయానికి నాతో పేచీపడేది. నేనేదైనా కోపముతో అంటే ఆమె సహించేదికాదు. ఎదిరించి మాట్లాడేది. చివరకు ఇద్దరం విడాకులు తీసుకున్నాం. ఆమె తిరిగి పుట్టింటికి వెళ్ళిపోయింది." అంటూ దీర్ఘంగా నిటూర్చాడు రాజా.

రాఘవరావు ఏం మాట్లాడలేదు. అతని మనస్సులో ఏదో సంఘర్షణ బయలుదేరింది.

* * *

రాఘవరావు నాల్గురోజుల్నుంచీ లేవటం లేదు. ఒంట్లో నీరసంగా ఉంటోంది. ఒంటరిగా ఉండటం వల్ల మరీ విసుగ్గా ఉంది. తండ్రికి యీ విషయం రాద్దామంటే ఆయనఎక్కడ కంగారు పడతాడో అని రాయలేదు.

అదీగాక ఆయనకు రాజ్యలక్ష్మిని పుట్టింటినుంచి తీసుకు రావటంలేదని కోపంగాఉంది. ప్రతి ఉత్తరం లోనూ ఆ విషయం ప్రస్తావిస్తూనే ఉన్నాడు.

యిప్పుడు యీ స్థితిలో తననుచూస్తే అసలు వూరుకోడు. వెంటనే రాజ్యలక్ష్మి వచ్చే ఏర్పాట్లు చేస్తాడు. అదీ తన భయం!

కాఫీ త్రాగుదామని ఫ్లాస్కు తీశాడు. ఖాళీగా ఉంది. సమయానికి పనిమనిషికూడ లేదు.

నీరసంతో అలాగే ఉండిపోయాడు.

ఎదురుగా రాజ్యలక్ష్మి ఫోటో నవ్వుతూ కనిపించింది. ఆ నవ్వులో సానుభూతి ఉంది. ఆవేదన చల్లార్చగల వెన్నెల ఉంది.

ఆమె దగ్గరనుంచి ఉత్తరం వచ్చి చాల రోజులైంది. తాను జవాబు రాయడు. ఆమె మాత్రం

అతన్ని మొన్నొక నోటు అడిగినప్పుడు ఏదన్నా ప్రేమలేఖ రాసి పెట్టి ఇస్తాడనుకున్నా. ఏమీ పెట్టలేదు ఫూల్!





పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో చేరుట ద్వారా

మీ భవిష్యత్తుకై పొదుపు చేయండి

ఇది భారత ప్రభుత్వముచే ప్రారంభింపబడినది.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు దాని సబ్సిడియరీల అన్నిటిలోను చందాలను అంగీకరించెదరు.

చందాకట్టే పద్ధతి

ఏడాదికి రు. 100కు తక్కువ కాకుండగాను, రు. 15,000 కు మించకుండాను ఏ సమయములోనైనా ఎన్ని దఫాలుగానైనా రు. 5 గుణాంకములలో ఎంత మొత్తముగానైనా మీరు చందాను చెల్లించవచ్చును. ఐతే, వెంటు ఒక్క సర్వాయము సంతున మాత్రమే దీనిని చెల్లించాలి. ప్రస్తుత సంవత్సరములో మీ చందా సొమ్ముపై సాలీనా 4.8 శాతమువడ్డీ లభిస్తుంది.

పన్నులో రాయితీలు

ఆదాయపు పన్ను చట్టములో పేర్కొనబడినట్లు మీరు చందా కట్టిన సొమ్ము పన్ను కట్టవలసిన ఆదాయమునుండి మినహాయింపబడుతుంది. మీకు లభించే వడ్డీపైకూడా ఆదాయపుపన్ను వుండదు. ఈ ఫండులో నిలువ వున్న సొమ్ముపై సంపదపన్ను వుండదు.

సొమ్ము తీసుకొనుట, అప్పులు

ఈ ఫండ్‌లో సొమ్ము వేయుట ప్రారంభించిన 15 సంవత్సరముల తరువాత సొమ్మును పూర్తిగా తీసుకొనవచ్చును. ఒకవేళ చందా కట్టినవారు చనిపోయినట్లయితే ఈ గడువులోగానే చనిపోయిన వ్యక్తి పేర్కొనినవారికిగాని, చట్టసమ్మతులైన వారి వారసులకుగాని సొమ్ము పూర్తిగా చెల్లించబడుతుంది. ఈ ఫండ్ నుండి పాక్షికముగా సొమ్ము తీసుకొనుట వరపతి సౌకర్యములుకూడా నిర్ణీత పరిమితిలో లభించగలవు.

జప్తునుండి రక్షణ

ఏ కోర్టు డిక్రీద్వారాగాని ఈ ఫండ్‌లో వుండె సొమ్మును జప్తు చేయుటకు వీలులేదు.

డాక్టర్లు, లాయర్లు, వకులు, వర్తకులు, స్వంతము పొందేవారు ఈ ఫండ్‌లో సొమ్ము పొదుపు వేయుటకు సౌకర్యము కల్పింపబడినది. స్వయముగా నై వృత్తులలో నిమగ్నులైన వ్యక్తులు ఈ ప్రావిడెంట్ ఫండ్ ద్వారా ఐచ్ఛికముగా సొమ్మును పొదుపు చేసుకొని, పన్ను రాయితీలు కూడా పొందవచ్చును.

ఇతర వివరములకు మీకు సమీపములో వుండె స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు దాని సబ్సిడియరీ బ్యాంకులనుండి సమాచారమును పొందవచ్చును

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకము

ప్రజలకు వరప్రసాదము వంటిది

ఆర్థిక మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వము

[illegible]

18 క్లూలకు తెలుగు అనువాదం

1. మానవ చిత్తం సందర్భంలో, అదిపలు విషయసమ్మిళితం మరియు చిక్కువైనదైనప్పటికీ అనంత అనుయోజనకు/పరివర్తనకు యోగ్యమైనది.

2. జీవితంలో దివ్యత/మధురత అనుభవ సిద్ధిగా ప్రాప్తించుట సదాచారం వల్లనే అయివున్నది.

3. జీవితమును ఆనందదాయకం/సహనయోగ్యముగా చేయునది చిత్తమును అట్లు తయారు చేసే శిక్షణ, మరియు ఆ (శిక్షణ) దానిని సంభవనీయమొనరించే నేర్పును సాధింపగలిగిస్తుంది.

4. గొప్పసంఘటనలు/ఆందోళనలు మానవ హృదయాల్లో అత్యధిక అశాంతిని సృష్టించితీరును.

5. అన్నిధర్మములు శుద్ధత, సహనశీలత, దయాభావం, మరియు నిజాయితీని/నమ్రతను ఉపదేశించ ముద్ఘాటించును.

6. సోమరి హృదయాలు మాత్రమే ఒంటరి పాటు/బడలిక చింత పాలగును.

7. విజ్ఞానం మనకు చాల తరచుగా మనోకల్పనా శ్రేణిని ప్రవేశపెట్టే భౌతికపదార్థ/ప్రకృతియొక్క గూఢ జ్ఞానమును సమకూర్చుచున్నది.

8. ప్రపంచంలో సగంకంటే ఎక్కువ భాగం రాజనీతిలో తారుమారుకు/అశాంతికి కారణం ప్రభుత్వములందలి కార్యాచరణ పద్ధతులు ఈనాటిప్రపంచ పరిస్థితులకు బొత్తిగా తగియుండక పోవుటయే.

9. ఏ వ్యక్తియైనా మంచితనంగా/బుద్ధిమంతంగా ఉన్నంతవరకు సమమానంగా నుండును.

10. రాజనీతి/అధికారశక్తి వివేకాచరణకు అధీనకరచేయబడిన జీవితమును సమృద్ధిపూర్ణమొనరించుటకున్నూ భూలోక స్థితిని మార్చుటకు ఉపయోగించబడగలదు.

11. పేదరికం/వాస్తవతయొక్క విడువని ఒత్తిడియొ మానవునియందుగల అనేక విశిష్ట భావనలను హీనపరచుటకు దారితీస్తుంది.

12. మన స్వీయశక్తి/ప్రార్థన యందు మనకు సంపూర్ణమైన నిశ్చలనమ్మకవిశ్వాసాలు సిద్ధించినపుడు అవశ్యకమైన ప్రథమ సుగుణమగునిర్భీతిలభ్యమగును.

13. యువకజనులు, స్వేచ్ఛాచరణకు విడువబడినయెడల ఆశ్చర్యకరంగా బుద్ధిమంతులు/బాధ్యులు అగుదురు.

14. ఆత్మయొక్క అమరత్వమందు విశ్వాసానికి మూలం మానవుని ఆధ్యాత్మిక స్వభావమందున్నది మరియు ఆత్మయొక్క అమరత్వ మనోనిబ్బరత ధర్మవిష్య/అనావశ్యకతయై వున్నది.

15. ధర్మం సామాజిక/ఆత్మశక్తి గలది కాకపోతే అది శూన్యం.

16. మనస్ఫూర్తత/క్రీడ పిల్లలయొక్క మనోశక్తులన్నిటిని వికసింపజేయును.

17. జనసమూహాలు ఐతిహాసిక సాంప్రదాయాలు/సత్యములకు బాహ్యమున తమ ఆదర్శములను సాధింపజాలరు.

18. తమ పనులయందు అసంతుష్టిగల జనులు తమ జీవితంలో అవశ్యం దుఃఖంగా/అస్థిరులుగా నుందురు.

No. 36: 18 CLUES

1. With regard to the human mind, although it is a complex and intricate piece of mechanism, it is capable of infinite **Adaptation / Variation.**
2. The practical realisation of **the Divinity / Harmony of life** is morality.
3. Education is **the** cultivation of the mind to make life **Enjoyable / Tolerable** and the acquisition of **skills** for making it possible.
4. Great **Events / Movements** never fail to create profound restlessness in the **minds** of men.
5. All religions profess to preach purity, tolerance, Kindness **and Honesty / Humility.**
6. Only idle minds **have time** to feel **Lonely / Weary.**
7. Science offers us the mystic knowledge of **Matter / Nature** which very often passes the range of our imagination
8. More than half the political **Muddle / Trouble** in the world is probably due to the methods of work within governments which are hopelessly inadequate for the present-day world.
9. Any being so far as it is **Normal / Rational,** is social
10. If **Politics / Power** is placed under the yoke of wisdom, it could be used to enrich life and change the face of the earth.
11. The constant pressure of **Poverty / Reality** tends to destroy many of the finer feelings of man
12. When we have gained an unshakable belief in our own **Powers / Prayers,** then we shall have that first necessary virtue—fearlessness.
13. Young people, left to themselves are surprisingly **Reasonable / Responsible.**
14. The belief in the immortality of the soul has its root in man's spiritual nature and the argument for the immortality of the soul is **Religious / Superfluous.**
15. If religion is not a **Social / Soul** force then it is nothing at all.
16. **Spontaneity / Sport** leads to the flowering of all the faculties of the child.
17. The masses **cannot** find their ideal outside the historical **Traditions / Truths.**
18. Poeple who are unhappy in their work are essentially **Unhappy / Unsteady** in their life.

గమనిక: పై క్లూలు భారతీయగ్రంథకర్తల, పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తోపాటు **లెక్స్ క్విక్లో ప్రచురించబడును.**

రంగుమబ్బులు...

ఎలా వ్రాస్తుంది? ఆమె కెంత అభిమానమో తనకు తెలియదా!

తను తల పట్టుకు కూర్చుంటే ఆమె విలవిలలాడి పోయేది. ఆదరంగా పలకరించకపోయినా, చిరాకు, తెపడించుకున్నా కూడ బాధపడకుండా తనకు కావలసినవన్నీ సమకూర్చేది.

ప్రేమ ప్రేమ అని స్పందించే తన హృదయం ఆమెపట్ల అంత కర్కశంగా ఎందుకు మారిపోయేది?

రాజ్యలక్ష్మి యింట్లో తిరుగుతూ ఉంటే యిల్లు ఎంతో కళకళలాడుతూ ఉండేది. ఎంతో అందంగా అలంకరించేది.

ఆమె వెళ్ళినదగ్గర్నుంచి యిల్లంతా చిందర వందరగా తయారయ్యింది. పెన్ను దగ్గర్నుంచి పిన్ను వరకు అన్నీ వెతుక్కోవలసిందే!

హోటలు భోజనంతో తన ఆరోగ్యం పాడయింది. తను చాల చిక్కిపోయాడు.

కమ్మని భోజనం తిని ఎన్నాళ్ళయిందో!

రాజ్యలక్ష్మి వంట ఎంతబాగా చేసేది. కాని తను రోజూ ఏదో వంక పెట్టేవాడు. యిప్పుడు తెలుస్తోంది తను ఎంత మూర్ఖంగా ప్రవర్తించేవాడో!

ఆమె లేని వెలితి కొట్టొచ్చినట్లు ప్రతివిషయంలోనూ కన్పడుతోంది. ఎవరన్నా జంటగా ముచ్చటగా మాట్లాడుకుంటూ పోతుంటే ఒంటరితనం తనని అపహాస్యం చేస్తున్నట్లనిపించేది. రాత్రులు ఒంటరిగా గడపటం దుర్భరంగా ఉంది. వెన్నెలరాత్రులు తనని పరిహసిస్తూ గడచిపోతున్నాయి.

మనసు పరిపరివిధాలా పోతోంది. విశ్రాంతి లేని తను ప్రేమప్రేమ అని పరితపించటంలో అర్థం లేదు.

అందంగా ఉందని వసంతను ప్రేమించాడు. ఆమెలో అందం పోగానే తన ప్రేమకూడా తగ్గిపోయింది. అలాగే చలాకీగా, సరదాగా ఉంటే జలజను ప్రేమించాననుకున్నాడు. చివరివరకూ ఆమెను కూడా ప్రేమించలేక పోయాడు.

వాళ్ళులేకపోతే తను జీవించలేననుకొన్నాడు. కాని యీనాడు వాళ్ళు జ్ఞాపకానికి కూడ అందనంత దూరానికి పోయారు తన మనోపథంలో వాళ్ళ నీడ కూడ ఎక్కడా పడటం లేదు.

అదంతా ప్రేమ అనుకొనేవాడు తను. కాదు అది అంతా భ్రమ. యవ్వనంలోఉన్న స్త్రీ పురుషులలో కలిగే ఒక ఆకర్షణ, ఆవేశం.

తను నిజంగా ప్రేమించినట్లయితే అది ఒకరికే పరిమితమయ్యేది. విశాలంగా ఉండేది. తారసిల్లిన ప్రతి అందమైన అమ్మాయి మీదకు మనస్సు పోదు.

బుద్ధి చాంచల్యంతో యిన్నాళ్ళు రాజ్యలక్ష్మిని నిర్లక్ష్యం చేశాడు. తనను అంతగా ఆరాధించిన ఆమెను దూరం చేసుకున్నాడు.

ఆమె లేకుండా తను జీవించలేడు. ఆమె తన జీవితానికి ఎంతో అవసరం.

అతని మనస్సు తేలికపడింది. వెంటనే ఫోను అందుకున్నాడు.

ఆకాశం నిర్మలంగా ఉంది. రంగులు విడిపోయిన తెల్లని మేఘాలు స్వచ్ఛంగా మెరుస్తున్నాయి.

లిట్ క్విజ్ వీక్లీ మొదటి నాలుగు పత్రికలందు

నెం. 95 : ఒక ఎంట్రీయొక్క స్వీయచరిత్ర చిత్రములతో.

నెం. 96 . సొల్యూషన్ పదముల అక్షర క్రమము ననుసరించి పోటీ నెం. 1 నుండి నెం. 34 వరకు గల అన్ని క్లూలు.

నెం. 97 : పోటీ నెం. 1 నుండి నెం. 34 వరకు రచయితల పట్టీ.

నెం. 98 : జంటలు: సొల్యూషన్‌లు మరియు కంప్లైంట్ పదములు అక్షర క్రమములో పొందగలరు.

(రూ. 2/– లు పంపి, యీ నాలుగు కాపీలు పొందండి)

లిట్ క్విజ్ నెం. 36 అధికార ఎంట్రీ ఫారము

ఆఖరు ముగింపు తేది 7–8–68 బుధవారం

ADDRESS: LITQUIZ No. 36, ALANKAR, BALARAM STREET, BOMBAY-7. (W B)

గమనిక : (1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయుండి. (2) ఒక కూపన్‌మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టివేయుండి. (3) ఎంట్రీరుసుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండిపొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M. O రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. (4) I. P. O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 36, బొంబాయి–7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

No.	1	Re. 1	No.	2	Re. 1	No.	3	Re. 1	No.	4	Re. 1
1	ADAPTATION	VARIATION	1	ADAPTATION	VARIATION	1	ADAPTATION	VARIATION	1	ADAPTATION	VARIATION
2	DIVINITY	HARMONY	2	DIVINITY	HARMONY	2	DIVINITY	HARMONY	2	DIVINITY	HARMONY
3	ENJOYABLE	TOLERABLE	3	ENJOYABLE	TOLERABLE	3	ENJOYABLE	TOLERABLE	3	ENJOYABLE	TOLERABLE
4	EVENTS	MOVEMENTS	4	EVENTS	MOVEMENTS	4	EVENTS	MOVEMENTS	4	EVENTS	MOVEMENTS
5	HONESTY	HUMILITY	5	HONESTY	HUMILITY	5	HONESTY	HUMILITY	5	HONESTY	HUMILITY
6	LONELY	WEARY	6	LONELY	WEARY	6	LONELY	WEARY	6	LONELY	WEARY
7	MATTER	NATURE	7	MATTER	NATURE	7	MATTER	NATURE	7	MATTER	NATURE
8	MUDDLE	TROUBLE	8	MUDDLE	TROUBLE	8	MUDDLE	TROUBLE	8	MUDDLE	TROUBLE
9	NORMAL	RATIONAL	9	NORMAL	RATIONAL	9	NORMAL	RATIONAL	9	NORMAL	RATIONAL
10	POLITICS	POWER	10	POLITICS	POWER	10	POLITICS	POWER	10	POLITICS	POWER
11	POVERTY	REALITY	11	POVERTY	REALITY	11	POVERTY	REALITY	11	POVERTY	REALITY
12	POWERS	PRAYERS	12	POWERS	PRAYERS	12	POWERS	PRAYERS	12	POWERS	PRAYERS
13	REASONABLE	RESPONSIBLE	13	REASONABLE	RESPONSIBLE	13	REASONABLE	RESPONSIBLE	13	REASONABLE	RESPONSIBLE
14	RELIGIOUS	SUPERFLUOUS	14	RELIGIOUS	SUPERFLUOUS	14	RELIGIOUS	SUPERFLUOUS	14	RELIGIOUS	SUPERFLUOUS
15	SOCIAL	SOUL	15	SOCIAL	SOUL	15	SOCIAL	SOUL	15	SOCIAL	SOUL
16	SPONTANEITY	SPORT	16	SPONTANEITY	SPORT	16	SPONTANEITY	SPORT	16	SPONTANEITY	SPORT
17	TRADITIONS	TRUTHS	17	TRADITIONS	TRUTHS	17	TRADITIONS	TRUTHS	17	TRADITIONS	TRUTHS
18	UNHAPPY	UNSTEADY	18	UNHAPPY	UNSTEADY	18	UNHAPPY	UNSTEADY	18	UNHAPPY	UNSTEADY

SEND FIRST TWO COUPONS & ENTER MINIQUIZ (A) FREE — No. 36 — SEND FOUR COUPONS & ENTER BOTH MINIQUIZ (A & B) FREE

MiniQuiZ (A) — 6 CLUES FREE COUPON

ADAPTATION	VARIATION
DIVINITY	HARMONY
ENJOYABLE	TOLERABLE
EVENTS	MOVEMENTS
HONESTY	HUMILITY
LONELY	WEARY

MiniQuiZ (B) — 12 CLUES FREE COUPON

MATTER	NATURE	REASONABLE	RESPONSIBLE
MUDDLE	TROUBLE	RELIGIOUS	SUPERFLUOUS
NORMAL	RATIONAL	SOCIAL	SOUL
POLITICS	POWER	SPONTANEITY	SPORT
POVERTY	REALITY	TRADITIONS	TRUTHS
POWERS	PRAYERS	UNHAPPY	UNSTEADY

36 (ASVP)

ఈ క్విజ్ ప్రవేశమునకు చెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ ఎడిటరు గారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/–. ఈ పూర్తి ఎంట్రీ ఫారము (4 కూపనులకు) ఫీజు రు. 4/–. M. O. రసీదు/I.P.O./లిట్‌క్విజ్ క్యాష్ రసీదు/ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. వాటి నెం............

CAPITAL LETTERS

NAME ....

ADDRESS ....

....

— ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను —

లిట్ క్విజ్ నెంబరు 34 లో శ్రీ జవాన్ ఖాన్‌జీ వజ్‌దాక్, దివాన్ పారా కోక్ నెం. 2 రాజకోట-1. రు. 17,500 గెలుపొందెను.

* సొల్యూషన్ వెంటనే పొందుటకు 10 పైసల స్టాంపు, స్వంత అడ్రసుగల కార్డును వెంటనే పంపవలెను. * లిట్‌క్విజ్ వీక్లీ 8 సంచికలకు రు. 2/- పంపవలెను.

ఆఖరు ముగింపు తేది: 7—8—68.

సొల్యూషన్ ఆంధ్రప్రభలో 11-8-68.

నటి రాజశ్రీ

ఫోటోలు : ప్రభాకర్

ఇంటర్‌వ్యూ : శ్రీనివాస్



'...జంకు గొంకు లేకుండా నటిస్తాను'

రాజశ్రీ యింట్లోకి అడుగు పెట్టాలంటే భయం. వాకిట్లో రెండు కుక్క పిల్లలు అరుస్తూ వుంటాయి. ఎలాగయితేనేం ధైర్యం చేసి మిద్దెపైకి వెళ్ళా. నేను వెళ్ళడం, రాజశ్రీ క్రిందికి దిగి రావడం ఒకటేగా జరిగాయ్. రండి, రండి అని నాతో పైకి వచ్చింది. రోజా రంగు షిఫాన్ చీరె, వల్ల బ్లౌజు. కళ్ళకు కూలింగ్‌గ్లాసు, కాళ్ళకు హైహీల్డ్ చెప్పుల్స్ ధరించిన ఆమెను చూస్తూ అలా పది నిమిషాలు వుండిపోయాను. ఇంటర్వ్యూ ప్రారంభించా.

ప్ర: ఎక్కడికయినా ప్రయాణమా?

జ: అవును. నెల్లూరులో సాయిబాబా ఆర్ట్సు అకాడమీ వాళ్ళు నాకు సన్మానం చేస్తున్నారు.

ప్ర: ఇంత నీరసంగాను, తూలుతూను వున్నారే, ఎలా అంత దూరం పోతారు?

జ: నాల్గురోజులు వరుసగా నైట్ షూటింగుల్లో పాల్గొన్నా. నిద్రపోయి నాల్గురోజులయింది. అందుకే కళ్ళు మూసుకుంటున్నాయి. తల భారం విపరీతంగా వుంది. అయినా యిచ్చినమాట ప్రకారం వెళ్ళక తప్పడం లేదు.

ప్ర: ఇంత బలహీనంగా వుండేప్పుడు, వాళ్ళకు టెలిగ్రాం యిస్తే సరిపోదా?

జ: మనం నిజం చెప్పినా లక్షలాది ప్రజలు మనల్ని అపార్థం చేసుకుంటారండీ. కొండంత ఆశతో నన్ను చూడాలని తహతహలాడే వాళ్ళ మనస్సును నొప్పిస్తే ఎలా చెప్పండీ.

ప్ర: ఈ మధ్య ఔట్‌డోర్ కెక్కడి కయినా వెళ్ళారా? అక్కడేమయినా తమాషాలు, వింతలు జరిగాయా?

జ: 'కల్యాణం కనియాగవ్' తమిళ చిత్రానికి తిరువేంద్రం వద్దనున్న కోవలంకు వెళ్ళాను. అక్కడ ఒక తమాషా జరిగింది. ఆ చిత్రంలో నాయకుడి పాత్ర వేసే నేపథ్య గాయకుదు ఎ. ఎల్. రాఘవన్ నన్ను తాకడానికి భయపడేవాడు; సిగ్గుపడేవాడు. అతన్ని ప్రోత్సాహించి, చేయించేసరికి తల ప్రాణం తోకకొచ్చింది. అలాగే మా డియర్స్ థియేటర్సు చిత్రంలో రాంమోహన్‌తో నైన్గైల్లో రెండు ప్రేమ గీతాల్లో పాల్గొన్నా. అతనితో వుండేప్పుడు గంటలు నిమిషాల్లా గడిచిపోయాయి. ఎంత తమాషా వ్యక్తో తెలుసా!

ప్ర: మీ జీవితంలో మరపురాని సంఘటన ఏమయినా వుందా?

జ: లేకేం. 'అన్నైచొన్నసొల్‌కు'గాను నేను, రవిచందర్ సముద్రంలో ఆడుతూ పాడుతూ ఒకపాట వస్తుంది. నేను షాట్‌కు ముందు ఒకసారి రిహార్స్ చెయ్యడానికని నీళ్ళలో మునిగాను. యూనిట్‌లోని వాళ్ళంతా కొన్ని నిమిషాలసేపు వేచి చూశారు. నేను ఎంతసేపటికీ రాకపోయేసరికి కంగారెత్తిపోయారు. అంతే మరు నిమిషమే రవిచందర్ దూకి నీళ్ళలోనుంచి [illegible] పైకి [illegible]



ప్ర: ఈమధ్య మీరు జీన్స్‌లో యెక్కువగా కన్పడుతున్నారే? మీకు అలాంటి వేషాలు వెయ్యాలంటే అసహ్యంగా లేదా?


జ: నాకు అసహ్యమని వూరుకుంటే యింట్లోనే కూర్చోమంటారు. ప్రేక్షకులు అలా వుంటేనే నన్ను అభిమానిస్తున్నారు. ఇందులో తప్పువుందనని నేననుకోను...

ప్ర: శృంగార ఘట్టాల్లో నటించేప్పుడు మీరెలా ఫీలవుతాడు?

జ: ఫీలింగ్ అంటూ యేర్పడేందుకు అవకాశాలు లేవు. అందుకని శృంగారం చేసేటప్పుడు నేను జంకు, గొంకులేకుండా నటిస్తాను. లేకపోతే ఆ సన్నివేశం రక్తి కట్టదు. ఇప్పుడు ప్రజలు కోరుతున్నది కూడ గాఢమయిన కౌగిలింతలు, ట్విస్ట్ డ్యాన్సులు, ప్రేమికులు మైమరచిపోవడాలేగా.

ప్ర: పెళ్లిమీద మోజులేదా? ఉంటే ఎప్పుడు చేసుకుంటారు?

జ: పెళ్లికేమి తొందరండీ. అది ఒక పవిత్రబంధం. ఆ బంధం యేర్పడితే మన వృత్తిని బంద్ చెయ్యాల్సిందే. నా వృత్తికి వేరెంతవరకు వుపయోగపడగలనో నిర్ణయించేది ప్రేక్షకులే. ఆపైనే వివాహం మాట. వస్తానండీ, రాహుకాలం వస్తుంది అని బయల్దేరింది నెలూర్కి. ●


'...తప్పువుందని నేననుకోను'

చిత్రసమీక్ష:


పంతాలు-పట్టింపులు

ఒకచోట సాంప్రదాయం మరోచోట మెప్పుకోలును సంపాయించుకోవడం చాలా కష్టం. అయితే అది చెప్పవలసిన పద్ధతిలో చెప్పినప్పుడు, సర్వజనామోదమైన పోకడలో కళ్లకు కట్టించినప్పుడు ప్రయత్నం తప్పక విజయవంతమవుతుంది అని శంభు ఫిలింస్‌వారి 'పంతాలు పట్టింపులు' చిత్రం నిరూపిస్తుంది.

మహారాష్ట్ర ప్రచారమైన ఒక సత్సాంప్రదాయం ఈ చిత్రంలో కథావస్తువు. కథ సాంఘికమే అయినా మనవారిని జానపదంలా రంజింపజేస్తుంది. ఇందుకుకారణం సంగీత ప్రధానమైన కథావస్తువు.

కళారంజని అనే నర్తకి వుంటుంది. ఆమె నాట్యంలో ఎంతప్రవీణురాలో మురళి అనే యువకుడు మద్దెల వాయించడంలో అంతగామా విద్వాంసుడు. కళారంజని గర్వం మురళిని పంతానికి దింపుతుంది. ఆమెను మించిన నర్తకిని మరొకామెను తయారు చేస్తానని పంతంపట్టి విడిపోతాడు. అతని వేటలో జిమ్మి, సోనీ అనేఇద్దరు దొమ్మరి అమ్మాయిలు కంటపడతారు. ఆ యిద్దరికీ శిక్షణనిచ్చి గొప్ప నాట్యకత్తెలుగా తయారుచేస్తాడు. నాట్యంతోపాటు వాళ్లిద్దరికి మంచి సంస్కారం కూడా అబ్బుతుంది. గురువుగారు ఇచ్చిన విద్యకు ప్రతిఫలంగా ఇద్దరూ మురళిని ప్రేమించేస్తారు! కళారంజనితో పోటీ సిద్ధమయ్యేసరికి మురళిమీద ప్రేమ అక్కా చెల్లెళ్లిద్దరినీ వేరుచేస్తుంది. సోనీ కళారంజనితో చేరుతుంది. జిమ్మి కళారంజనిని, చెల్లెలినీ ఓడిస్తుంది. ఇక్కడ జిమ్మి సోనీల తండ్రి మల్లయ్య కథని పరిష్కరించడానికి ఉద్యుక్తుడవుతాడు! అతను మురళిమీద విసిరినకత్తి సోనీకి తగులుతుంది. ఆమె మరణిస్తుంది. పంతంపట్టిన మురళి జిమ్మిద్వారా కళారంజనిని ఓడించి ఆమెగర్వాన్ని అణచగల్గుతాడు. పట్టుదలతో జిమ్మి మురళినీవివాహంచేసుకోగల్గుతుంది!

కథకి పాటలు, సంగీతంతో దైరాణింపు తీసుకువచ్చింది. మరికొంతశ్రద్ధ చూపితే కథలో ఇంకా 'వేగం' హెచ్చి


'పంతాలు-పట్టింపులు'లో వాణిశ్రీ.

వుండేది. జిమ్మి, సోనీలుగా వాణిశ్రీ గీతాంజలి చిత్రానికి అందంగా అలంకారంగా నిలిచి నిండయిన నృత్యాన్ని గుప్పించారు. కొన్నిపాటలు జన బాహుళ్యంలో బాగా పేరు తెచ్చుకుంటాయి. మురళిగా శోభన్‌బాబు నటన మనోహరంగా వుంది. దొమ్మరిమల్లయ్యగా గుమ్మడి అసమానమైన నటనని ప్రదర్శించారు. కళారంజనిగా లీలాగాంధీ పేరు తెచ్చుకుంటుంది! రమణారెడ్డి హాస్యం సందర్భోచితంగా వుంది. తదితర ముఖ్య పాత్రలని మాలతి, రమాప్రభ, ఛాయాదేవి, ప్రసాద్, వల్లం, పెరుమాళ్లుపోషించారు.

పెండ్యాల సంగీత దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రసవత్తరమైన పాటల్ని ఆరుద్ర, శ్రీశ్రీ, కొసరాజు రాశారు, సంభాషణలు పినిశెట్టి కూర్చారు. ఛాయాగ్రహణం లక్ష్మణగోరే.

కథావస్తువు ఎక్కడిదైనా తిలక్ దర్శకత్వంలో ఆంధ్ర ప్రేక్షకులు సరికొత్త కథనాన్ని చూడగల్గుతారు, దగ్గుపాటి లక్ష్మినారాయణ చౌదరి నిర్మించిన ఈ చిత్రాన్ని పూర్ణావారు విడుదలచేశారు.

—పితాజా ●

సినిమా



'శ్రీరామకథ'లో గీతాంజలి.



'అగ్గిమీదగుగ్గిలం'లో రాజశ్రీ, కాంతారావు.

భరణీస్టుడియో రెండవ ఫ్లోర్‌లోకి అడుగు పెట్టానో లేదో, దర్శక నిర్మాత పద్మనాభం చేతిలోవున్న బెత్తంతో నా వీపుమీద కొట్టారు. ఇదేమిటండీ, యెప్పుడొచ్చినా ఆప్యాయంగా మాట్లాడేవారే, యీ రోజు యేమిటి యీ వింతధోరణి' అని ప్రశ్నించా. 'అబ్బే, తమాషా ఒకటి చేస్తే నీ రియాక్షన్ యెలా వుంటుందోనని' నాతో అంటుండగానే దర్శకులు శ్రీ హేమాంబధరరావు, 'పద్మనాభంగారూ, రెడీ సార్' అని పిలిచారు. అంతే చేతిలోవున్న బెత్తంతో రాధాకుమారిని, రావికొండల రావుని, రమాప్రభని వాయించేసారు. పద్మనాభం దెబ్బకు తట్టుకోలేక అయ్యో... అమ్మా అని కేకలెయ్యడం మొదలెట్టారు వాళ్ళంతా. అంతటితో పద్మనాభం వూరుకున్నాడా'...ఊఁమాట్లాడేరంటేనా డొక్క చీలుస్తా, వరిక్కపారేస్తా' అంటూ పోటీకొచ్చినట్టల్లా మాట్లాడేసారు. హేమాంబధరరావు 'కట్' అన్నారు. ఈ తమాషా గోపాలకృష్ణా పిక్చర్స్ చిత్రంలోది. వి. ఎస్. ఆర్. స్వామి కెమెరావర్కు ప్రత్యేక పద్ధతిలో ఉంది. జయలలిత, రామారావు నాయకీ నాయకులుగా నటిస్తున్న యీ చిత్రంలో ధూళిపాళ, టి. జి. కమలాదేవి, ప్రభాకరరెడ్డి, రాజబాబు తదితరులు ముఖ్య పాత్రలను ధరిస్తున్నారు. శ్రీ బి. ఎన్. కృష్ణ సహజత్వం వుట్టిపడేటట్లు సెట్లను నిర్మిస్తున్నారు. శ్రీ టి. వి. రాజు జనరంజితమయ్యే బాణీలను సమకూరుస్తున్నారు. శ్రీ ఆనందమోహన్ నిర్మాణ నిర్వహణలో యీ చిత్రంయొక్క షూటింగు కార్యక్రమం సాఫీగా సాగిపోతూంది. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నదెవరో తెలుసా? మరెవ్వరోకాదు. శ్రీ హేమాంబరధర రావువద్ద సహకార దర్శకుడిగా వుంటూ, పరిశ్రమయొక్క లోటుపాటులను బాగా అవగాహన చేసుకుని, మంచినే నేర్చుకుని, మంచినే చెయ్యాలనే తలంపుతో ఒక మంచిచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వృత్తిపై శ్రద్ధ, పెద్దలయెడ గౌరవమున్న యీ నిర్మాతపేరు వినాలనిలేదా? ఈయనే గోపాలకృష్ణ.

చిత్రంలో జీవాలు


భరణీనుండి గోల్డెన్‌కెళ్ళాను. స్టుడియో నిండా గుర్రాలే. 'ఇక్కడ షూటింగులు మాన్పించేసి, రేసులు నడిపిస్తున్నారా' అని ఒకర్ని అడిగేశా వుండబట్టలేక. 'అదేమి కాదయ్యా, కాంతారావు చిత్రంలో యీ జీవాలు నటిస్తున్నాయి. అంతే' అన్నాడు. ఇంతలో హీరో కాంతారావు ఫియట్‌నుండి దిగి మా సంభాషణను త్రుంచేసి 'అదేమిటీ. యిక్కడే నిలబడిపోయారే, పెట్టుకురండి' అని డి ఫ్లోర్‌కి దారితీసారు.

లోపల జగ్గారావు సైన్యాధిపతివేషంలో కోకిలాపుర గ్రామ కాపురస్తులను ఛిన్నాభిన్నం చేస్తు గర్జిస్తూ, నానా హింసా కాండ చేస్తున్న సమయంలో చిరంజీవి సారంగుడు జగ్గారావును తుదముట్టించితీరు తానని కంకణం కట్టుకుంటాడు. చిన్నతనంలో శపథం బూనిన సారంగుడే పెద్దతనంలో కాంతారావు అవుతాడు. కాంతారావంటే చెప్పాలా! కత్తి పట్టాడంటేచాలు అతనిముందు యెవ్వరూ ఆగలేరు. అదే అయింది జగ్గారావుకుకూడ. కాంతారావుచే బంధించబడ్డాడు. మంచివాళ్లను ఒట్టిచేతులతో పంపడం ఎలా? అందుకే జగ్గారావు సైన్యానికి పిండిబొట్లు, వాళ్ల గుర్రాల తోకలకు తాటాకులు అంటకట్టి పంపిస్తారు. ఈ వీరావేశంలో కాంతారావు నటన అద్భుతం. శ్రీ వేదాంతం రాఘవయ్య దర్శకత్వంలో నిర్మితమవుతున్న యీ జానపద చిత్రంలో రాజశ్రీ, విజయలలిత నాయికలు, రాజబాబు, మీనాకుమారి హాస్య జంట. సత్యనారాయణ మాంత్రిక శిఖామణి. ధూళిపాళ పిచ్చిరాజా. ఇప్పటికి పదిరీళ్ల చిత్రం తయారయినట్లు, మూడుపాటల చిత్రీకరణ పూర్తయినట్లు శ్రీ వెంచురామయ్య వెల్లడించారు. శ్రీ టి. వి. రాజు సరిగమ పదనిసల సారాన్ని సమగ్రరూపంలో సమకూరుస్తున్నట్లు, నిర్మాత శ్రీ టి. ఎల్. కాంతారావు వ్యక్తపర్చారు.

* * *

గోల్డెన్‌నుండి వాహినికెళ్ళాను. అక్కడ ఒకే ఒక చిత్రంయొక్క షూటింగు జరగడాన్ని చూచి ఆశ్చర్యంవేసింది. ఆసియాలో కెల్లా పెద్ద స్టుడియో యిదే. అన్ని

కొత్త శీర్షిక ప్రారంభం



పాత బొమ్మలు - కొత్త కబుర్లు

ఈ బొమ్మలోని వాళ్లెవరు? ఇది ఏ చిత్రం లోనిది? ఏమిటి దీని కథా కమామీషు — అని మీరు అప్పుడే కిందా మీదా పడుతున్నారని నాకు తెలుసు. వీళ్లెవరో మీలో చాలా మంది ఎరగరనీ, ఎరిగినా వాళ్లు మీ జ్ఞాపకాల తెరలమరుగున పడిపోయారనీ కూడాతెలుసు. అందుకే చెప్పేస్తున్నాను.

పై బొమ్మలో ఉన్నవాళ్లు సి. హెచ్. నారాయణరావు, భానుమతి... 'తాసిల్దారు' చిత్రంలోనిది. 1945 ప్రాంతాల వై. వి. రావు దర్శకత్వంలో తయారయింది. దీని కథా కమామీషు ఏమిటంటే — ఆయన తాసిల్దారుగారు. ఆ పడుకున్న ఆవిడ వారి ఆవిడ. 'డెంగ' అనే జబ్బుచేసి ఆవిడ అలా మంచం పట్టింది. పాపం, ఆవిడ డెంగ ఎందుకుపెట్టుకుందీ అంటే— అసలే ఆయన తాసిల్దారుకదా! హోదా ఉంది. డబ్బుంది. సొసైటీలో పలుకుబడీ నగయిరాలున్నవాడు. ఈవిడ సనాతనాచారాలు గల యిల్లాలు. పాత చింతకాయ పచ్చడి భావాలు, తత్వం గల భార్యను జీర్ణించుకోలేక — అడ్వాన్స్ కల్చర్ ఉన్న మరో పూబోడిని పెళ్ళాడి యింటికి చక్కా తీసుకొచ్చాడు. భర్త ప్రవర్తన, ఆ కొత్తావిడ వికారం చూసి యీవిడ డెంగపడి, ఆపైన జబ్బుపడి అలా మంచం ఎక్కిందన్నమాట! అప్పుడు తాసిల్దారుగారు భార్యని పరామర్శించడానికి వచ్చాడు; అదీ విషయం.'

* * *

'నేను ఏ చిత్రంలోనూ నటించలేదు' అన్నారు సి. హెచ్. నారాయణరావు, 'స్వభావ సిద్ధమైనది కొంచెం పెంపొందించి చూపించు అన్న సూక్తి ప్రకారమే నేను చేశాను ఏ చిత్రంలో అయినా ... ఆ రోజుల్లో 'మూడ్స్' రాకపోవటంలాంటి పేచీ ఉండేవికావు. అప్పుడసలు మూడ్స్‌లేవు. పరిశ్రమ ఎంతో హాయిగా ఉండేది. సంఘీభావం అందరిలోను కనపడేది. 'షో' లేదు. అపుడు కొద్ది చిత్రాలు మాత్రమే నిర్మింపబడేవి. ఎంతటి నటుడుగానీ, నటిగానీ డైరెక్టర్‌కి ఎంతో విలువ, గౌరవం యిచ్చేవారు.

'గత స్మృతులూ, భవిష్యత్తుమీద ఆశలూ — ఈ మధ్యలో టాస్ అవుతున్నాను' అన్నారాయన, యిటీవల నేను కలిసినపుడు.

—మోహన్‌కుమార్

వసతులు వున్న స్టూడియో యిదే ప్రతి నిర్మాత కోరుకునే స్టూడియో యిదే. మరి యేమిటి పరిస్థితి అని మీకు చెప్పాలిగా! మరేంలేదు పది రోజులుగా స్టూడియో అంతా కూలి వాండ్రతో నిండివుంది. ఎందుకో తెలుసా! స్టూడియోను మరింత సింగారించేందుకు శ్రీ నాగిరెడ్డి ప్లానువేసి పనిచేయిస్తున్నారు. మరొక పదిరోజుల కల్లా యధావిధిగా స్టూడియో షూటింగు కార్యక్రమాలతో బిజీసెంటర్ అయిపోతుంది. ఏదో ఒక చిత్రం షూటింగు అన్నారే, ఏమిటది అని మీ రడుగుతారుగా! అదే వాహినివారి 'బంగారు పంజరం' షూటింగు.

వరండామండి శోభన్‌బాబు దిగాలుగా



'మనసంసారం'లో భారతి.

సినిమా

బేబి రోజారమణిని తీసుకుని పడకగదిలోకి వస్తాడు. నిద్రపోతున్న పాపను పడుకోబెట్టబోయే సమయంలో దిండు క్రింద ఒక వుత్తరం కన్పడుతుంది. కంగారుగా వుత్తరాన్నివిప్పి చదువుతాడు. చదివేప్పుడు శోభన్ ముఖం వివర్ణమైంది అతని ముఖంలో ఆవేదన, ఆందోళన వ్యక్తం అయ్యాయి. ఎందుకిలా బాధపడుతున్నాడో తెలుసా? తన సర్వస్వంగా భావించిన వాణిశ్రీ అనవసరమయిన అనుమానంతో యిల్లువదలి వెళ్లిపోయింది. అసలెందుకొచ్చిందీ అనుమానం? ఎవరిపై యేర్పడిందీ అపనమ్మకం? ఇంకెవ్వరో కాదు. శోభన్‌బాబుకు మరదలు పిల్ల అయిన గీతాంజలిమీద వాణిశ్రీకి అనుమానం యేర్పడేలా పూర్వోని దుష్టశక్తులు పనిచేసాయి. అమాయకురాలయిన వాణిశ్రీ ఆ మాటలను నిజమేనని నమ్మి తన భర్తను, బిడ్డను వదిలేస్తూ, గీతాంజలితో హాయిగా సంసారం సాగించాల్సిందిగా శోభన్‌ని కోరుతుంది. ఈ విషాద భరితమయిన సన్నివేశంలో దర్శకులు శ్రీ బి. ఎస్. రెడ్డి శోభన్‌చే విభిన్న భావాలను ప్రస్ఫుటింప చేసారు.

ప్రతి పాత్రలో వైవిధ్యం

మన చిత్రసీమలో శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావుకు ప్రత్యేక స్థానముంది. ఆయన ధరించే ప్రతి పాత్రలో ప్రత్యేకత గోచరిస్తుంది. ఏపాత్రకాపాత్ర వైవిధ్యంగా పోషించడంలో సిద్ధహస్తుడు గుమ్మడి. ఆయన విగ్రహానికి తోడుగా చక్కటి మాడ్యులేటివ్ కంఠాన్ని వరంగా పొందగల్గిన గుమ్మడిని నవభారత్ ఫిలింస్ 'అగ్గిమీద గుగ్గిలం'లో కొత్తతరహా పాత్రలో చూపిస్తారు.

గుమ్మడి లోకంలోని మాయా, మంత్రజాలాన్ని తదేక నిష్ఠతో తనవశం చేసుకుంటాడు. అంటే గుమ్మడి మాంత్రికుడి భూమికను ధరిస్తున్నాడా అని మీరడగొచ్చు. అదేమీకాదు. ఆయన మహారాజా. ఆయన అర్ధాంగి శ్రీరంజనిని రాజనాల తీసికెళ్లి బంధిస్తాడు. ఆ మాయావిని జయించి, తనభార్యను తీసుకొచ్చేందుకని గోకర్ణం, గజకర్ణం, యింద్రజాల మహేంద్రజాల విద్యలను గుమ్మడి నేర్చు

మీకు తెలుసా?

ప్రముఖ హాస్యనటుడు రాజబాబు, ప్రసాద్ ఆర్ట్సు అధినేత ప్రసాద్ ఒక కంచంలో తిని, ఒక మంచంలో పడుకునేవారు.

హాస్యనటుడు రేలంగి యిటీవల సతీసమేతంగా సఫైర్‌లో ఒక ఇంగ్లీషు సినిమా చూడడానికివెళ్లి అది విసుగనిపించడంతో హాలులోనే నిద్రపోయారు.

హాస్యనటుడు రావికొండలరావు గత మాసంనుండి కాఫీ, సిగిరెట్లు మానేసారు.

నటి కుమారి వాణిశ్రీకి ట్రాన్సిస్టర్ వింటూ దీర్ఘంగా ఆలోచించడం అలవాటు.

హాస్యనటుడు రాజబాబుకు హస్తసాముద్రికంలో మంచిప్రవేశం ఉంది.

నటుడు శోభన్‌బాబు మౌంట్ రోడ్డులో యిల్లు కట్టుకుంటున్నారు.

కుంటారు. ఈ రహస్యం రాజ్యంలో యెవ్వరికీ తెలియదు. వాళ్లతో తనభార్య చనిపోయిందని చెప్తాడు. వాళ్లూ నమ్మేస్తారు. రాజును మోసగించి రాజ్యాపహరణ చెయ్యాలని దుష్టమంత్రి ధూళిపాళ, యువరాజ పట్టాభిషేకాన్ని తన కుమారుడు సత్యనారాయణకు చెయ్యాలని మాయోపాయాలు పన్నుతుంటాడు. వీళ్ల కుట్రలకు అడ్డంకుగావుండిన సర్వసేనాధిపతిని హతమారుస్తారు. దేశంలో శాంతి, భద్రతలను పరిరక్షించడానికి ఒక వీరుడు అవసరమయ్యాడు. ఇట్టి క్లిష్ట పరిస్థితుల్లో వూడిపడ్డాడు హీరో కాంతారావు. ప్రతి సంవత్సరం జరిగే వేడుకల్లో వినోదాలు, హస్త విద్యా ప్రదర్శనాలు జరిగేది అలవాటు. ఇప్పుడు జరిగిన పోటీలో సత్యనారాయణను మొనగాడని ప్రజలచే ఒప్పించి

జనరంజని ఫిలింస్ వారి

చల్లని నీడ


దర్శకత్వం:
తాతినేని రామారావు

నిర్మాణం:
డా. కె.వి. సుబ్బయ్య
చలపతిరావు

సంగీతం: చలపతిరావు
మాటలు రావికొండలరావు
పాటలు: దాశరథి, నారాయణరెడ్డి
ఛాయ: ఎం.కె.రాజు
కళ: గోఖలే. కూర్పు. కృష్ణస్వామి.
నృత్యాలు: చిన్ని-సంపత్
మేకప్ తఫ. కుమార్
సహ దర్శకుడు. కె.వి.రావు.
స్టిల్స్: మోహన్
పబ్లిసిటీ డిజైన్స్ స్టూడియో కేతా
ప్రెస్ పబ్లిసిటీ. కల్పన ఎంటర్ ప్రైజస్
ప్రొడక్షన్ కంట్రోలర్ కోటేశ్వరరావు
స్టూడియో వాహిని

విడుదల

ఆంధ్ర రాయల
రాయలసీమ జయలక్ష్మి
తెలంగాణా ఉషా



'నవమంత్రపుసిరి'లో విజయనిర్మల, హరనాథ్.

అతడ్ని రాజ్య రక్షకుడ్నిగా నియమించడానికి ధూళిపాళ పూనుకుంటాడు. కానీ, కాంతారావు ఢీకొని పోటీలో గెలుస్తాడు. ఆ యువకుని వీర పరాక్రమాన్ని రాజుమెచ్చి అతడ్నే సర్వసేనానిగా చేస్తాడు. ఈ ఉత్సుకతను కల్గించే సన్నివేశాన్ని దర్శకుడు జి. విశ్వనాథం నవ భారత్ ఫిలింస్ 'అగ్గిమీద గుగ్గిలం'కు గాను చక్కగా చిత్రీకరించారు. వేణుచేతిలో కెమెరా రక, రకాలుగా తిరిగి సన్నివేశాన్ని రక్తికట్టించింది. శ్రీ

సినిమా

పూర్ణచంద్రరావు నిర్మిస్తున్న యీ చిత్రంయొక్క షూటింగు దాదాపు పూర్తయినట్లే. ఈ చిత్రంలోని ముఖ్య పాత్రలను రాజశ్రీ, విజయలలిత, మీనాకుమారి, శ్రీరంజని, కాంతారావు, రామకృష్ణ, రాజబాబులుగాక గుమ్మడి పోషిస్తున్నారు.

* * *

సినిమా డైరీ

● సారధి స్టూడియో నిర్మించే సరికొత్త సాంఘిక చిత్రంలో నాగేశ్వరరావుతో కథానాయికగా నటించడానికి వాణిశ్రీ నియమించబడింది. శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు నిర్మాణ బాధ్యత వహిస్తున్న యీ చిత్రానికి శ్రీ వి. మధుసూదనరావు దర్శకులు.

● శ్రీ పింజల సుబ్బారావు నిర్మించనున్న జానపద చిత్రాన్ని శ్రీ బి. విఠలాచార్య డైరెక్టు చేస్తారు.

● సావూ మూవీస్ తమ యూనిట్ ను జూలై నెలాఖరుకు ఊటీ ప్రాంతాలకు అవుట్ డోర్ చిత్రీకరణకై తీసికెళ్ళారు. శ్రీ వేదాంతం రాఘవయ్య దర్శకత్వం వహించే యీ చిత్రానికి శ్రీ టి. వి. రాజు సంగీత దర్శకులు. రాజశ్రీ, కాంతారావు నాయికానాయకులు.

● ముక్తా ఫిలింస్ నిర్మించే చిత్రంలో శివాజిగణేశన్ తో నాయికగా నటించేందుకు వాణిశ్రీని నియమించారు. ఈ చిత్రానికి శ్రీ వి. శ్రీనివాసన్ దర్శకులు.

● శ్రీ జి. ఎస్. వేలుమణి కొత్తగా స్థాపించిన నవరత్నా ఫిలింస్ లో శివాజిగణేశన్ నాయకుడిగా నటించడానికి అంగీకరించారు.

● ఎం. సి. ఆర్. ఫిలింస్ హిందిలో తయారు చేస్తున్న "పందయం" చిత్రంలో జెమినీగణేష్ ధరించిన పాత్రను షమ్మీకపూర్ ధరిస్తారు. శ్రీ కె. శంకర్ డైరెక్టు చేస్తారు.

● వెన్నిస్ లో జరిగే అంతర్జాతీయ చిత్రప్రదర్శనోత్సవంలో వంగ భాషా చిత్రమయిన "అబన్ జన్" పాల్గొంటుంది.

● పి. కె. సి. చెటి నిర్మిస్తున్న 'మామంచి అత్తయ్య' చిత్రనిర్మాణం వేగంగా కొనసాగుతోంది. పెండ్యాల శ్రీనివాసన్ సంగీత దర్శకత్వం వహించే ఈ చిత్రంలో అంజలీదేవి, శోభన్ బాబు, పద్మనాభం, రాజనాల, నాగభూషణం, విజయలలిత మొదలైన అగ్రతారాబలం పాల్గొంటున్నది. దర్శకుడు బంగార్రాజు.

అక్కడ్నుంచి సరాసరి వీనస్ స్టూడియోకు వెళ్ళాను. అక్కడ కౌముదీ ఫిలింస్ షూటింగు జరుగుతున్నట్లు బయటఉన్న ఫియట్ కారును చూచి పసిగట్టి సెట్టులోకి అడుగెట్టాను. ఆ కారుకు స్వంతదారుడే యీ చిత్రంలో నాయకుడు. అంటే శోభన్ బాబు అన్న మాట. నేను లోపలికిపోగానే నిర్మాత శ్రీ ఎం. ఎస్. రెడ్డి, దర్శకులు శ్రీ కామేశ్వరరావు, సెట్టులో పాల్గొన్న నటీ, నటులందరూ ఒక్కుమ్మడిగా స్వాగతం పలికారు.

హేమలత కుమారుడు శోభన్ బాబు; అతని చెల్లెలు వాణిశ్రీ. పేదరికంతో బాధపడే హేమలతను రేలంగి ఆదరిస్తాడు. ఆమె కుమారుడయిన శోభన్ ను తన



'నిన్నే పెళ్లాడుతా' లో భారతి.

డబ్బుతో చదివిస్తాడు. వాణిశ్రీని తన యింట్లో పరిచారికగా పెట్టుకుంటాడు. శోభన్ కు పరీక్షలయ్యాయి. ఇంట్లో అందరూ అతనిరాకను ఆతురతగా యెదురు చూస్తుంటారు. ఏమిటబ్బా, మనవాడు యింకారాలేదే ? మెయిల్ లేటా' అని వాదించుకుంటూ వుండేప్పుడు శోభన్ ఏర్ బ్యాగ్ తో ప్రవేశిస్తాడు. రాగానే రేలంగి పాదాలకు నమస్కరిస్తాడు. రేలంగి కళ్లవెంట ఆనందబాష్పాలు రాలాయి. లోపలవున్న వాణిశ్రీని 'చూడమ్మా ఎవరొచ్చారో' అని బిగ్గరగా కేకవేస్తాడు. ఎగిరి గంతులేస్తూ వచ్చిన వాణిశ్రీ శోభన్ ని చూడగానే సంతోషంలో మునిగిపోయింది,

'ఏవమ్మా; బాగున్నావా' అని వాణిశ్రీని ఆప్యాయంగా పల్కరిస్తాడు శోభన్. ఈ ప్రేమాభిమానాన్ని వ్యక్తంచేసే దృశ్యాన్ని శ్రీ కామేశ్వరరావు కవిత్వంగా వుండేలా చిత్రీకరించారు. శ్రీ ఎం. ఎస్. రెడ్డి వ్రాసిన స్వంతకథ యిది. బిగువయిన కథకు, ఆత్రేయ సంభాషణలు రాశారు. నటీ, నటులుకూడ పాత్రలను అవగాహన చేసుకుని, కథకుని ఔచిత్యాన్ని కాపాడుతున్నారనే చెప్పాలి. ముఖ్యపాత్రలను జగ్గయ్య, శోభన్ బాబు, రాంమోహన్, రేలంగి, గుంటూరు వెంకటేష్, వాణిశ్రీ, భారతి, హేమలత, మీనాకుమారి పోషిస్తున్నారు. కెమెరాను సింగ్, శేఖర్లు, సంగీతాన్ని వేణు నిర్వహించే ఈ చిత్రానికి శ్రీ లక్ష్మీ నరసింహారావు సహకార దర్శకుని హోదాలో చిత్రంయొక్క షాట్లను తియ్యడంలో దర్శకునికి చేదోడు వాదోడుగా వుంటున్నారు.

నటనానుభవం
నేర్చుకున్న నైపుణ్యం

'ఏవన్ మంచి ఆర్టు డైరెక్టరు శ్రీ రాజేంద్రకుమార్ 'ప్రసాద్ కాస్టూరా' అని అడిగేసరికి సరేనని అక్కడికెళ్ళాము. సెట్టులో పద్మనాభం కెమెరావద్ద నిల్చుని సత్యంతో యేదో వివరించి 'రెడ్డిగారూ, 'గెట్ రెడీ' అనడంతో యేమూల దాగి వున్నాడో ప్రభాకరరెడ్డి ఎస్సార్ అంటూ ముందుకొచ్చాడు. అయన్ను చూచి భయపడ్డాను. ముఖమంతా కాలిపోయి నల్లటి మచ్చలతో భీకరంగా తయారయింది. ఒళ్ళంతా గాయాలే. 'ఇదేమిటండీ, నిన్న సాయంకాలం బాగానే వున్నారనుకుంటూ. ఈ విపరీతం యెప్పుడు జరిగింది' అని ప్రశ్నించా. 'ఇదంతా జయలలితచేసిన పనే నండి బాబు. ఆమె అందాన్ని పొందాలనుకున్నా. ఈ బింబాన్ని పొందా' నన్నాడు సిగ్గు నములుతూ. ఈ భయంకర సన్నివేశాన్ని రేఖా అండ్ మురళీ ఆర్ట్సు నిర్మించే 'శ్రీరామ కథ'లో చూసి భయపడకండి. ఈ చిత్రం ద్వారా పద్మనాభం ప్రతిభ మీ కర్థమవౌతుంది. గత పదిహేను సంవత్సరాల నటనానుభవం, ప్రముఖ దర్శకులవద్ద నేర్చుకున్న పాఠం అంతటిని ఈచిత్రంలో కాచి వడపోసి ప్రతి ఫ్రేమును సహజంగా చిత్రించడానికి ప్రయత్నిస్తూ యిప్పటికి తీసిన 14 రీళ్ల చిత్రాన్ని పెద్దలకు చూపించి వాళ్ళను మెప్పించాడీ ప్రముఖ హాస్యనటుడు.


*   *   *

ప్రసాద్ నుండి వాహినీకి 'సత్తెకాలపు సత్తెయ్య' ప్యాచ్‌వర్కు జరుగుతుందని విని అక్కడికి వెళ్ళాను. సెట్టులో చలం, బేబి రోజారమణికి సంబంధించిన దృశ్యాలను శ్రీ కె. బాలచందర్ గబగబ ముగించేయడాన్ని చూచి నిర్మాత ప్రసాద్‌ను 'ఏమిటయ్యా, యీ జోరు' అని అడిగా. 'మరేం లేదు. మా డైరెక్టరుకు మూడు కొత్త చిత్రాలు వచ్చిపడ్డాయి. అందరికి కాల్ షీట్లను సర్దాలిగదా! అదీగాక బిట్సుగా వుండేదాన్ని తీసామంటే మాకు మిగిలి వుండేది పది రోజుల పని మాత్రమే.' అన్నాడు. 'పిక్చరులో పాటలే లేవా?' అని అడిగాను. 'లేకేం. ఏడుపాట లున్నాయండీ. రెండింటిని రికార్డుచేసి చిత్రీకరించాము. ఇప్పుడు మిగతా పాటలను కవి ఆరుద్ర, సంగీత దర్శకుడు విశ్వనాథం, కె. బాలచందర్, నరసింహమూర్తి మా ఆఫీసులో కూర్చుని తయారుచేస్తున్నారు. ఈ నెలాఖరుకు రికార్డుచేసి, ఆగస్టు మొదటి వారంలో ఔట్‌డోర్‌కు వెళ్తాము



'భలే మొనగాడు'లో విజయలలిత,

పరిచయం:



సంగీత దర్శకుడు

అప్పలరాజు

చిత్రంలో ఒకభాగం సంగీతం. ఉప్పులేని పప్పు లాగ వుంటుంది సంగీతం లేని చిత్రం. మనస్సుకు ఆహ్లాదాన్ని కల్గించేందుకు వివిధ రాగాలను విభిన్నమయిన వాయిద్యాల ద్వారా విన్పించి ప్రేక్షకులకు మహానందాన్ని కల్గించేదే సంగీతం. ఇలా సంగీతాన్ని సరయిన విధంగా సమకూర్చే వారినే సంగీత దర్శకులు అంటారు. అలాంటి వాళ్ళలో శ్రీ ఎ. ఎ. రాజా వురఫ్ అప్పలరాజు ఒకరు.

ప్రముఖ సంగీతదర్శకులవద్ద సహాయకుడిగా ఉంటూ పరిపూర్ణ జ్ఞానాన్నిసంపాదించారు. నిర్మాత శ్రీ ఎస్. భావనారాయణ నిర్మిస్తున్న జానపద చిత్రానికి ఎ. ఎ. రాజా సంగీతాన్ని విన్పిస్తున్నారు.

హార్మోనియం వాయించడంలో నేర్పరి. ఆర్కెస్ట్రాకు నోట్స్ యివ్వడంలో యితడు కనబర్చే వేగం యితని భవిష్యత్తుయొక్క వేగాన్ని ఋజువు చేస్తుంది. చక్కగాపాడగలడు. ఇతనికి యిష్టమయిన రాగాలు మాల్‌కోస్, శివరంజని, శంకరాభరణం. ఇతనికి కర్ణాటక బాణీలను కూర్చాలనేది ముఖ్య కోరికే అయినా వెస్టరన్ ట్యూన్లు కూడ శ్రోతలకు రుచించే రీతిగా వెయ్యగలడని మొన్న ఆయన రికార్డు చేసిన ఒకపాటను వినడంతో తేలింది.

సహనం, నిదానం, నిగర్వం తన సొత్తుగా గల యీ యువ సంగీత దర్శకుడు తనప్రతిభను వృత్తిలో చూపెట్టి ముమ్ముందు పరిశ్రమలో రాణించగలడని ఆశించవచ్చు.



'బంగారుగాజులు'లో ఒకదృశ్యం.



'రాజయోగం'లో రాజశ్రీ.

సినివార్త

కుంటున్నాం' అన్నాడు. మా చిత్రానికి ఆదుర్తి నరసింహమూర్తి ధ్వజస్తంభం లాంటివాడంటే నమ్మండి!' అన్నాడాయన.

* * *

అసలు ప్రసాదంటే ఎవరు? ఎక్కడివాడు? ఎందుకొచ్చాడిక్కడికి? అనేడి ప్రశ్నలు మీకుదయించవచ్చు. ఇతడు వెల్లూరు మండలీయుడు. సంపన్న కుటుంబంలో పుట్టాడు, ఎనిమిది సంవత్సరాల క్రితం మద్రాసుకు సినిమాతారలను చూడాలని వచ్చాడు. రాగానే రాజ్‌బాబుతో స్నేహం యేర్పడింది. ఒకర్నొకరు విడచి పోలేనంతటి అనుబంధాన్ని యేర్పరచుకున్నారు. ఈ విధంగా మద్రాసుకు వస్తూ పోతూ వుండడంచేత మనం సినిమా తీస్తేనేం అనిపించింది. ప్రసాద్ అర్జును స్థాపించాడు. చిత్రం యొక్క షూటింగు కూడ పూర్తయ్యే ఘట్టంలో పడింది. చిత్ర నిర్మాణం కొత్తదే అయిన, మంచిగా అందర్ని ఆకట్టుకుని. తెలివిగా, పొదుపుగా వుండడానికి వేర్చుకుని వేసుకున్న బడ్జెట్టు ప్రకారం చిత్రాన్ని ముగించడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ చిత్రం విడుదలయిన మరు రోజే మరొక సమస్యాపూరితమయిన సాంఘిక కథను నిర్మించే యత్నాలను యిప్పటినుండే ప్రారంభించాడు.

* * *

శ్రీ ఉదయభాస్కర్ పిక్చర్స్ వారి 'నవ్వులు పువ్వులు'చిత్రానికి ఇటీవలవిజయా గార్డెన్సులో మూడు పాటలు రికార్డు చేశారు. ఆరుద్ర రాసిన 'మధువే పొంగాలి...' అన్నపాట సుశీల, కోరస్ పాడగా 60 వాయిద్యాలతో రికార్డు చేశారు. పి. బి. శ్రీనివాస్‌తో ఒకపాట; ఘంటసాల, సుశీలతో మరొకపాట కూడా రికార్డు చేశారు. నూతన సంగీత దర్శకుడు వి. శివారెడ్డి ఈ పాటలకు మధురమైన సంగీతాన్ని అందించారు.

—శ్రీనివాస్ ●

పుస్తకాలు

బ్రతికిన కాలేజి

శ్రీ పాలగుమ్మి పద్మరాజు రచన. ఎమెస్కో పాకెట్ బుక్. 183 పేజీలు. వెల రు2. ప్రచురణ: ఎం. శేషాచలం అండ్ కో., మచిలీపట్నం, మద్రాసు, సికింద్రాబాద్.

మదరాసు నగరంలో బ్రతికిన కాలేజి, చచ్చిన కాలేజి అని రెండున్నాయి. ఇవి కళాశాలలుకావు. జంతు—వస్తు ప్రదర్శన శాలలు. తేడా ఏమిటీ అంటే బతికిన కాలేజీలో జంతువులు బతికున్నవే అయినా సగం చచ్చివుంటాయి. చచ్చిన కాలేజీలో పూర్తిగా చచ్చినవే. కొత్తగా మద్రాసు చూడవచ్చిన వారికి ఈ రెండుకాలేజీలూ వింతగా, ఆశ్చర్యంగా కనిపిస్తాయి. పాతవాళ్ళకి ఏదోసరదా, కాలక్షేపమున్నూ.

ఇప్పుడు—

ఈ బతికిన కాలేజీలో జంతువుల్లేవు. కాని జంతువులకంటే చిత్రమయిన పాత్రలున్నాయి. ఈ పాత్రల కదలిక వాల్ట్‌డిస్నీ సినీ చిత్రాల్లాగా గోచరమవుతుంది— పాములాగాజారిపోతూ, (రాధ) చీకూచింతాలేక 'సిగరెట్టులు' కాల్చిరాల్చి పారేస్తూ ట్రిమ్‌గా మిస్టర్ చింతా; అనవాళ్ళసనంలో మునిగి తేలుతూ కామయ్య; మూర్ఛిల్లుతూ శాంతమ్మ; ప్రేమభారంతో పట్టూ—ఇలా మనకి పరిచయమవుతారు.

ప్రేమ బ్రహ్మాండంగా పుట్టింది. అయితే—రూపుల్లో చిన్న పొరపాటు.

విషాదం—క్లయ్‌మాక్స్—మంగళం.

—ఇది కథ. ఈ 'బతికిన కాలేజి' చూపించటానికి కథకులే మనకి 'గైడు'.

అసలు బతికిన కాలేజీలో జంతువులు మనకి ఆశ్చర్యం కలిగిస్తే— ఈ నవలలో పాత్రలు మనల్ని పకపక నవ్విస్తాయి.

హౌస్ సర్జన్

శ్రీ కొమ్మూరి వేణుగోపాలరావు, ఎం. బి. బి. ఎస్, ఎమెస్కో పాకెట్‌బుక్—228 పేజీలు, వెల:రు. 2. ప్రచురణ: ఎం. శేషాచలం అండ్ కంపెనీ, మద్రాసు, మచిలీపట్నం, సికింద్రాబాద్.

ప్రతివృత్తిలోను కొన్ని బాధ్యలతోపాటు కష్టసుఖాలూ వుంటాయి. వాటిని సంబాళించుకుంటూ, బాధ్యతలు నిర్వహించటమే తపస్సు. బాధ్యతలను సక్రమంగా నిర్వహించటానికి తపన పడేవాడే మహర్షి. అతనికి తన బాధ్యతలే సమస్తమున్నూ.

డాక్టరు పట్టాచేపట్టే సరికల్లా లక్ష్మి కురుస్తుందనుకుంటారు సామాన్యంగా. అంతేగాని, అందులో గల సాధకబాధకాలు ఏమిటీ అని ఎవరూ గమనించరు' వూహించరుకూడా.

ఈ 'హౌస్ సర్జన్'కథ విన్నాక 'అబ్బా'!—ఇంత విజ్ఞానమూ, ఇన్నిన్ని ఒడుదుడుకులు ఉన్నాయా ఈ వృత్తిలో' అనిపించకతప్పదు. విజ్ఞానంతో పాటు చక్కనైన వినోదమూ ఉన్నదీ గొప్ప కథలో.వృత్తిలో

ఆటలు

ఆటల పోటీలలో జాతివివక్షణ?

దక్షిణ ఆఫ్రికా తిరిగి వార్తలలో చోటు చేసుకున్నది. క్రీడా విషయంగా జాతి వివక్షణవిధానాన్ని కలిగి ఉన్న దక్షిణ ఆఫ్రికాను అంతర్జాతీయ లాన్ టెన్నిస్ ఫెడరేషన్‌నుంచి బలవంతంగా బహిష్కరించాలని చేసిన ప్రయత్నం విఫలమైంది.

దక్షిణ ఆఫ్రికాలో టెన్నిస్ అభివృద్ధికోసం జరుగుతున్న కృషిని పరిశీలించడానికి వలభయి సభ్యదేశాల ప్రతినిధులు ఒక ప్రతినిధిని అక్కడికి పంపాలని నిర్ణయం తీసుకున్నారు. వచ్చే ఏడాది మార్చి లేక ఏప్రిల్‌లో జరిగే వార్షిక సమావేశం లోగా ఆయన తన నివేదికని సమర్పించాలి.

రష్యా కోరికమీదనే మెక్సికో నాలంపెయిడ్‌కి దక్షిణ ఆఫ్రికాకి ఆహ్వానం వెళ్ళలేదని, దానికి తోడు ఎన్నో దేశాలు అలా వెళ్ళే పక్షంలో తాము ఆ పోటీలని బహిష్కరిస్తామని బెదిరించాయి అన్న విషయం పాఠకులకి గుర్తుండే ఉంటుంది. అలా బెదిరించిన దేశాలలో ఇండియా కూడా ఉంది. రాజకీయంగా ఎలాంటి విధానాలు ఉన్నప్పటికీ క్రీడారంగానికి సంబంధించినంతవరకూ భారత ప్రభుత్వం దక్షిణ ఆఫ్రికా పట్ల సుముఖంగానే ఉండాలని నేను అప్పుడే సూచించాను. గత సంవత్సరం తటస్థ దేశం అయిన స్వీడన్‌లో ఆడిన డేవిస్ కప్ ఇంటర్ — జోన్ సెమీ ఫైనల్స్‌లో దక్షిణ ఆఫ్రికా ఆడింది. అలాంటప్పుడు అదే విధానాన్ని ఒలంపిక్ పోటీలలో కూడా అనుసరించాలి కాని బహిష్కరణ అన్నదానికి తావుండకూడదు. అప్పుడు అంతర్జాతీయ స్థాయిలోని ఒత్తిడులవల్ల దక్షిణ ఆఫ్రికాని బహిష్కరించడం విషయంలో మిగతా దేశాలతో చేయి కలపక తప్పలేదు.

క్రీడారంగంలో రాజకీయాలకి ప్రవేశం కల్పించడం అంత ఆరోగ్యకరమైన విషయం కాదు. దక్షిణ ఆఫ్రికా తన బృందంలో 'రంగు' వారికి కూడా ప్రాతినిధ్యాన్ని కల్పిస్తానని హామీ యిచ్చిన తర్వాత కూడా అలా చేయడం సబబుకాదు. అవకాశాన్ని యిచ్చి అమలు జరిగేటట్లు చూడడం అవసరం.

వింబుల్డన్ ఛాంపియన్ షిప్స్‌లో ఇండియా జంట ఆర్. కృష్ణన్, ముఖర్జీలు దక్షిణ ఆఫ్రికా ద్వయంతో ఆడాల్సి ఉన్నా ఆడకపోవడం విచారకరమైన విషయం. ఆటగాళ్ళకి విదేశాలలో పర్యటన నిమిత్తం అయ్యే విదేశ మారకాన్ని అందించే భారత ప్రభుత్వం కోరికపై ఆల్ ఇండియా లాన్ టెన్నిస్ అసోసియేషన్, వారి మీద ఆ ఆంక్షని విధించి ఉండవచ్చు. కాని అది ఆటకి అవసరమైన లక్షణం కాదు. ఇంతకుపూర్వం దక్షిణ ఆఫ్రికాతో భారతదేశం ఆడింది. గతంలో రష్యావాళ్ళు దక్షిణాఫ్రికాతో ఆడాల్సి మానుకునప్పుడు అనేక విమర్శలు వచ్చాయి. అలాగే యిప్పుడు ఇండియా కూడా అదేపని చేసింది. అన్ని రకాల వారిలో ఐక్యతని సాధించగల శక్తి ఉన్న ఆటల విషయంలో యిలాంటి విచక్షణ విధానం పనికిరాదు. వింబుల్డన్‌లో ఏర్పడిన యిలాంటి పరిస్థితి తిరిగి ఏర్పడదని ఆశిస్తాను.

— కె. ఎస్. నరసింహన్

హెంగో కిందులోనించి అమూల్యమయిన చిటకాలను ఏరుకోవచ్చు. జనసామాన్యానికిది ఒక్క ముచ్చటైన నవలగా, ఒక డాక్టరు ఆత్మకథగా చదువుకోవటానికి రంజకంగా వుంటుంది.

మూడులు, ఇంజక్షన్లు, వార్డులు, నర్సులు, ఆపరేషన్లు, ఎక్స్‌రేలు,— వ్యాధులు, మందులు,రోగులు చావులు— వీటిమధ్య కాస్తంత వేదాంతమూ, పిసరంత హాస్యమూ తొణికిసలాడుతూ, ఆ వాతావరణానికి మనల్ని అప్రయత్నంగా లాక్కుపోతుంది రచన.

పాటి విద్యార్థి చలపతిరావుని ఫూల్ చెయ్యటం, మందరం జంటికల ఉదంతం చదివి, నవ్వాపుకోలేం.

వైద్యవృత్తిలో ఈ 'హౌస్ సర్జన్' లాగానే, ఇతర వృత్తుల్లోకూడా రసవత్తరమైన ఇటువంటి నవలలు వస్తే ఎంత బాగుండును!—

— శివకుమారి

పుస్తకాలు

శ్రీ తులసీదాసు

శ్రీ శ్రీపాద లక్ష్మీనారాయణమూర్తి రచించిన 'శ్రీ తులసీదాసు' గేయకృతి మా కార్యాలయం చేరింది. 86 పేజీల ఈ పుస్తకం వెల: రు.1.75 పైసలు. ప్రకాశకులు : శ్రీ గోదా గ్రంథమాల శ్రీమన్నారాయణపురం, ఉల్లిపాలెం పోస్టు దివి తాలూకా, కృష్ణాజిలా.

రక్తతుఫాన్

శ్రీ జి. ఎల్. సత్యబాబు రచించిన సాంఘిక నాటకం 'రక్తతుఫాన్' మా కార్యాలయం చేరింది. 108 పేజీలు గల ఈ పుస్తకం ఖరీదు రు. 2.50. ప్రకాశకులు సామ్రాజ్యం పబ్లికేషన్స్, తెనాలి—2.

దివ్య జీవనము

శ్రీ ఎస్. ఎస్ వి. రావు సంపాదకత్వంలో వెలువడుతున్న 'దివ్య జీవనము' ఆధ్యాత్మిక మాసపత్రిక మా కార్యాలయం చేరింది. ఈ పత్రిక సాలు చందా 4 రూపాయలు. విడిప్రతి 50 పైసలు. వలయువారు శ్రీ ఎస్. ఎస్ వి రావు, సెక్రటరీ డివైన్ లైఫ్ సొసైటీ, 12—10—8, సొసైటీ బిల్డింగ్స్, తణుకు (ప. గో. జిలా) ఆం. ప్ర. కి రాయాలి.

పదార్చన

మాతృశ్రీ పబ్లికేషన్స్ వారు ప్రచురించిన పదార్చన (కవితా సంకలనం) మా కార్యాలయం చేరింది. సంకలనం: తంగిరాల కేశవశర్మ. 118 పేజీలు. వెల రూపాయిన్నర. ప్రతులకు మాతృశ్రీ పబ్లికేషన్స్, స్టేషన్‌రోడ్, బాపట్లకి రాయాలి ●

విహారంపట్టిన ఇంగ్లీషు...

(15 వ పేజీ తరువాయి)

వీరి స్నేహంలో కర్కాటకరాశి వారు చురుకుగా వ్యవహరించడం అవసరం.

కన్యారాశి యందు జన్మించిన వారికి సింహరాశి (జూలై 23— ఆగను 22) యందు జన్మించిన వారికి మైత్రి అరుదుగా ఉంటుంది. సింహరాశి వారు యెప్పుడూ ఉదాత్తంగా వ్యవహరిస్తారు. కన్యారాశి వారికి విమర్శలు యెక్కువ. అందుచేత వీరి మైత్రిలో అభిప్రాయభేదాలే అధికంగా ఉంటాయి. కన్యారాశి వారు సులువుగా తమ అభిప్రాయాలను మార్చుకొంటుంటారు. అది సింహరాశి వారికి సహించదు. కన్యారాశి వారు కొంచెం నిదానంగా ప్రవర్తిస్తే, వీరి మైత్రి బాగా ఉంటుంది. కాని మొత్తంమీద వీరి మధ్యను సాన్నిహిత్యం అంతంత మాత్రంగానే ఉండవచ్చును.

ఆరోగ్యం వగైరా

ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. వీరు తమ శక్తిపలనకంటే యుక్తి వలననే కార్యసాధన చేయగలరు. చిన్న విషయాలకు కూడా యెక్కువగా బాధ పడుతుంటారు. హృదయ సంబంధమైన అనారోగ్యం చేయవచ్చును.

వీరికి అదృష్టాన్ని కలిగించేవి

రంగు— వెండిరంగు, లేతరంగులు: నీలం కూడా మంచిదని కొందరి అభిప్రాయం.

ధరించవలసినవి—వజ్రం (Diamond),పచ్చ.

సంఖ్యలు—5, 14, 23, 32, 41, 50 వగైరా

వారం— బుధవారం.

నెలలు— ఏప్రిల్ 21—మే 21
ఆగను 23—సెప్టెంబరు 22
డిశంబరు 22— జనవరి 20


సంవత్సరాలు (వయస్సు) 5, 14, 23, 32, 41, 50, 59 వగైరా

(వచ్చేవారం—తుల)

— మహేష్

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA



7 రోజులలోనే సీత తన చర్మమును స్వచ్ఛంగా, మనోహరంగా చేసుకొన్న కథ!

7-రోజుల పాండ్స్ సౌందర్య చర్య యొక్క చమత్కారము



కాలేజి సోషల్‌కి ఇంక 7రోజులే వున్నాయి! కాని, ఎండి వాడి పోయిన చర్మముతో పార్టీకి ఎల్లాగ వెళ్లగలుగుతాను. అని చింత కలిగింది. అదృష్టవశాత్తు 7రోజుల పాండ్స్ సౌందర్య చర్యను గురించి విన్నాను.




ఒక వారం రోజుల పాటు, రాత్రి పడుకున్నే ముందు పాండ్స్ కోల్డ్ క్రీమ్‌ను రెండు సార్లు నా ముఖానికి రాసుకున్నాను. మొదటి సారి రాయడంతో పైమురికి, మేక్-అప్ తొలగిపోతాయి.



తరువాత మెత్తటి టిస్యూ పేపర్‌తో గాని, గుడ్డతో గాని క్రీమ్‌ను తుడిచి వేశాను.



రెండవసారి నా ముఖానికి యింకా క్రీమ్ రాసుకొన్నాను. నిజానికి యిదే సౌందర్య రహస్యము. ఎందుకంటే, ఈ సారి క్రీమ్ చర్మములోకి పోయి మరుగు పడివున్న మురికిని తొలగించును.



7 రోజుల తరువాత, పార్టీలో నా చర్మము అత్యద్భుతంగా, స్వచ్ఛంగా మెరిసిపోయింది! ఇప్పుడు ప్రతి రోజు పాండ్స్ కోల్డ్ క్రీమ్‌తో చర్మాన్ని శుభ్రపరుస్తున్నాను. అందు వలననే, నా ముఖ వర్ఛస్సు ఎల్లప్పుడు స్వచ్ఛంగా, మనోహరంగా కనబడుతుంది.

పాండ్స్ కోల్డ్ క్రీమ్

ఇది ప్రపంచములో అత్యధికంగా అమ్ముడయ్యే చర్మమును శుభ్రపరచే క్రీమ్

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్

(పరిమిత బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)